చందా వివరాలు

దిన పత్రిక 15 పైసలు

| | విజయవాడ ద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| నెలకు | రు. 4-62 | రు. 5-00 |
| 3 నెలలకు | 13-86 | 15-00 |
| 6 నెలలకు | 27-72 | 30-00 |
| సంవత్సరమునకు | 55-44 | 60-00 |

ఆదివారం సంచిక 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. 203

# విశాలాంధ్ర

204238

ఇండియన్ మెడిసిన్‌హౌస్‌వారి ప్రకటన

మా పేరుతో మార్కెట్‌లో నెర్వొటాల్ మొదలైన ఔషధములు విరివిగా నకిలీలు వచ్చుచున్నవి. కనుక ఖాతాదారులు మా ఔషధములు కొనునప్పుడు I.M.H. పేరుగల ప్రింటెడ్ మూతలు గల ఔషధములు మాత్రమే కొనవలసినదిగా ప్రార్థించుచున్నాము. మా ఔషధములకు I. M. H. ప్రింటెడ్ మూతలు ఎప్పుడూ వున్నవి. ఈ క్రింది మా అధికార విక్రేతలకు వ్రాయండి :

Mfs. MAN PHARMA, P.B.No.353, VIJAYAWADA-2.

సంపుటి 23 సంచిక 177 | విజయవాడ 23-9-73 ఆదివారం | 8 పేజీలు 18 పైసలు

# రాష్ట్ర సమస్య పరిష్కృతికి ఆరు అంశాల పథకం

## పథకాన్ని ఆమోదిస్తూ వేర్పాటువాద, సమైక్యతావాద కాంగ్రెస్ యం.పి.ల సంయుక్త ప్రకటన

### ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ కమిటీ రద్దు: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ బోర్డు: ఉద్యోగాల నియామకంలో స్థానికులకు ప్రాధాన్యత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

రాష్ట్ర సమస్యను పరిష్కరించి సమైక్యతను కాపాడ టానికి కేంద్రం రూపొందించిన ఆరు అంశాల పథకాన్ని ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేర్పాటువాద, సమైక్యతావాద కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు నేటి రాత్రి యిక్కడ ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కేంద్రం రూపొందించిన పథకం ప్రకారం ముల్కీ నిబంధనలు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ రద్దు అవుతాయి.

పార్లమెంటుసభ్యులు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో యిలా వుంది:

ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర నాయకులతోనూ, మాలో మేము అనేకసార్లు చర్చలు జరిపాం. ఈ క్రిందిసూత్రాలకు అనుగుణంగా చర్యలు తీసుకొనడం వలన రాష్ట్ర భవితవ్యంపై ప్రస్తుతం ఉన్న అపోహలు వొట్టిగా తొలగిపోగలవని మేము సంతృప్తిని వ్యక్తం చేస్తున్నాం.

1. నిర్దిష్టమైన వనరులతో రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధి, రాష్ట్ర రాజధాని ప్రణాళికాబద్ధ అభివృద్ధి జరగాలి. అందుకొరకు ఇతర నిపుణులతోపాటు రాష్ట్ర లెజిస్లేచరులోని వెనుకబడిన ప్రాంతాల ప్రతినిధులతో తగినటువంటి కమిటీని ఏర్పాటు చేయాలి. అలాంటి ప్రాంతాల అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకొని పోవడం రాష్ట్ర అభివృద్ధి మౌలికాంశాలతో ప్రధానాంశంగా వుండాలి. ఈ లక్ష్యసాధనకు తగిన సాధనంగా వివిధ వెనుకబడిన ప్రాంతాలకు ఉపసంఘాలతో కూడిన రాష్ట్ర స్థాయి ప్రణాళికా బోర్డును ఏర్పాటు చేయాలి.

2. విద్యాసంస్థలలో ప్రవేశంవిషయంలో స్థానిక అభ్యర్థులకు తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన ఏర్పాట్లు కలుగ జేయడం, ప్రస్తుతమున్న విద్యా సౌకర్యాలను పెంచడానికి హైద్రాబాద్‌లో నూతనంగా కేంద్ర విశ్వ విద్యాలయాన్ని స్థాపించడం రాష్ట్ర విద్యా విధానానికి ప్రాతిపదికగా ఉండాలి.

3. రాష్ట్ర అవసరాలకు లోబడి మొత్తం మీద రైరెక్టు రిక్రూట్‌మెంటు విషయంలో నిర్దిష్టంగా పేర్కొన్న మేరకు నాన్-గజిటెడ్

(మిగతా 2 వ పేజీలో)

### శ్రీ వావిలాల హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

కేంద్రం రూపొందించిన నూతన పరిష్కార సూత్రంవల్ల శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడిక్కడ హర్షం ప్రకటించారు. పరిష్కార సూత్రం ప్రకటనపై సంతకాలు చేసిన వారిని ఆయన తన ప్రకటనలో అభినందించారు.

### తెలంగాణా ఎన్. జి. ఓ. ల సంఘం

నూతన పరిష్కార సూత్రం గతంలో ప్రధాని తెలంగాణా ప్రజలకు యిచ్చిన హామీలకు విరుద్ధంగా ఉన్నదని, దానిని తాము వ్యతిరేకిస్తున్నామని తెలంగాణా యన్జీవోల సంఘం నేడొక ప్రకటనలో తెలిపింది.

సైదంఘం నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపింది.

తెలంగాణా టీచర్ల యూనియన్ కూడా కొత్త పథకాన్ని తిరస్కరించింది.

### తెలంగాణా వ్యాయవాదుల ఫోరం ప్రకటన

ఆరు అంశాల పథకాన్ని అమలు పరచాలని కేంద్రం పట్టుబట్టినట్లయితే ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించ గలమని తెలంగాణా న్యాయవాదుల ఫోరం కార్యవర్గం నేడిక్కడ సమావేశమై తీర్మానించింది.

### ఆంధ్ర ఉద్యోగుల ప్రదర్శన

రాష్ట్ర సచివాలయంలోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఉద్యోగులు కొందరు ఆరు అంశాల పథకానికి వ్యతిరేకంగా నేడు భోజన విరామ సమయంలో ప్రదర్శన జరిపారు. పథకాన్ని తిరస్కరిస్తూ వారొక తీర్మానాన్ని ఆమోదించారు.



ప్రఖ్యాత చరిత్రకారుడు రమేశ్‌చంద్రదత్, విఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు రంజిత్‌సింగ్‌జీ, ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు విఠల్‌బాయి పటేల్‌ల గౌరవార్థం ఈనెల 27 న వెలువరించబడనున్న తపాలా బిళ్ళలు

## అక్టోబర్ 1 న ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణసమితి సమావేశం

### శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటన : షట్సూత్రపథకం పరిశీలనకై

హైద్రాబాద్, సెప్టెంబరు 22

ఢిల్లీలో రూపొందించిన ఆరు అంశాల పథకాన్ని పరిశీలించేందుకు ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి సమావేశం అక్టోబరు ఒకటవ తేదీన జరుగుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి.సుబ్బారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

ఢిల్లీ చర్చలలో పాల్గొని నేడిక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికిప్రణాళికేటాయింపులు గాక, అదనపు సహాయాన్ని చేయటంజరుగుతుందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ హామీ నిచ్చారని అన్నారు.

రాష్ట్ర సమస్యకు విభజనసళాష్వరవరిష్కారమనే తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించినప్పటికి ఢిల్లీ రూపొందించిన ఆరు అంశాల పథకం "పరిశీలింపతగినదిగా" భావించినట్లు చెప్పారు. అన్ని అడ్డంకులు తొలగించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సహాయం చేస్తామని ప్రధానమంత్రి హామీ యిచ్చిన దృష్ట్యా పథకం పరిశీలింపతగినదిగా భావిస్తున్నానన్నారు.

#### "ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి"

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి, పథకాన్ని జాగ్రత్తగా పరిశీలింపగలదని తాను భావిస్తున్నానని అన్నారు. పథకాన్ని తిరస్కరించే ముందు ఒకటికి రెండుసార్లు బాగా ఆలోచింపగలదని కూడా తాను భావిస్తున్నానని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

ఈ పథకంక్రింద "రాజధానిని స్వేచ్ఛా మండలంగా చేయడం జరుగుతుందని" అన్నారు. ముల్కీ నిబంధనలు, ప్రాంతీయ కమిటీ, తెలంగాణాకు ప్రత్యేక బడ్జెట్ రద్దు అవుతాయన్నారు.

రాజధానినుండి వచ్చే ఆదాయాన్ని తెలంగాణాబాగాలో జమచేయడం జరుగుతుందని చెప్పారు.

పరిశీలనార్థం పథకాన్ని కార్యాచరణ సమితిముందుంచగలమని చెప్పడం మినహా కేంద్రానికి తానెలాంటి హామీలను యివ్వలేదని అన్నారు.

జనరల్‌బాడీ సమావేశానికి ముందు కార్యాచరణ సమితి కార్యవర్గ సమావేశం యిక్కడ జరుగుతుందని అన్నారు.

ఆరు అంశాల పథకం అమలుకు సంబంధించి, నిపుణులతోను, ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులసంఘాలనాయకులతో కార్యాచరణ సమితి చర్చింతగల దన్నారు.

1969 వ సంవత్సరం నుండి ఆంధ్ర ప్రాంతం ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురైందీ, కేంద్ర నాయకులకు తాము వివరించామని అన్నారు. ఈ కారణంగా కేంద్రంపట్ల, కాంగ్రెసుపట్ల ఆంధ్ర ప్రాంతం ప్రజలు నిరసన వైఖరి కలిగి వున్నారని తెలియజేశామని అన్నారు. పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఆంధ్ర ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం [illegible] ప్రదర్శించిన [illegible] ప్రకటన చేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తాపిట్టాన, సివిల్ అసిస్టెంటు సర్జన్లు, జూనియర్ ఇంజినీర్ల పోస్టులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ద్వారా నియామకాలు జరగాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యతో చర్చల సందర్భంగా తాను, తన సహచరులు సూచించామని అన్నారు. అదే విధంగా లలో వచ్చిన ఆరు అంశాల పథకం ప్రకారం, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత యిచ్చే వర్తీసుల్లోనే ఈ పోస్టులు చేర్చబడి వున్నాయని, ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా ఢిల్లీలో వున్న శ్రీ పి. జనిరెడ్డిని కోరామని చెప్పారు.

### హైద్రాబాద్ రాజకీయ వర్గాలలో సంతృప్తి

ఢిల్లీ పథకం వల్ల హైదరాబాద్‌లోని రాజకీయవర్గాలు సంతృప్తిని ప్రకటించినట్లు యు. యన్. ఐ. విలేకరి తెలుపుతున్నారు.

ఈ ఒప్పందం విస్తృతమయిన అంగీకారానికి విదర్శనమని యీ వర్గాలు భావిస్తున్నాయి.

గతంలో పథకం మాదిరి గానుండా ప్రస్తుత పథకం కేంద్రం దుడ్డినది కాదని,

(మిగతా 2 వ పేజీలో)

## "ప్రస్తుత పరిస్థితుల్లో అత్యుత్తమపరిష్కారం"

### ఆరు అంశాల పథకంపై శ్రీ చొక్కారావు ప్రభృతుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ఆంధ్రప్రదేశ్ సమస్య పరిష్కారానికి ఢిల్లీలో రూపొందించబడిన ఆరు అంశాల పథకం, ప్రస్తుత పరిస్థితులలో అత్యుత్తమమైనదని ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం నాయకులు అయిదుగురు ప్రకటించారు. వీరిలో ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం ఉపాధ్యక్షులు శ్రీ కె. చొక్కారావు కూడా వున్నారు.

తమ సహచరులు పరిశీలనకు ఆరు అంశాల పథకాన్ని సిఫారసు చేయగలమని ప్రత్యేక ప్రకటనలో వారు తెలియజేశారు.

పథకాన్ని రూపొందిస్తూ గత రాత్రి వారి చేసిన ప్రకటనపై వీరు సంతకాలు చేయలేదు.

ప్రస్తుత పరిష్కారం రూపొందిందదంలో పొందుపరచబడిన సూత్రాలను, వారితోపాటు కేంద్ర నాయకులతో తాము జరిపిన చర్చల్లో అనేక అంశాలపై తాము పొందిన వివరణలను, హామీలను దృష్టిలో పెట్టుకొని, శ్రద్ధగా పరిశీలించిన మీదట, ప్రస్తుతమున్న పరిస్థితులలో ఇది సాధ్యమైన అత్యుత్తమమయిన పరిష్కారం గా రమక్షు తోచిందని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ చొక్కారావుతోపాటు శ్రీయుతులు వి.వుయపోత్తంరెడ్డి, రామచంద్రావుకల్యాణ్, కె. రాంరెడ్డి, జయపాల్‌రెడ్డి ప్రకటనపై సంతకాలు చేశారు.

### అస్గర్ హుస్సేన్, వావాదాస్‌ల హర్షం

అఖిలభారత అల్పసంఖ్యాక వర్గాల, బలహీన వర్గాల సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు సయ్యద్ అస్గర్ హుస్సేన్, నానాదాస్‌లు ఒక ప్రకటన చేస్తూ ఆరు అంశాల పథకాన్ని చిత్తశుద్ధితో అమలు పరిచినట్లయితే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల సమైక్యతా పరిరక్షణకు బలమైన పునాదులు ఏర్పడగలవని తెలియజేశారు.

ఈ పథకం వల్ల రాష్ట్ర పురోగతి, అభివృద్ధి విషయంలో నూతన శకం ప్రారంభం కాగలదని చెప్పారు.

### వేర్పాటు వాదుల ధర్నా

హైద్రాబాదు, సెప్టెంబరు 22

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన దాదాపు రెండు వందల మంది వేర్పాటువాదులు "రాష్ట్రాన్ని విభజించాలని" కోరుతూ బోలారంలోని రాష్ట్రపతి నిలయం ముందు నేడు ధర్నా చేశారు.

వేర్పాటు వాదులలో వివిధ సంస్థలకు చెందిన నాయకులు వున్నారు.

వేర్పాటువాదులు తెలంగాణా ప్రజాసమితి కార్యాలయం నుండి కార్లలో రాష్ట్రపతి నిలయం సమీపానికి వచ్చారు. రాష్ట్రపతి నిలయానికి 50 గజాల దూరంలో దిగి, లోపలికి ప్రవేశించటానికి ప్రయత్నించగా పోలీసులు వారిని నిలివేశారు.

ధర్నాకు నాయకత్వం వహించిన వారిలో శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, గొట్టిముక్కల సత్యనారాయణ, వి.రత్నప్రభుత, జి. సి. కొండయ్య ప్రభృతులు వున్నారు.

### ఆనం వెంకటరెడ్డి, శ్రీమతి జయప్రదల హర్షం

హైదరాబాద్, సెప్టెంబరు 22

ఉభయ ప్రాంతాలలోను ఏర్పడిన అపోహలను తొలగించడానికి ఢిల్లీలో రూపొందించబడిన షట్సూత్ర పథకం చాలా వరకు తోడ్పడుతుందని మాజీ మంత్రులు శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీమతి భవనం జయప్రద పేర్కొన్నారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సృష్టమైన మార్గం సూచించడం ఈ పథకంలోని విశిష్టాత్మక అంశమని, తమ స్వంత రాజధానిలో తాము అన్యులమని ఆంధ్రప్రాంతం వారిలో ఏర్పడిన భావాన్ని తొలగిస్తుందనీ, అదే సమయంలో ఎక్కడ వున్నప్పటికీ స్థానికులకు ఉద్యోగావకాశాల విషయంలో ప్రాధాన్యత యిస్తున్నదని పేర్కొన్నారు.

ఢిల్లీ ప్రతిపాదనలను బలవరచడమే కాకుండా, తమపార్టీ వారికి, మేధావులకు, గతాన్ని విస్మరించి, ఈ పథకం అమలుకు తోడ్పడవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంతృప్తికరమైన పరిష్కారాన్ని సాధించినందుకు ప్రధాన మంత్రిని, కేంద్ర నాయకులను, పెద్దలను, ఉద్యోగులలో పాల్గొన్న తమ సహచరులను అభినందించారు.

### తాజా వార్త

పూనా, సెప్టెంబర్ 22

దక్షిణ మధ్య రైల్వేలోని సోలాపూర్ డివిజన్‌లో 25 రోజులుగా జరుగుతున్న ఆందోళన విరమింప బడింది.

## 5వ ప్రణాళికలో ఎగువ సీలేరు విస్తరణపథకం

### ప్రధానితో చెన్నారెడ్డి, పి.వి.లచర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

రాష్ట్ర అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఎగువ సీలేరు జలవిద్యుత్ ప్రాజక్టు విస్తరణ పథకాన్ని చేర్చటానికి ప్రణాళికాసంఘం ఆమోదించింది.

రు. 11.93 కోట్లు ఖర్చు అయ్యే ఈ పథకంవల్ల అదనంగా 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

ఈ పథకంక్రింద ఒక్కొక్కటి 335 మీటర్ల పొడవుండే రెండు పెన్‌స్టాక్స్‌ను, ఒక్కొక్కటి 60 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేయగల రెండు యూనిట్లను, స్విచ్ గేర్‌ను నిర్మిస్తారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, తెలంగాణా పేర్పాటువాద నాయకులు డాక్టర్ చెన్నారెడ్డి నేడిక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో విడి విడిగా చర్చలు జరిపారు.

## అఫ్ఘనిస్తాన్‌లో సైనికకుట్ర భగ్నం

### మాజీప్రధాని, వైమానికదళాధిపతి అరెస్ట్

కాబూల్, సెప్టెంబర్ 22

అఫ్ఘనిస్తాన్‌లో అధ్యక్షుడు దావూద్ నాయకత్వాన ఉన్న ప్రభుత్వాన్నికూలద్రోయడానికి తలపెట్టిన సైనిక కుట్ర భగ్నంచేయబడిందని అఫ్ఘన్ వార్తాసంస్థ ఒక్తరన్ నిన్న ప్రకటించింది.

కుట్రవన్నిన ముగ్గురు సభ్యులందరినీ అరెస్టుచేసి, వారినుండి అనేక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు టెక్ వార్తాసంస్థ పెటికా వెల్లడించింది.

అఫ్ఘన్ వైమానిక దళాధిపతి అబ్దుర్ రజాక్, మాజీ ప్రధాని, నహీర్, రాష్ట్ర గవర్నర్ అయిన మివాందల్, ఖాన్‌మహమ్మద్‌లు అరెస్టయినవారిలో ఉన్నారని టాస్ వార్తాసంస్థ తెలిపింది.

దేశమంతటా సాధారణ పరిస్థితిలో ఎలాంటి మార్పులేదు. ప్రభుత్వానికి విశ్వాస పాత్రమైన సైనిక దళాలు అదీనంలో రాజధాని, యితర పట్టణాలు ఉన్నాయి.

"విప్లవాత్మక దేశభక్తియుత ఉద్యమాన్ని, దేశద్రోహులనూ భగ్నంచేయడానికి అభివృద్ధి నిరోధక ముఠా చురుగ్గా పని చేస్తోంది. ఈ ముఠా కార్యకలాపాలను రిపబ్లిక్ విశ్వాసపాత్రులంతా నిరంతరం గమనిస్తున్నారు. ఆ ముఠావారిని అన్ని రాజకీయాలలోనూ పట్టుకున్నాము" అని అఫ్ఘన్ వార్తాసంస్థ తెలిపింది.

### ప్రధానితో అఫ్ఘన్ దూత భేటి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

అఫ్ఘన్ అధ్యక్షుడు దావూద్ ప్రత్యేక దూత మహమ్మద్ నయీమ్ నిన్న ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

ఆయన దావూద్ చిన్నతమ్ముడు. మాజీ విదేశాంగ మంత్రికూడా. ఉపవిదేశాంగ మంత్రి వహీద్ అబ్దుల్లాతోపాటు గురువారం యిక్కడికి వచ్చారు. అఫ్ఘనిస్తాన్‌లో విప్లవానంతర పరిణామాలగురించి ఆయన శ్రీమతి గాంధీకి వివరించారు. ఆయన పర్యటనకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని అభిజ్ఞ వర్గాల భావన. గతవారం మాస్కోకు కూడా యిటువంటి పర్యటన చేశారాయన. మాస్కోలో బ్రెజ్నెవ్‌తో చర్చలు జరిపారు.

### జగ్‌జీవన్‌రామ్‌తో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

అఫ్ఘనిస్తాన్ అధ్యక్షుని ప్రత్యేకదూత మహ్మద్ నయీమ్ భారత రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో నేడు 35 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

ఉభయదేశాలమధ్య సంబంధాలను పటిష్టం చేసుకొనే విషయమై వారుచర్చించారు.

చర్చలు అత్యంత స్నేహపూర్వకంగా [illegible] ప్రధాన్యతను [illegible] ప్రయోజ[illegible]

## చిలీతో సోవియట్, జి. డి. ఆర్. దౌత్య సంబంధాల రద్దు

మాస్కో, సెప్టెంబర్ 22

సోవియట్ యూనియన్, తూర్పు జర్మనీలు గతరాత్రి చిలీ సైనిక ముఠాతో దౌత్య సంబంధాలు రద్దు చేసుకున్నాయి.

మాస్కోలో తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేసి స్వదేశాంగతికి తిరిగి వెళ్ళవలసిందిగా సోవియట్ విదేశాంగశాఖ ప్రవరు ఉపమంత్రి వాసిలీ కుజ్నెత్సోవ్ గత రాత్రి చిలీ ఛార్జ్‌డి ఏఫైర్స్ మారియో దారిగ్రాండీకి చెప్పారు. చిలీలో హత్యాకాండకు నిరసనగా ఈ చర్య తీసుకున్నట్లు కుజ్నెత్సోవ్ ఆయనకు వివరించారని తెలుస్తోంది. శాంటియాగో నుంచి కూడా సోవియట్ దౌత్యసిబ్బందిని ఉపసంహరిస్తామని తెల్పారు.

తూర్పు జర్మనీ రాయబారిని శాంటియాగో నుండి ఉపసంహరించారు.

దౌత్య సంబంధాలరద్దు గురించి చిలీరాయబారికి ఉపవిదేశాంగ మంత్రి స్ట్రిని తెలిపారని బెర్లిన్‌నుండి ఎ. డి. ఎన్. వార్తాసంస్థ తెలిపింది. ఇటీవల చిలీలోని హింసాయుత పుటనలు అంతర్జాతీయ న్యాయసూత్రాలను బాహాటంగా ఉల్లంఘించినవని ఆయన చెప్పారు.

### చిత్రహింసలకు క్యూబా నిరసన

చిలీ సైనిక ముఠాను వ్యతిరేకించిన వారిపై చిత్రహింసలు, హత్యాకాండ సాగించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ బరాసలో క్యూబా ప్రతినిధి నిన్న న్యూయార్క్‌లో ప్రకటన చేశారు. బ్రెజిల్, బొలీవియా, ఉరుగ్వే పెరాగ్వేలకు చెందిన ఏజంటులకోసం "అమానుషమైన మనిషి వేట" సాగుతోందని ఆ ప్రకటన తెలిపింది.

### చిలీ విముక్తిపంథ

మెంధోజా, సెప్టెంబరు 22

బ్యూనస్‌ఏయిర్స్ (అర్జంటైనా)లో కొద్ది రోజులక్రితం చిలీ విముక్తిసంఘటన ఏర్పడిందని అభిజ్ఞవర్గాల కథనం.

క్యూబాలోని చిలీ మాజీ రాయబారి జాన్ ఎరిక్ నేరా, చిలీ గమన మాజీమంత్రి జార్జే ఆరెట్ ఈ సంస్థకు నాయకత్వం వహిస్తున్నారు.

"తాంసారి నిన్ను చూశాను నేను
నిప్రేమ పాశంలాగింది నన్ను
ఏ తారలోను నీ తీరులేదు
ఏ పువ్వులోను నీ నవ్వులేదు"

మధుర సంగీతం!
మరపురాని పాటలు!!

కృష్ణ సమర్పించు

దేవుడు చేసిన మనుషులు

తమ్మారెడ్డి

కథనం-దర్శకత్వం
బి.హనుమంతరావు
నిర్మాత
నిరామయపురావు

సంగీతం
టి.చిదంబరనాథ్

మాటలు-పాటలు: దాశరథి, ఆచార్య ఆత్రేయ, కోడూరి కౌసల్యాదేవి, సి.నారాయణరెడ్డి

నేపథ్యగానం: పి.సుశీల, వాణీజయరాం, పి.బి.శ్రీనివాస్, ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, వి.రామకృష్ణ, కె.జమునారాణి

తారాగణం: కృష్ణ, విజయనిర్మల, రావుగోపాలరావు, రాజబాబు, అల్లు రామలింగయ్య, పద్మనాభం, రమాప్రభ, జయప్రద, జయచిత్ర, రాజశ్రీ, మీనా, సూర్యకాంత

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 23 ఆదివారం

# పత్రికా స్వాతంత్ర్యం

పత్రికా స్వాతంత్ర్యం అంటే యజమానుల స్వాతంత్ర్యం కాదని, పాత్రికేయుల స్వాతంత్ర్యం అని కేంద్ర సమాచార మంత్రి శ్రీ వి. కె. గుజ్రాల్ గురువారంనాడు హైదరాబాద్‌లో ఏదో కొత్త అంశాన్ని వెల్లడిస్తున్న పరిశోధకుని వుత్సాహంతో ప్రకటించారు. పాత్రికేయుల ఈ స్వాతంత్ర్యాన్ని వమ్ముచేసే యజమానుల ఆటకట్టించేందుకు, పత్రికా ప్రపంచంపై పారిశ్రామిక సంస్థల పట్టు తొలగించేందుకు పత్రికా యాజమాన్య వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడివుందని ఆయన పునరుద్ఘాటించారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగంచేసే యజమానుల అక్రమ చర్యలను ప్రతిఘటించవలసిందిగా జర్నలిస్టులను అర్థించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపట్ల తాలెడంత సానుభూతిని వ్యక్తం చేశారు.

జర్నలిస్టులకింతగా ఉపదేశాలిస్తున్న మంత్రిగారు తాను కట్టుబడి వున్నట్లు చెప్పుకొంటున్న వాటి అమలుకు ఏమి చర్యలు తీసుకొన్నదీ మరికొంత నిర్దిష్టంగా వివరిస్తే బాగుండేది. పత్రికా యాజమాన్య వికేంద్రీకరణకు సంబంధించి ఏళ్ళ తరబడి మంత్రి వర్గ స్థాయిలో ఏదో ఒక కమిటీ చర్చిస్తూనేవుంది. ప్రతి పార్లమెంటు సమావేశంలోనూ వచ్చే సమావేశంలో ఈ విషయమై బిల్లు ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి హామీలిస్తూనేవుంటారు. ఇదంతా చూస్తుంటే రాష్ట్రీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ తన మెమొరాండంలో పేర్కొన్నట్లు ఈ ప్రయత్నాల కెక్కడో బడా పత్రికల భారీ వ్యాపారసంస్థలు అడ్డు పుల్ల వేసినట్లు అనుమానించవలసి రావడంలో ఆశ్చర్యంలేదు.

పత్రికా స్వాతంత్ర్యం పేరిట యజమానులు చేస్తున్న అక్రమాలను సామూహికంగా జర్నలిస్టుల ఉద్యమం, వ్యక్తిగతంగా బడాపత్రికలలో పనిచేసే పాత్రికేయులు ప్రతిఘటిస్తూనే వున్నారు. తాతాలకు చెందిన 'స్టేట్స్‌మన్'లో ఇలా ప్రతిఘటనకు పూనుకొన్నందుకే సుమంతా జెనర్జీ అనే పాత్రికేయుణ్ణి తొలగించేందుకు యాజమాన్యం తీసుకొన్న చర్యల విషయం పార్లమెంటులో కూడా ప్రస్తావనకొచ్చింది. అలాగే న్యూస్ ప్రింటు కోతను సాకుగాతీసుకొని కొన్ని యాజమాన్యాలు అప్పుడే పాత్రికేయులను ముఖ్యంగా మొఫిసిల్ విలేకర్లను తొలగించి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాయి. ఈ సందర్భాల్లో కేవలం సానుభూతి ప్రకటనలు మినహా నిర్దిష్టంగా ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటో శ్రీ గుజ్రాల్ చెప్పలేదు.

అలాగే జర్నలిస్టులకు మూడవ వేతనసంఘం ప్రతిపాదన వివిధ మంత్రిత్వశాఖలకు గజపదంబాలు పెట్టడంతోనే సరిపోయింది. ఇన్ని సమస్యలను దాటవేస్తూ కేవలం మాటలవల్ల, పునరుద్ఘాటనలవల్ల పత్రికా స్వాతంత్రం పరిరక్షింపబడుతోందనుకోడం భ్రమ.

# బలవంతంగా విరాళాలు వసూలు

## 'సాయి సందేశ్' పత్రికకు సాగర్ సూపర్వయిజర్ల, ఇంజనీర్ల నుంచి

అగ్గయ్యపేట, సెప్టెంబరు 21 తెలుస్తున్నది.

అగ్గయ్యపేట నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సూపర్‌వైజర్ల నుండి, ఇంజనీర్ల నుండి జనీర్‌బాబా అధ్యర్యాన "సాయి సందేశ్" పత్రికకు గోళీల చందాదార్లుగా చేరాలని 116 రూపాయలు వసూలు చేయటం జరిగింది. ఈ వసూళ్ళలో నిర్బంధి పైన ఉన్నతాధికార్లు విపరీతమైన వత్తిడి తెస్తారని తెలుస్తున్నది. ఈ చందాలు యివ్వని వారి పేర్లను ప్రత్యేకంగా గుర్తు పెట్టమన్నారని తెలుస్తున్నది.

అధికార్లు దగ్గరవుండి ఈ వసూళ్ళు కొనసాగించారు.

గతంలోసమ్మెకాలానికియిచ్చినరెండున్నర మాసాల జీతాల అడ్వాన్సును యీ నెలనుంచి కోత వేసుకొంటారు. ప్రతి సూపర్వయిజర్‌కు, ఇంజనీరుకు నెలకు దాదాపు రు. 80 నుండి 100 వరకు యీ కోతకింద జీతంలో తగ్గిపోతుంది. దానికితోడు 116 రూపాయలు వసూలుచేయటంతో అసలే ధరలు విపరీతంగా పెరిగిపోయిన యీ సమయంలో యీ ఉద్యోగస్థుల పరిస్థితి గోచుచట్టుపై రోకటిపోటుగా తయారైంది.

ఈ వసూళ్ళకై పైఅధికార్లనుండి కిందికి జారీచేయబడి వచ్చినట్లు తెలుస్తోంది.

ఈనెల రెండవవారం మొదట్లో జనీర్ బాబాను అగ్గయ్యపేటలోని అధికార నివాస గృహంలో మకాం చేయించి ఈ వసూళ్ళను కొనసాగించారు. పెద్ద షామియానాలో అగ్రప్రాంతం దాదాపు ఒక జటీరంగా మార్చబడింది.

ఈ వసూళ్ళలో సామాన్య గుమస్తాయి కూడా మినహాయింపబడలేదు. ఈ రకంగా డబ్బు లిచ్చినవారు అరికంగా నానాఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇవ్వని కొద్దిమంది తమ కెలాంటి హాని జరుగుతుందోనని ఆందోళన పడుతున్నారు.

ఈ రకం వసూళ్ళు అగ్గయ్యపేటలోనే కాక చేకూరివల్లి (అమ్మం) మిరియాలగూడా, పెంగడపల్లి క్యాంపుల్లో కూడా జరిగినట్లు కోరుకు.

# కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా వామపక్ష సంఘటన

## నంబూద్రిపాద్ ప్రకటన

తిరువనంతపురం, సెప్టెంబరు 22

మార్క్సిస్టు - సోవియట్ పార్టీల సంఘటన తుది లక్ష్యం నిజమయిన సోషలిస్టు సమాజ స్థాపనకై కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా రూపొందడమని మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ.యం.యస్. నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

రెండు పార్టీల ఢిల్లీ కార్యదర్శుల్లో పాల్గొని వచ్చిన శ్రీ నంబూద్రిపాద్ విలేకరులతో మాట్లాడుతూ మూస్వాములు, నిర్వాసితులు వద్దా ధాన్యం నిల్వలను స్వాధీనం చేసుకొనేందుకు రెండు పార్టీలు ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాయన్నారు.

పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు యింకా యితర సమస్యలు రానున్న కాలంలో అంతా కనను అనివార్యం చేస్తాయన్నారు.

రెండుపార్టీలు కలిసి అఖిలభారత బంద్‌ను నిర్వహిస్తాయని, రెండు పార్టీల దృక్పథంతో ఏకీభవించిన పార్టీల సహకారాన్ని తీసుకోవటం జరుగుతుందన్నారు.

ఉమ్మడి సంఘటనలో మితవాద వామపక్ష పార్టీలకు స్థానం వుండదన్నారు.

అయితే మూస్వాములకు, దొంగ నిల్వదారులకు వ్యతిరేకంగా జరిపే ప్రత్యక్షకార్యాచరణలో అధికార పార్టీలు అనుయాయులు కూడ పాల్గొంటారనటంలో అనుమానం లేదన్నారు.

## ఢిల్లీలో ఒప్పందం విడుదల

రెండు పార్టీలమధ్య ఒప్పందం వివరాలు నిన్న ఢిల్లీలో మార్క్సిస్టుపార్టీ నాయకుడు రామ్మూర్తి, సోషలిస్టుపార్టీ అధ్యక్షులు జార్జి ఫెర్నాండెజ్ విడుదల చేశారు.

ఉమ్మడి సంఘటనలో కమ్యూనిస్టుపార్టీకి స్థానం వుండదన్నారు నీరద్దరు.

అనుపేక్షల ఒప్పందంలో రెండుపార్టీల మధ్య ఏకాభిప్రాయాలు, భేదాభిప్రాయాలను వ్యక్తం చేశారు.

పౌరహక్కులు, న్యాయమయిన ఎన్నికలు మొదలయిన నిర్దిష్ట సమస్యలపై అన్ని పార్టీల సహకారం తీసుకోవాలని సోషలిస్టు పార్టీ కోరింది. అటువంటి సమస్యలపై లెఫ్టిస్టేతర శక్తులతో సమన్వయం అవసరమేయనే మని మార్క్సిస్టుపార్టీ పేర్కొన్నది.

అయితే అటువంటి పార్టీలతో కలసి ఉమ్మడి ఆందోళనలు, కార్యావరణ కార్యక్రమాలు జరిపితే అది ప్రజా ఉద్యమాలకు హాని కలిగిస్తుందని మార్క్సిస్టుపార్టీ అభిప్రాయపడింది.

బారత్ - సోవియట్ మైత్రి ఒప్పందం భారతదేశం యొక్క అతిన విధానానికి విరుద్ధమని సోషలిస్టుపార్టీ అభిప్రాయపడింది. అయి రేటన్సుదారం హర్షణీయమని, దీనిని మరింత పటిష్టం చేయాలని మార్క్సిస్టు పార్టీ కోరింది.

# తమిళనాడు కాంగ్రెస్‌లో ముఠాలు

## అధిష్టాన పర్గానికి అసంతృప్తివాదుల విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 22

తమిళనాడుకాంగ్రెసుపార్టీ నాయకత్వాన్ని తొలగించటంలో వివక్షతమయిన అసంతృప్తి వాదులు, యీ విషయమై అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేయాలనిర్ణయించుకున్నారు.

"ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని వందమంది సభ్యులు కోరినప్పటికి పరిశీలన లేనందున కేంద్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేయటం మినహా మరో ప్రత్యామ్నాయంలేదని అసంతృప్తి తర్కియుల ప్రతినిధి అన్నారు.

దిండిగల్ పార్లమెంటు ఉపఎన్నికలలో ఆశించినవర్గాన్ని రాష్ట్రపార్టీ నాయకత్వం తప్పుత్రోవ పట్టించిందని మూడు నెలల క్రితం సమర్పించిన రిక్వెస్టులపై కోరటం జరిగింది.

అసంతృప్తివాదుల ప్రతినిధివర్గం వచ్చే వారంఢిల్లీ వెళుతుందని ప్రతినిధి చెప్పారు.

# డాక్టర్ యతిరాజులు నిరంకుశ చర్య

గుంటూరు, సెప్టెంబరు 21

గుంటూరు జనరల్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డా॥ జి. యతిరాజులు నిరంకుశ చర్యలు రోజు రోజుకీ మితిమీరిపోతున్నవి.

ఈ నెల 18న ఉదయం 11.45 గంటలకు గేట్ వార్డుమన్ రోగుల బందువులు, అటెండర్లు టివిస్ క్యారియర్లు పట్టుకొనిరాగా లోపలికి వదలలేదని డా॥ యతిరాజులు వచ్చి అతనిని చెంపపైకొట్టి వారిని లోపలికి వెళ్ళమన్నారు. పేదప్రజల పట్లపై డాక్టర్ వైఖరిని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ స్థానిక బ్రాంచి సభ్యులు ఈరోజు హాస్పిటల్ ముందు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ డాక్టర్ ప్రవర్తనపై సక్రమంగా పరిశీలన జరిపి దీర్ఘకాలంగా ఆయన ఒక్కచోటనే వుండటం వల్లనే యిలాంటివి జరుగుతున్నాయని అందుకని బదిలీ చేయాలనీ, ప్రతిరోజూ నిరసన ప్రదర్శనలు కొనసాగించాలని నిర్ణయించారు.

సాల్వాడార్ అలెండీ, సజ్జాద్ జహీర్, మాలెంపాటి బాలవాస్కరరావు, బూరాడ సీతారామయ్య మరణానికి సంతాపం ప్రకటించారు.

# ప్రైవేటు విద్యుత్ కంపెనీల స్వాధీనం

## గుజరాత్ ప్రభుత్వ నిర్ణయం

గాంధీనగర్, సెప్టెంబరు 21

త్వరలో అన్ని ప్రయివేటు విద్యుత్ కంపెనీలను స్వాధీనంచేసుకొనుటకుగుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ చిమన్ భాయి పటేల్ నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలో 13 ప్రైవేటు విద్యుత్ కంపెనీలున్నాయని, వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి వీలుగా త్వరలో 1911 విద్యుత్ చట్టానికి సవరణ తేనున్నదని ఆయన తెల్పారు.

# డాక్టర్ల, ఇంజనీర్ల మౌనప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

దాదాపు వేయి మంది డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, అర్థిక వేత్తలు, విద్యావేత్తలు నేడు మౌన ప్రదర్శనగా శ్రీమతి ఇందిరాగాంధి నివాసభవనానికి వెళ్ళారు.

ఏ మార్పూ లంక్యం జరగకుండా పరిపాలనా సంస్కరణలు ప్రవేశ పెట్టాలని వారు కోరారు.

# బియ్యం టోకు వ్యాపారం స్వాధీనానికి

## ఎం.పి ప్రభుత్వంప్రస్తావన

భోపాల్, సెప్టెంబరు 22

బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

గతంలో మాదిరిగానే రైస్‌మిల్లుల నుండి 80 శాతం లెవీధాన్యాన్ని, వసూలు చేయాలని నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. రైస్ మిల్లుల 80 శాతం లెవీని చెల్లించనిదే మిగిలిన మొత్తాన్నివారు అమ్ముకునేందుకు అవకాశం వుండదని ప్రభుత్వం తెలిపింది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి కేంద్రం అనుమతి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి త్వరలో ఢిల్లీ వెళతారు. రాష్ట్రంలో మొత్తం 400 రైస్ మిల్లులున్నాయి.

బియ్యం టోకు వ్యాపారం నిర్వహణకు అవసరమైన ప్రభుత్వ యంత్రాంగంలేనందువల్లే యీ నిర్ణయం చేయటం జరిగిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# గుజరాత్ ప్రభుత్వం స్వాధీనం

బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని గుజరాత్ మంత్రివర్గం నిర్ణయించినట్లు గాంధీనగర్‌లో అధికారవర్గాలు తెల్పాయి.

మంత్రివర్గ నిర్ణయాన్ని ఒకటి, రెండు రోజుల తర్వాత ప్రకటిస్తారు.

# కేరళ విద్యుత్ సిబ్బంది సమ్మె ఉపసంహరణ

తిరువనంతపురం, సెప్టెంబర్ 21

రేపు ప్రారంభించాలని విద్యుత్‌సంస్థ సిబ్బంది తలపెట్టిన సమ్మె ఉపసంహరించ బడింది.

ఈరోజు పాయంత్రం జరిగిన కర్ఫ్యూ లిసన్ సమావేశంలో బోనస్ సమస్యపై పరిష్కారం లభించింది.

ఒప్పందం ప్రకారం సిబ్బందికి 8.33 శాతం లభిస్తుంది.

# చిలీ సైనిక తిరుగుబాటు పట్ల తీవ్ర నిరసన

కలకత్తా, సెప్టెంబరు 21

అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో చిలీలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు జరిపిన సైనిక తిరుగుబాటు నిన్న ఇక్కడ వచ్చిన బెంగాల్ శాంతి సంఘీభావ సమితి ఆధ్వర్యాన జరిగిన పౌరసభ తీవ్రంగా ఖండించింది.

ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికైన అధ్యక్షులు శ్రీ సాల్వడార్ అలెండిని హత్య చేసిన సైనిక ముఠాకు వ్యతిరేకంగా చిలీ ప్రజలు జరుపుతున్న పోరాటానికి సంఘీభావాన్ని ప్రదర్శించాల్సిందిగా సభ విజ్ఞప్తి చేసింది.

బారత్ పీస్‌హాలులో జరిగిన ఈ సభకు ప్రముఖ పాత్రికేయుడు శ్రీ వివేకానంద ముఖోపాధ్యాయ అధ్యక్షత వహించారు.

ఎత్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నిత్యానందదేవ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది.

చిలీలో సోషలిస్టు సమాజాభివృద్ధిని నిర్బంధించిన అభివృద్ధి నిరోధక శక్తులు కారకదేశంలోకూడా చురుకుగా పని చేస్తున్నాయని, ఆ శక్తులకు మితవాద, మితవాద పార్టీలైన జనసంఘ్, స్వతంత్ర పార్టీ, ఆర్. ఎస్. ఎస్. ల ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, అభివృద్ధి నిరోధక శక్తుల కుతంత్రాలను త్రిప్పికొట్టడంలో తాగ్రత్త వహించాలని తీర్మానించింది.

శాంతిని కాంక్షించే దేశాలు, ప్రభుత్వాలు తక్షణవిరుద్ధమైన చిలీ సైనిక ప్రభుత్వాన్ని గుర్తించరాదని తీర్మానం విజ్ఞప్తి చేసింది.

శ్రీ శాంతిసింగ్‌రాయ్ తీర్మానాన్ని బలపరిచారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ వివేకానంద ముఖోపాధ్యాయ ప్రసంగిస్తూ గత 16 ఏండ్లుగా వియత్నాంలో జరిగిన విముక్తి పోరాటం ప్రత్యక్ష నిదర్శనమని, ప్రజాతంత్రయుతంగా ఏర్పడిన సోషలిస్టు ప్రభుత్వాలను సామ్రాజ్యవాద శక్తులు వనిచేయవని, చిలీలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాన్ని సామ్రాజ్యవాద శక్తులు కూలదోసాయని, చిలీలో మరొక వియత్నాం ఆవిర్భవించ బోతున్నదని అన్నారు.

సభలో ప్రముఖ రచయిత శ్రీ సుభాష్ ముఖోపాధ్యాయ, ప్రొఫెసర్ దాసిల్ సర్కార్ ప్రభృతులు ప్రసంగించారు.

# మంత్రివర్గాన్ను గృహిణుల ఘెరావ్

## రేషన్ కోత రద్దు చేయాలని

బొంబాయి, సెప్టెంబర్ 21

గోధుమ రేషన్‌లో విధించిన కోతను తొలగించాలని డిమాండ్‌చేస్తూ దాదాపు 25 మంది గృహిణులు నేడు మహారాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ హెచ్. పి. వర్తక్‌ను ఘెరావ్ చేశారు.

మంత్రి నివాస గృహంలో జరిగిన ఘెరావ్‌కు సోషలిస్టు కార్పొరేటర్ సభ్యురాలు శ్రీమతి మృణాల్‌గోరే నాయకత్వం వహించారు.

దాదాపు మూడు గంటలసేపు మంత్రిని ఘెరావ్ జరిపిన తరువాత మంత్రి అక్టోబరు నెలనుండి రేషన్‌కోత రద్దు చేయడానికి, మిగతా డిమాండ్లు పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

# నాలుగు కేంద్రాల్లో 27 న ఘెరావోలు

## గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 21

దేశవ్యాపిత ఆహార ఆందోళనలోభాగంగా ఈనెల 27 న గుంటూరు, మంగళగిరి, తెనాలి, నర్సరావుపేటలలో ఘెరావో కార్యక్రమం నిర్వహించాలని నిన్న సమావేశమైన గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

శ్రీ జి. సూర్యం అధ్యక్షతన జరిగిన పై సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ జి. యలమందారెడ్డి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై, జాతీయ సమితి నిర్ణయాలపై రిపోర్టు యిచ్చారు.

గత మూడు మాసాలుగా జిల్లాలో జరిగిన ఆహార ఆందోళన, దొంగనిల్వల వ్యతిరేక కార్యక్రమాన్ని సమీక్షిస్తూ కార్యదర్శి శ్రీ నందిపాటి నాగిరెడ్డి నివేదిక యిచ్చారు.

హౌస్ డిపోలులేని గ్రామాల్లో పెట్టాలని కోరుతూ వివిధ కాలూకాల్లో ప్రదర్శనలు జరపాలని నిర్ణయించింది.

ఎలి అధ్యక్షుడు అలెండీ, సజ్జాద్ జహీర్, మాలెంపాటి బాలవాస్కరరావు, బూరాడ సీతారామయ్య మరణానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదించింది.

# కేంద్ర ఉద్యోగులతో సమానంగా మైసూరు ఉద్యోగులకు పెంపుదల

కేంద్ర ఉద్యోగులకు కరువుభత్యం పెంపుదలతో సమానంగా మైసూరు ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం పెంచుటకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని నేడు శాసన సభలో ఆర్థిక మంత్రి శ్రీ గుండూరావు ప్రకటించారు.

పెంచబడిన కరువు భత్యం వలన సంవత్సరానికి రు. 3.84 కోట్లు వ్యయ మవుతుందని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం మే నెలనుండి రు. 85 లోపు వేతనం పొందేవారికి రు. 7 లు, రు. 85 నుండి 210 లు లోపు రు. 8 లు, రు. 210 నుండి 575 లోపు రు. 10 లు పెంచబడుతుందని ఆయన తెలిపారు.

# ప్రెస్ కౌన్సిల్ కాలపరిమితి పెంపుకు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

ప్రస్తుత ప్రెస్ కౌన్సిల్ కాల పరిమితిని పొడిగించుటకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

కొత్త కౌన్సిల్ ఏర్పడేవరకు కాల పరిమితి పొడిగించబడుతుంది.

ప్రస్తుతమున్న కౌన్సిల్ సభ్యుల పదవీకాల పరిమితి సెప్టెంబర్ 30 తేదీతో ముగుస్తుంది.

కాల పరిమితి పెంచుతూ త్వరలో ప్రభుత్వం ఆర్డినెన్సును జారీ చేస్తుంది.

# కేంద్ర ఉద్యోగులకు కరువు భత్యం పెంపుదల

## అధికార ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21

ధరల పెరుగుదల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలిక ప్రాతిపదికగా అదనపు కరువుభత్యాన్ని పెంచినట్లు నేడు అధికార ప్రకటన వెలువడింది.

ఈ పెంపుదల రు. 575 వేతనం లోపుగా వుండే ఉద్యోగులకు వర్తిస్తుంది.

మూడవ వేతన సంఘం సిఫార్సులపై తుది నిర్ణయం తీసుకునేలోపల యీ అదనపు కరువు భత్యం రు. 7 నుండి 10 వరకు చెల్లింపబడుతుంది.

ఇప్పుడు చెల్లించే అదనపు కరువు భత్యాన్ని భవిష్యత్‌లో ప్రభుత్వం నిర్ణయించబోయే కరువు భత్యంలో సర్దుబాటు చేస్తారు.

రు. 85 లోపు వేతనం గల ఉద్యోగులకు రు. 7 లు, రు. 85 నుండి 209 లోపు రు. 8 లు, 210 నుండి 575 లోపు రు. 10 లు చెల్లింపబడుతుంది.

తాత్కాలిక ప్రాతిపదికగా చెల్లించబడే ఈ కరువుభత్యం వలన రు. 20.95 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. సంవత్సరం మొత్తానికి రు. 35.93 కోట్లు వ్యయమవుతుంది.

# ఉగ్రవాదుల సదస్సు

కొచ్చిన్, సెప్టెంబరు 21

1974 వ సంవత్సరం జనవరి నెలలో కేరళలో, దేశంలో చోట్లా చెదురుగా పుట్టు తీవ్ర వాదుల, ఉగ్రవాదుల గ్రూపుల అఖిల భారత సదస్సు జరుగుతుంది.

మార్క్సిస్టుపార్టీలో నుండి విడిపోయి ఏర్పడిన కమ్యూనిస్టు యూనిటీ సెంటర్ కేరళ కమిటీ పై నిర్ణయం చేసింది.

మరొక అఖిలభారత అతివాద పార్టీ స్థాపన కు యీ సదస్సు తొలి తర్క కాగలదని కమ్యూనిస్టు యూనిటీ సెంటరు రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీ ఎం. టి. తామస్ నేడిక్కడ తెలియజేశారు.

# ప్రధానితో సుబ్బారెడ్డి ప్రభృతుల చర్చలు

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో చర్చలఅనంతరం కేంద్రం రూపొందించిన పథకంపై సంతకాలు చేసిన తదనంతర తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికిగాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో ఆంధ్ర ప్రాంత పార్లమెంటు సభ్యులు, శ్రీ సుబ్బారెడ్డి, ఆయన అనుయాయులు విడివిడిగా చర్చలు జరిపారు.

ఆంధ్రప్రాంతంలోనిపనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, పోరంపోకు, నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి నిర్దిష్ట హామీలు యివ్వాలని శ్రీ సుబ్బారెడ్డి కోరగా ప్రధాని పరిశీలిస్తానని అన్నారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన చేనేత నాయకులు శ్రీ సుబ్బారెడ్డి, ప్రకటనలో తెలిపారు.

ఆదివారం (16-9-73 నాడు మధుగార్డెన్స్‌లో జరిగిన కాట్రగడ్డ రామనీతమ్మ సంస్మరణ సభాధ్యక్షం. ప్రసంగిస్తున్నది శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు. వేదికపై శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, సభాధ్యక్షులు శ్రీ కోటగిరి వెంకటకృష్ణారావు, కాట్రగడ్డ నరసయ్యలను చూడవచ్చు.

# పథకం

[1 వ పేజీ తరువాయి]

ఉద్యోగాల నియామకంలో (సెక్రటేరియట్, శాఖాధినతుల కార్యాలయాలు, యితర రాష్ట్ర స్థాయి కార్యాలయాలు, సంస్థలు హైదరాబాద్ నగర పోలీసు మినహా) స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వాలని. స్థానిక సంస్థలలోని ఉద్యోగాల నియామకాలు, కలెక్టరేట్లు, జూనియర్ ఇంజనీర్లు, సివిల్ అసిస్టెంటు సర్వీసు నియామకాలలోకూడ అదే సూత్రం వర్తించుతుంది. వరిపాలన సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని మొదటి లేదా రెండవ తరగతి గజిటెడ్ స్థాయి పరకు ప్రమోషన్ల విషయంలో కూడ సాధ్యమైనంత మేరకు స్థానికులకు ప్రాధాన్యత యివ్వాలి.

4. నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్లు, ఇతర రక్షణలందమైన అంశాలకు సంబంధించి సర్వీసుల వివాదాల పరిష్కారానికి ఉన్నతాధికార పరిషాలన ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలి. ట్రిబ్యునల్ నిర్ణయాలకు సామాన్యంగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలి.

5. పై సూత్రాల ప్రాతిపదికపై భర్తీ అయిన వరకటంలో న్యాయ సంబంధమైన చిక్కులకు, అనిశ్చితికు దారి తీయకుండా ఉండేందుకుగాను,అవసరమైన మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.

6. పై దృక్పథాన్ని అనుసరించి అనవసరమైన మార్కు నిబంధనలు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ కొనసాగకూడదు.

ఈ సూత్రాన్ని విజయవంతంగా అమలు జరపడంలో దోహదంచేసే వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి, రాష్ట్ర రాజధాని ప్రదేశాలాభివృద్ధి, అభివృద్ధి అంతరాలపట్టాలు సంతృప్తి తెలిపే విధంగా సంతకందారులు తెలిపారు

ఈ ప్రాంతాల అభివృద్ధికిగాను రాష్ట్రానికి ఆర్థిక సహాయం విషయంలో ఉదారవైఖరిని ప్రదర్శించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే వర్షంలో వారు కోరారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యావరణ కమిటీ జనరల్‌బాడీ ఆమోదానికి లోబడి ఈ ఒప్పందంపై మాము సంతకాలు చేస్తున్నామని ఆంధ్రప్రాంత పార్లమెంటు సభ్యులు, శ్రీ సుబ్బారెడ్డి, ఆయన అనుయాయులు విడివిడిగా చర్చలు జరిపారు.

సంయుక్త ప్రకటనపై శ్రీ చెన్నారెడ్డి అనుయాయులైన ఇద్దరు కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు మల్లిఖార్జున్, యం. యస్. హుసేంబాష సంతకాలు చేయలేదు.

ప్రస్తుత పథకంలోని అంశాలను అమలు పరచడానికి రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుంది.

ప్రకటనపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు కొమ్మారెడ్డి, సూర్యనారాయణ, వి. సత్యనారాయణ, ఎం. శ్రీనివాసరెడ్డి,ఎం. సంజీవరావు,పి.నరసింహారెడ్డి,ఎం.సుందర్శనం దయ్యపరెడ్డి. (వీరంతా ఆంధ్ర కాంగ్రెస్ కార్యావరణ కమిటీ సభ్యులు) ప్రభృతులు ఉన్నారు.

"ఈసూత్రాన్ని మేము అంగీకరిస్తున్నాం. దీన్ని కార్యావరణ కమిటీ జనరల్ కౌన్సిల్ పరిశీలనకు సిఫార్సు చేస్తాం" అని వారు ప్రకటన క్రింద ఒక చిన్న షరతు తగిలించారు.

రాత్రి ప్రొద్దుపోయాక డాక్టర్ చెన్నారెడ్డిని వ్యాఖ్యానంకలవేరిందా "విలేకరులు కోరగా "నేను ప్రకటన చూశాక లేదు. కాబట్టి వ్యాఖ్యానించ దల్చుకోలేదు" అని అన్నారు.

శ్రీ రెడ్డి నేటి రాత్రి ప్రధానితో చర్చించాలనుకున్నారు. కాని వారిమధ్య సమావేశం జరగలేదు.

నూతన పరిష్కార సూత్రంపై తాను శ్రీ చెన్నారెడ్డితో చర్చించానని "మైత్రి పూర్వకంగా చర్చలు జరిగాయని" హోం మంత్రి శ్రీ పంత్ తర్వాత విలేకరులతో అన్నారు.

# పాక్ ఆరోపణ నిరాధారమైంది

## —భారతవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

భారతదేశంలోని పాకిస్తాన్ యుద్ధ ఖైదీల మార్పిడి విషయంలో భారత్ జాప్యంచేస్తున్నదనే పాకిస్తాన్ ఆరోపణ నిరాధారమయినదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

1680 మంది యుద్ధ ఖైదీల మార్పిడిపై చేసిన ప్రకటన పూర్తిగా భారత్ పొరపడ్డ జరిగినదని యీ వర్గాలు తెల్పాయి.

పాకిస్తాన్ నుండి 2 వేల మంది బెంగాలీలు,బంగ్లాదేశ్ నుండి 2800 మంది పాకిస్తానీయుల మార్పిడిరెండుదేశాలనిర్ణయించుకున్న కాత్కాలిక ఏర్పాటు మాత్రమే. భారతదేశంతో ఈ విషయంపై రెండు దేశాల సంప్రతింపులేదు అయితే భారతదేశం తనంతటతానే 1680 మంది యుద్ధ ఖైదీలను విడుదల చేస్తానని ప్రకటించింది అని యీ వర్గాలు చెప్పాయి.

## మొత్తం 1400 మంది పౌరుల మార్పిడి

మూడు రోజుల పౌరుల మార్పిడి కార్యక్రమం పరిధంగా 1400 మంది బెంగాలీలు, పాకిస్తానీలు తమ స్వదేశాలకు చేరుకున్నారు.

ఢాకా,లాహోర్‌ల మధ్య విమానాలద్వారా పౌరుల మార్పిడి బుధవారం ప్రారంభ

## విశాఖ దాడులు

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 18

విశాఖ అధికారులు ఈనెల 18 న తెలవారగా ఎ. జి. జి. ఎక్సైజ్ పోలీసు పై దాడిచేసి రు. 3 వేల విలువగల 214 అమూల్ స్పిరిట్ బ్రాందీ స్వాధీనంచేసుకొని యజమానిని అరెస్టుచేసి తిరువతి తీసుకు పోలీస్టేషన్‌లో కేసు నమోదుచేశారు.

- అదేరోజు ఈ శాఖ అధికారులు తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రిలో ఒక గిడ్డంగిపై దాడిచేసి 13 955 క్వింటాళ్ళ బియ్యం, రు. 1324 85 నగదు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్టుచేసి రాజమండ్రి పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిష్టరుచేశారు.

ఈనెల 14 న మైసూరు సరిహద్దుకు 14 కిలోమీటర్లు గుండూరులో నందిని అనే గ్రామంవద్ద విశాఖ అధికారులు ఒక లారీని పట్టుకొని రు. 8000 విలువగల 85 బస్తాల వడ్ల తొన్నలను స్వాధీనం చేసుకొని యజమానిని మరో వలుగురిని అరెస్టుచేసి గద్వాల పోలీసు స్టేషన్‌లో కేసు దాఖలు చేశారు.

అదేరోజు విశాఖ అధికారులు విశాఖపట్నంలో ఒక షాపుపై దాడిచేసి 247 బస్తాల అమూల్ స్పిరిట్ స్వాధీనం చేసుకొని, యజమానిని అరెస్టుచేసి ఊ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు రిజిష్టరు చేశారు.

అదేరోజు విశాఖ అధికారులు హుజూరాబాదు పైన మిల్లుపై ఆకస్మికంగా దాడిజరిపి 29 క్వింటాల్స్ మొక్కజొన్నలు, 9.75 క్వింటాల్స్ వడ్లు, 15.10 క్వింటాల్స్ బియ్యం, మొత్తం రు. 8వేల నగదును స్వాధీనం చేసుకొని మిల్లు భాగస్వామిని అరెస్టు చేసి హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేశారు. అదేరోజు హుజూరాబాదులో రైస్ మిల్లుపై దాడిచేసి 91 క్వింటాల్స్ వడ్లు, 44 క్వింటాల్స్ బియ్యం, 7 క్వింటాల్స్ మొక్కజొన్నలు, 12 క్వింటాల్స్ నూకలు, 204 క్వింటాల్స్ పశుగ్రాసం మొత్తం రు. 45,500 విలువగల సరకును స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌లో కేసు రిజిష్టరు చేయటం జరిగింది.

పై కేసులకు సంబంధించిన పరుకునంతా జప్తు చేసుకోవటానికి తగ్గ ఆజ్ఞలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రకటన తెలియచేస్తున్నది.

## కంటింజెంట్ ఉద్యోగుల జీతాల తేడా బకాయిలు

వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి

నర్సాపురం, సెప్టెంబరు 18

పంచాయతీరాజ్‌లో పనిచేస్తున్న సేవకులు తరతర కంటింజెంట్ ఉద్యోగులకు 1961 ఆగస్టు 14 నుండి 1965 డిసెంబరు 31 వరకు వెలకు రు. 33 చొప్పున మ్యాకమే చెల్లించి యున్నారు.

కాని ఆ కాలంలో ఏ ఉద్యోగికి నెలకు రు. 45 లకు తక్కువ కాకుండా జీతంచెల్లించ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోమ్ డిపార్టుమెంటువారు ఉత్తర్వులిచ్చారు. ఈ జీతాలలో తేడావున్న సొమ్ము బకాయి అను చెల్లించుటకు జిల్లా పరిషత్ కార్యదర్శులు, పంచాయతీ రాజ్ భార్యదర్శి ప్రపోజల్స్ పంపవలసిందిగా డి. ఓ. లెటర్లు వ్రాశారు.

పశ్చిమగోదావరిజిల్లా పరిషత్ కార్యదర్శి ఆ సమాచారాన్ని 1970 డిసెంబరునాటికే జిల్లాలోని అన్ని సమితులనుండి సేకరించారు.

కాని యింతవరకు జీతాల తేడా బకాయిలు చెల్లించలేదు. కనుక వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్‌లకు యీ జీతాల తేడా బకాయిలు చెల్లించుటకు కావలసిన సొమ్మును విడుదలచేయాలని కంటింజెంట్ ఎంప్లాయీస్ యూనియన్ రాయపాటి శ్రీ సుందర పరిపాలరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## అధిక ధరల వ్యతిరేక పోరాటం

శ్రీ వర్మ ఉద్ఘాటన

చింతలపూడి, సెప్టెంబరు 18

ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని యువకులు అధిక ధరల వ్యతిరేకోద్యమంలో ముందుండి పోరాడాలని ప్రదేశ్ యువజన సమాజ్ అధ్యక్షులు శ్రీ డి. వి. వి. యస్. వర్మ ఈ నెల 13 వ యిక్కడ జరుగుతున్న కాలూకా యువజన సమాజ్ కార్యకర్తల సమావేశంలో ఉద్ఘాటించారు.

సమావేశానికి శ్రీ అల్లి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో అధిక ధరల వ్యతిరేకోద్యమంలో యువకుల పాత్రను వివరిస్తూ ఇంకా శ్రీ కారుమూరి సత్యనారాయణరెడ్డి, ఉ. శ్రీ రాములు ప్రసంగించారు.

తొలుత సమావేశం శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు మృతిపట్ల సంతాపం ప్రకటించింది.

## కొడవలూరులో అధిక ధరల వ్యతిరేక ప్రచారం

నెల్లూరు, సెప్టెంబరు 19

నెల్లూరుజిల్లా కోవూరు కాలూకా కొడవలూరు గ్రామంలో ఈనెల 18 న గ్రామ కమ్యూనిస్టులు నాయకత్వాన అధిక ధరల వ్యతిరేక ప్రచారం జరిగింది. శ్రీ షేక్ పాలాదీన్ నాయకత్వాన జరిగిన ఈ ప్రదర్శనలో పేద ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## అయ్యవనాయుడు మృతి

నర్సాపురం, సెప్టెంబరు 19

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంతాలూకా కొప్పరు గ్రామ కమ్యూనిస్టు నాయకులు శ్రీ దొడ్డాఅయ్యవనాయుడు ఈనెల 15 న అకస్మాత్తుగా మృతి చెందారు.

## గుడివాడలో ఘెరావో, సన్నాహాలు

గుడివాడ, సెప్టెంబరు 21

గుడివాడలో ఈనెల 27 న మైనారో కార్యక్రమం జయప్రదం చేయటానికై వ్యవసాయ కార్మికులను సమీకరించేందుకు గుడివాడ కాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశంలో గ్రామాలవారీగా కోటా తీసుకున్నారు.

పల్లెలలో సభలు, గ్రూపు సమావేశాలు జరపాలని కార్యక్రమం తీసుకున్నారు.

ఈనెల 17 న జరిగిన యీ కార్యకర్తల సమావేశంలో అధిక ధరల వ్యతిరేకోద్యమం, మైనారో కార్యక్రమం గురించి శ్రీ అల్లూరి శీతారామయ్య వివరించారు.

సమావేశానికి శ్రీ మువ్వల సుబ్బారావు అధ్యక్షత వహించారు.

## 4 కేంద్రాల్లో ఘెరావో

గుంటూరుజిల్లా యువజన, విద్యార్థుల నిర్ణయం

మంగళగిరి, సెప్టెంబరు 20

గుంటూరుజిల్లాలో నాలుగు కేంద్రాల్లో ప్రభుత్వ అధికారులను మైనారో చేయాలని, యీ కార్యక్రమానికి 600మంది యువకులను సమీకరించాలని జిల్లా యువజన, విద్యార్థి సమాజ్ కార్యవర్గ, ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమం తీసుకున్నది.

ఈ సమావేశం ఈనెల 16 వ తేదీన గుంటూరు కాలూకా యువజన సమాజ్ అధ్యక్షులు శ్రీ టి. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు, సత్తెనపల్లి, పల్నాడు, తెనాలి కాలూకాల నుండి 40 మంది ముఖ్యులు హాజరయ్యారు.

ముందుగా బాలభాస్కరరావు వక్తలు జహీర్, మాలకొండయ్యలకు జోహార్లర్పిస్తూ మౌనం పాటించారు.

జిల్లా యువజన సమాజ్ కార్యదర్శి శ్రీ కోట శ్రీరామమూర్తి ప్రదేశ్ యువజన సమాజ్ కార్యకర్తల సమావేశ నిర్ణయాలను వివరించారు. జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు అధికధరల వ్యతిరేకోద్యమం గురించి వివరించి, యువజన సమాజ్ నిర్మాణయత్నంగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

ప్రదేశ్ విద్యార్థి సమాజ్ కార్యదర్శి శ్రీ కె. నారాయణ మాట్లాడుతూ యువకులు విద్యార్థులు సమైక్యంగా పోరాడాలన్నారు.

అనంతరం తర్వాత పై కార్యక్రమంతో పాటు, చిలీ ప్రజాపోరాటానికి సంఘీభావంగా జిల్లాలో 9 సెంటర్లలో ప్రదర్శనలు నిర్వహించాలని, గ్రూపు సమావేశాలు జరపాలని నిర్ణయించారు.

తరువాత జిల్లా కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ భాదరి, శ్రీ తుపన సుందర రెడ్డి, జిల్లా విద్యార్థి, యువజన సంఘం తరుపున శ్రీ ఏ. వెంకటేశ్వరరావు, అమ్మంకళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## భద్రాచలంలో

భద్రాచలం, సెప్టెంబరు 21

ఆంధ్రప్రదేశ్ యూత్ సర్వీసెస్ డైరెక్టరు శ్రీ అర్. పార్థసారథి ఈనెల 18న భద్రాచలం వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వి. డి. ఓం అసోసియేషన్ అధ్యక్షతన స్థానిక ఉమయాకాస్కర టాకీలో శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన యువజన సదస్సు జరిగింది.

ఈ విధంగా డివిజన్ యువజన సమాజ్ వారు స్థానిక సమస్యలపై ఒక సెమినారుకు ఏర్పాటు చేశారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు, వీడీస్కార్డ్స్, పేపరు ఫ్యాక్టరీ, ఒక డిగ్రీ కళాశాల, ఒక సాంకేతిక విద్యా కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.

వెయ్యిమంది యువకులు, అన్నిస్థాయిల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్న యీ సదస్సులో డివిజన్ యువజన సంఘ కార్యకర్తలు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ప్రసంగించారు. తొలుత ప్రదేశ్ వి. డి. ఓ. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ అనంత రాములు పరిచయ వాక్యాలు చెప్పారు.

## దిగువమానేరు ఏత్తిపోత పరిష్కారం

వరంగల్ పట్టణ నీటి సమస్యపై మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబరు 20

వరంగల్ పట్టణ ప్రజలను దీర్ఘకాలంగా వేధిస్తున్న మంచినీటి కొరతను తీర్చటానికి ఏకైక పరిష్కారమైన దిగువ మానేరు ప్రాజెక్టును బడ్జెట్ ప్రణాళికలోనూ ప్రభుత్వం చేర్చవలసిందిగా వరంగల్ పట్టణ పురజనుల కమిటీ తరపున ఒక ప్రతినిధివర్గం ఈనెల 17 న యిక్కడి రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి వివరించింది. బడ్జెట్ ప్రణాళికలో తగు వనరుల్ని చేర్చటానికి కృషి చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

నీటికొరతవల్ల పట్టణంలో పారిశ్రామికాభివృద్ధి ఏవిధంగా కుంటుపడిందో ప్రతినిధివర్గం రాష్ట్రపతికి తెలిపింది. ఆంధ్రేతర పీటికొరత వల్ల ఆరంభమైన మిల్లులోని ఒక పెద్దమూత కర్మాగారం కార్మికులు నిరుద్యోగులై పోయిన ఉదంతాన్ని కూడా రాష్ట్రపతి శ్రద్ధకి తేవటం జరిగింది.

దిగువ మానేరు ప్రాజెక్టు సమస్యను గవర్నర్ సంజీవయ్యతో చర్చిస్తామని, నీటి కొరతను ఎదుర్కొనటానికి తాత్కాలిక ఏర్పాట్ల నిమిత్తం అవసరమైన చర్యలు తీసుకోవాలిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు అడవాల సత్యనారాయణ, జి. లక్ష్మీనారాయణ, పి. ఈశ్వరయ్య, వి. హెచ్. నాగభూషణరావు, కె. విశ్వరావు, కె. వి. యస్. గుప్త వున్నారు.

## యువకుల పాత్ర

యువజన సంక్షేమ డైరెక్టర్ ఉద్బోధ

అమ్మం, సెప్టెంబరు 20

ఈనాడు సమాజంలో వున్న అవినీతిని, అన్యాయాలను ఎదుర్కొనేందుకు యువకులు ముందంజ వేయాలని, అందుకు గ్రామ గ్రామానా యువజన సంఘాలను స్థాపించాలని ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ శాఖ డైరెక్టరు శ్రీ అర్. పార్థసారథి అమ్మంలో జరిగిన ఒక యువజన సదస్సులో యువకులకు ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ శాఖ డైరెక్టరు ప్రభుత్వ డివ్యూటీ కార్యదర్శి శ్రీ అర్. పార్థసారథి అమ్మంజిల్లా నర్సాపురం సబ్రంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో యీ నెల 16 వ తేదీ నాడు ఏర్పాటుచేసిన యువకుల సదస్సులో పాల్గొన్నారు.

సదస్సులో జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు, విద్యార్థులు, యువజనులు వందలాది పాల్గొన్నారు. తొలుత ఆంధ్రప్రదేశ్ విశేష డెవలప్‌మెంటు ఆఫీసర్ సంఘ కార్యదర్శి శ్రీ అనంతరాముల స్వాగతం పలికారు.

సభలో శ్రీ పార్థసారథి ప్రసంగిస్తూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముఖ్యంగా అమ్మం జిల్లాలో జరిగే యువక సదస్సులో పాల్గొనే అవకాశం కలిగినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరచారు.

ఈనాటి యువకులు దేశ సౌభాగ్యానికి కావలసిన నేతలు కాబట్టి యువకులు వాస్తవిక ప్రపంచాన్ని గ్రహించి సరుచుకోవాలని, యీనాడు సమాజంలో జరగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టుటకు యువకులు, విద్యార్థులు ముందంజ వేయవలసిన అవసరం ఎంతేని కలదని నొక్కివక్కాణించారు. యీనాడు గ్రామీణ ప్రాంతాలలో గ్రామాధికారులు గావించే దురన్యాయాలను, సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు విద్యార్థులు, యువకులు తమ సంఘాలను నిర్మించుకొని వాటిని ప్రతిఘటించాలన్నారు.

## సమిష్టి వ్యవసాయం

శ్రీ పార్థసారథి తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ యీనాడు భారతదేశంలో సమిష్టి వ్యవసాయం నడిపేందుకు ప్రభుత్వం కూపరణ కార్యక్రమాన్ని తలపెట్టి, దాని కోసం ఒక సంస్థనుకూడా పెట్టబడుతు అలోచిస్తున్నదనీ, అందుకు నిరుద్యోగులైన యువకులు గ్రామ ప్రాంతాలలోవున్న నీరు పడిన పొలాలను సమిష్టిగా సేద్యం చేయుటకు ముందుకురావాలనీ యీ నాటి లోపభూయిష్టమైన విద్యా విధానాన్నికూడా మార్పు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

ఈనాటి యువతరం అనేక తప్పుదారులు పట్టి పెక్కు సాహిత్యాలను, దుర్వ్యసనాలను అలవాటుపడి కొట్టుమిట్టాడుతున్నది. ఇలాటి వన్ని బహిష్కరిస్తూ నవసమాజ స్థాపన కోసం ముందుకు రావాలన్నారు.

తరువాత జిల్లా కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ భాదరి, శ్రీ తుపన సుందర రెడ్డి, జిల్లా విద్యార్థి, యువజన సంఘం తరుపున శ్రీ ఏ. వెంకటేశ్వరరావు, అమ్మం కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## భద్రాచలంలో

భద్రాచలం, సెప్టెంబరు 21

ఆంధ్రప్రదేశ్ యూత్ సర్వీసెస్ డైరెక్టరు శ్రీ అర్. పార్థసారథి ఈనెల 18న భద్రాచలం వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వి. డి. ఓం అసోసియేషన్ అధ్యక్షతన స్థానిక ఉమయాకాస్కర టాకీలో శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన యువజన సదస్సు జరిగింది.

ఈ విధంగా డివిజన్ యువజన సమాజ్ వారు స్థానిక సమస్యలపై ఒక సెమినారుకు ఏర్పాటు చేశారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు, వీడీస్కార్డ్స్, పేపరు ఫ్యాక్టరీ, ఒక డిగ్రీ కళాశాల, ఒక సాంకేతిక విద్యా కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.

వెయ్యిమంది యువకులు, అన్నిస్థాయిల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్న యీ సదస్సులో డివిజన్ యువజన సంఘ కార్యకర్తలు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ప్రసంగించారు. తొలుత ప్రదేశ్ వి. డి. ఓ. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ అనంత రాములు పరిచయ వాక్యాలు చెప్పారు.

## 4 కేంద్రాల్లో ఘెరావో

గుంటూరుజిల్లా యువజన, విద్యార్థుల నిర్ణయం

మంగళగిరి, సెప్టెంబరు 20

గుంటూరుజిల్లాలో నాలుగు కేంద్రాల్లో ప్రభుత్వ అధికారులను మైనారో చేయాలని, యీ కార్యక్రమానికి 600మంది యువకులను సమీకరించాలని జిల్లా యువజన, విద్యార్థి సమాజ్ కార్యవర్గ, ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమం తీసుకున్నది.

ఈ సమావేశం ఈనెల 16 వ తేదీన గుంటూరు కాలూకా యువజన సమాజ్ అధ్యక్షులు శ్రీ టి. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు, సత్తెనపల్లి, పల్నాడు, తెనాలి కాలూకాల నుండి 40 మంది ముఖ్యులు హాజరయ్యారు.

ముందుగా బాలభాస్కరరావు వక్తలు జహీర్, మాలకొండయ్యలకు జోహార్లర్పిస్తూ మౌనం పాటించారు.

జిల్లా యువజన సమాజ్ కార్యదర్శి శ్రీ కోట శ్రీరామమూర్తి ప్రదేశ్ యువజన సమాజ్ కార్యకర్తల సమావేశ నిర్ణయాలను వివరించారు. జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ వల్లూరి గంగాధరరావు అధికధరల వ్యతిరేకోద్యమం గురించి వివరించి, యువజన సమాజ్ నిర్మాణయత్నంగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

ప్రదేశ్ విద్యార్థి సమాజ్ కార్యదర్శి శ్రీ కె. నారాయణ మాట్లాడుతూ యువకులు విద్యార్థులు సమైక్యంగా పోరాడాలన్నారు.

అనంతరం తర్వాత పై కార్యక్రమంతో పాటు, చిలీ ప్రజాపోరాటానికి సంఘీభావంగా జిల్లాలో 9 సెంటర్లలో ప్రదర్శనలు నిర్వహించాలని, గ్రూపు సమావేశాలు జరపాలని నిర్ణయించారు.

తరువాత జిల్లా కేంద్ర గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ భాదరి, శ్రీ తుపన సుందర రెడ్డి, జిల్లా విద్యార్థి, యువజన సంఘం తరుపున శ్రీ ఏ. వెంకటేశ్వరరావు, అమ్మం కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

## 25 గ్రామాల్లో చౌకడిపోలకై కృషి

తదపజిల్లా వ్యవసాయ కార్మికసంఘం నిర్ణయం

కడప, సెప్టెంబరు 20

రాబోయే ఒకటిరెండు నెలల్లో 25 గ్రామాలలో చౌకడిపోంఏర్పాటుకుగానుపేదప్రజలను సమీకరించాలని జిల్లాలో 800 మందిని వ్యవసాయకార్మికసంఘంలో చేర్చింపాలని ఈనెల 15 న యిక్కడ శ్రీ యన్. కరణారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం సమావేశం నిర్ణయించింది.

ప్రదేశ్ సంఘ అధ్యక్షులు శ్రీ కొండ్రు సుబ్బారావు ప్రదేశ్ కార్యవర్గ నిర్ణయాలను వివరించారు.

జిల్లాలో వివిధ కాలూకాలలో యివ్వబడుతున్న వ్యవసాయ కార్మికుల కూలిరేట్లను గురించి చర్చించిన తరువాత కనీసవేతనాల కమిటీకి యివ్వవలసిన మెమొరాండంలో వుండవలసిన అంశాలను నిర్ధారించటం జరిగింది.

మాలెంపాటి బాలభాస్కరరావు మృతిపట్ల సమావేశం సంతాపం ప్రకటించింది.

## పరిపల్లి సోమమ్మ మృతి

అశ్వారావుపేట, సెప్టెంబరు 18

నిర్బంధ విధానం అతిక్రూరంగా సాగిన 1948-50 కాలంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని కాపాడిన దివంగత శ్రీమతి పరిపల్లి సోమమ్మ అనారోగ్యానికి గురై యిటీవల మృతిచెందారు.

కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పుచ్చలపల్లి రామేశ్వరరావు మొదలు జిల్లా నాయకులవరకు నిర్బంధ కాలంలో కంటికి రెప్పలా కాపాడిన ధీరవనిత, శ్రీమతి పరిపల్లి సోమమ్మ అనారోగ్యానికి గురై యిటీవల మృతిచెందారు.

కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పుచ్చలపల్లి రామేశ్వరరావు మొదలు జిల్లా నాయకులవరకు నిర్బంధ కాలంలో కంటికి రెప్పలా కాపాడిన ధీరవనిత శ్రీమతి పరిపల్లి సోమమ్మ అనారోగ్యానికి గురై యిటీవల మృతిచెందారు.

కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పుచ్చలపల్లి రామేశ్వరరావు మొదలు జిల్లా నాయకులవరకు నిర్బంధ కాలంలో కంటికి రెప్పలా కాపాడిన ధీరవనిత శ్రీమతి పరిపల్లి సోమమ్మ అనారోగ్యానికి గురై యిటీవల మృతిచెందారు.

హోమంగాబాద్‌లో నర్మదానది వరదల బీభత్సం: నిర్వాసితులైన ప్రజలు

## విదా, వైజ్ఞానిక మహాసభల సన్నాహాలు

నెల్లూరు, సెప్టెంబరు 20

నెల్లూరులో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డ్) విద్యా, వైజ్ఞానిక మహాసభలకు అన్ని జిల్లాలనుండి అధిక సంఖ్యలో హాజరుకానున్నట్లు చురుగా సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలందాయి.

ముఖ్యంగా నెల్లూరుజిల్లాలో కార్యకర్తలు ఇట్లు, జిల్లాగా ఐయిదేరే సభ్యత్వం పూర్తిచేసుకొని విరాళాంసేకరణలో నిమగ్నులయ్యారు. ప్రచారం విస్తృతంగా సాగిస్తున్నారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఈ మహాసభలను భగ్నంచేయాలనే దురుద్ధేశంతో నెల్లూరుజిల్లా ఉపాధ్యాయ మహాసభలనే పేరుతో ఎదురు నిముషంలో రంగంలోకి దిగి, తన విధానాలకు దూరమైన కార్యకర్తలను ప్రాదేయపడి స్థానికి చేసుకున్నారు. దీంతో కార్యకర్తలలో మరింత ఉత్సాహమే పెరిగింది.

ఎనిమిదిన్నర నుండి మహాసభ ప్రతినిధులుగా ఎన్నికైన సహచరులేగాక, చిరునామాలు వంపినట్లయితే, వాటివిబట్టి ఇతర ఏర్పాట్లు జరుగుతాయని ఆహ్వానసంఘంవారు తెలుపుతున్నారు. అలాగే వివిధ జిల్లాలలో పట్టణ సమితి, జిల్లా ఫెడరేషన్‌ల ప్రచారం సాగింది, సకాలంలో మహాసభకు హాజరు కావాలని, విరాళాల వివరాలు ఆహ్వానసంఘ కార్యాలయానికి ఎప్పటికప్పుడు అందజేయాలని కోరుతున్నారు.

## ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు

పరిష్కారానికి

జనరల్ మేనేజరు సుముఖత

హైదరాబాదు, సెప్టెంబరు 21

ఆరు తరగతులు పరిష్కరించనందుకుండా వున్న ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు మేనేజ్‌మెంటు దృష్టికి తర్వాయని చెపుతూ వాటిని పరిష్కరించటానికి తన సంసిద్ధతను జనరల్ మేనేజర్ శ్రీ ఆజాద్‌సింగ్ వ్యక్తపరిచారు.

ఈనెల 19 న ఎ.పి.యస్.ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధివర్గం ఆయనను కలుసుకొని సమస్యలను వివరించింది. ప్రతినిధివర్గంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.సి. రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు, కార్యదర్శి శ్రీవై. వి. రావు, కోశాధికారి శ్రీ అంద్రి జోసెఫ్ వున్నారు.

రాయలసీమలోనూ, నెల్లూరుజిల్లాలోనూ బస్సుడిపోల జాతీయకరణను ప్రతినిధివర్గం హర్షించింది. జాతీయకరణ సందర్భంగా తొలగింపబడే కార్మికులను ఆర్. టి. సి. సర్వీసులలో భర్తీ చేసుకోవాలనే సూచనపై చర్చించటానికి ఆయన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

దీపావళి, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా యిచ్చే అడ్వాన్సులు హెచ్చింపటానికి చర్చల అనంతరం ఆయన అంగీకరించారు. నిర్బంధికి గృహ నిర్మాణాల నిమిత్తం దాదాపు 20 ఎకరాల భూమిని కార్పొరేషన్ ద్వారా సేకరించటానికి ఆయన అంగీకరించారు. హైదరాబాదులో 50 పడకల ఆసుపత్రి, విజయవాడలో 25 పడకల ఆసుపత్రి నిర్మాణం నెలలోగానే ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు. ఆర్. టి. సి. సిబ్బందికి గ్రాట్యుటీపట్టం వర్తింపజేయాలనే విషయం ప్రస్తావించగా మేనేజ్‌మెంటు సానుభూతితో పరిశీలిస్తున్నదని అన్నారు.

## 45 క్వింటాల్స్ బియ్యం పట్టివేత

చించోలి గ్రామంవద్ద

నిర్మల్, సెప్టెంబరు 21

ఆదిలాబాదుజిల్లా నిర్మల్ పట్టణానికి చెందిన వ్యాపారి 45 క్వింటాల్స్ బియ్యం లారీలో మహారాష్ట్రకు తరలిస్తుండగా నిందోరి గ్రామం వద్ద కమ్యూనిస్టు పార్టీ, ఐ తైకోదర్ ముసల్మాన్ కార్యకర్తలు శ్రీయుతులు యం. మల్లయ్య, హసన్‌అలీ నాయకత్వాన అడ్డుకొంటుంటే పోలీసు యస్. ఐ. కి అప్పగించారు. వారిని కంట్రోలు రేటుకు అమ్మించాల్సిందిగా జిల్లా కలెక్టరుకుకోరగా ఆయన ఆర్. డి. ఓ. కు ఆర్డరు యిచ్చారు.

## విశాఖలో చట్టబద్ధ రేషనింగ్‌కై విజ్ఞప్తి

గవర్నర్ సలహాదారుకు మెమొరాండం

హైదరాబాదు, సెప్టెంబరు 20

విశాఖపట్నంలో ఏర్పడిన తీవ్రమైన ఆహార కొరత దృష్ట్యా అక్కడ శీఘ్రమైన రేషనింగ్ ప్రవేశపెట్టవలసిందిగా ఒక కాపన సభ్యుడు శ్రీ ఎం. ఆర్. డీన్‌తో సహా, నలుగురు కాంగ్రెసు వాదులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్టణానికి ముతక బియ్యం, తెలి దళ్ళకొద్ది అదనంగా కేటాయింపజేయవలసిందిగా గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావుకు నిన్న ఇక్కడ సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు.

విశాఖపట్టణానికి ముతక బియ్యం, తెలి దళ్ళకొద్ది అదనంగా కేటాయింపజేయవలసిందిగా గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావుకు నిన్న ఇక్కడ సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు.

పట్టణంలో చెత్తను, నైట్ సోయిలర్సు తొలగించి, పట్టణ పారిశుద్ధ్యాన్ని కాపాడేందుకై మున్సిపాలిటీకి అవసరమైన జాహనాలు జరీదు చెయ్యడానికి అనుమతింపకపోవడం వలన వారు మరొక మెమొరాండంలో కోరారు.

## ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు

పరిష్కారానికి

జనరల్ మేనేజరు సుముఖత

హైదరాబాదు, సెప్టెంబరు 21

ఆరు తరగతులు పరిష్కరించనందుకుండా వున్న ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు మేనేజ్‌మెంటు దృష్టికి తర్వాయని చెపుతూ వాటిని పరిష్కరించటానికి తన సంసిద్ధతను జనరల్ మేనేజర్ శ్రీ ఆజాద్‌సింగ్ వ్యక్తపరిచారు.

ఈనెల 19 న ఎ.పి.యస్.ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధివర్గం ఆయనను కలుసుకొని సమస్యలను వివరించింది. ప్రతినిధివర్గంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.సి. రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు, కార్యదర్శి శ్రీవై. వి. రావు, కోశాధికారి శ్రీ అంద్రి జోసెఫ్ వున్నారు.

రాయలసీమలోనూ, నెల్లూరుజిల్లాలోనూ బస్సుడిపోల జాతీయకరణను ప్రతినిధివర్గం హర్షించింది. జాతీయకరణ సందర్భంగా తొలగింపబడే కార్మికులను ఆర్. టి. సి. సర్వీసులలో భర్తీ చేసుకోవాలనే సూచనపై చర్చించటానికి ఆయన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

దీపావళి, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా యిచ్చే అడ్వాన్సులు హెచ్చింపటానికి చర్చల అనంతరం ఆయన అంగీకరించారు. నిర్బంధికి గృహ నిర్మాణాల నిమిత్తం దాదాపు 20 ఎకరాల భూమిని కార్పొరేషన్ ద్వారా సేకరించటానికి ఆయన అంగీకరించారు. హైదరాబాదులో 50 పడకల ఆసుపత్రి, విజయవాడలో 25 పడకల ఆసుపత్రి నిర్మాణం నెలలోగానే ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు. ఆర్. టి. సి. సిబ్బందికి గ్రాట్యుటీపట్టం వర్తింపజేయాలనే విషయం ప్రస్తావించగా మేనేజ్‌మెంటు సానుభూతితో పరిశీలిస్తున్నదని అన్నారు.

విజయవాడ, హైదరాబాదులలో నిర్బంధికి క్వార్టర్ల నిర్మాణం నిమిత్తం రు. 40 లక్షల అప్పును సేకరించటానికి చేస్తున్న ప్రయత్నాలకుగాను ప్రతినిధివర్గం ఆయనను అభినందించింది.

అక్టోబరు 3 వ తేదీన యూనియన్‌తో మేనేజ్‌మెంటు సమావేశంద్వారా లోగడ నిర్ణయించిన అంగీకార కార్యక్రమాన్ని ప్రస్తుతానికి వాయిదావేసుకోవాలని ఈ

దీర్ఘ రోగులకు ఉత్తమ వైద్యము
హస్తప్రయోగం, అవయవము చిన్నదగుట, అకాల కాలమందు అసంతృప్తి, శుక్ర నష్టం నపుంసకత్వము ఉబ్బసము, కుష్టు, దొర్లి, శర్మవ్యాధులు కడుపునొప్పి, చెవుడు పోస్టు ద్వారా కూడా చికిత్స చేయబడును.

డాక్టర్ పి. కుమారస్వామి దేవర,
టి.వి. రోడ్, తెనాలి, ఫోన్: 551
బ్రాంచి: 9-D శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

WANTED AGENTS
750/- P.M
లేక
మంచి కమీషన్
కాలువలు, చీరెలు, సూట్లు, రెడీమేడ్ దుస్తులువగైరాలకు ఆర్డర్లు బుక్ చేయండి. అనుభవం లేనివారికి, విరమోద్యోగులకు చిరకాల సదవకాశం. ఉచితనమూనా, షరతులకై వ్రాయండి
MOODI-TEX
Post Box 1 Paid, Delhi 7
(103)

పావులర్ ఘామార్టు
పైలక్షణములలోపిటు ఉలితలాటులభహుమతి కూపన్ కూడ ఇబ్బుచున్నపావులర్ ఘామార్టు లోపిటరక్షలు కొనుటమునవిద్యుక్తవర్షమైయున్నది.

గొప్ప సదవకాశం
ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్ ఫేర్ ఫండ్ రాఫిల్
మొదటి బహుమతి 5 లక్షలు
2వ బహుమతి 3 లక్షలు - 3వ బహుమతి 1 లక్ష
4వ బహుమతి 50వేలు - 5వ బహుమతి 25వేలు
ఇంకా అనేక ఇతర బహుమతులు-మొత్తం 12½ లక్షల బహుమతులు
మీ అదృష్టాన్ని పరీక్ష చేసుకోండి. వెంటనే టికెట్లు కొనండి.
అన్ని పోలీస్ స్టేషన్లలోనూ, పోలీస్ ఆఫీసుల్లోనూ లభ్యమవుతాయి.
టికెట్ ధర ఒక రూపాయి మాత్రమే

## దొంగవ్యాపారులకు అధికారుల మద్దతు

వీరులపాడు, సెప్టెంబరు 20

నందిగామ తాలూకా వీరులపాడులోవున్న కొన్నిటి అక్రమ నిల్వలను గ్రామంలోనే అమ్మించాల్సిందిగా ప్రజలు చేసిన విజ్ఞప్తిని వ్యాపారులుచేయక దొంగ రవాణాకు ప్రత్యక్షంగానే అధికారులు మద్దతిస్తున్నారు.

వీరులపాడులో జగ్గయ్యపేట వ్యాపారి కొన్నిటి నిల్వ చేశారు. ఇంతవరకూ వాటిని అమ్మించలేదు. గ్రామంలోని పేదప్రజలు వాటిని అమ్మించాల్సిందిగా తహశీల్దారుకు, వీరులపాడు సబ్‌ఇన్‌స్పెక్టరుకు, నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు విజ్ఞప్తి చేశారు. వారు అందుకు అంగీకరించకపోగా రిజర్వుపోలీసును వర్తకునికి అండగా వీరులపాడు పంపించి కొన్నిటి తరలించుటకు ప్రయత్నిస్తున్నారు.

ఈనెల 16 న నందిగామనుండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, తహశీల్దారు వచ్చి రిజర్వు పోలీసుల సహాయంతో కొన్నిటి ఒకలారీపై ఎక్కించి, మరో లారీకి ఎక్కించే సందర్భంలో సుమారు 500 మంది వెళ్ళి పికెటింగ్ చేశారు దాంతో వారు ఖాళీ లారీలను తిప్పి పంపారు. ఆ కర్యాత మరింత ఎక్కువ రిజర్వు పోలీసులను తీసుకొచ్చి అరెస్టులు జరిపైనా కొన్నిటి తరలించుకామని చెప్పి వెళ్ళారు.

కనుక అక్రమ నిల్వదార్లకు, దొంగ రవాణాదార్లకు మద్దతిస్తున్న యీ అధికారులపై తగిన చర్యలు గైకొనాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# లేఖలు

## తుమ్మపూడివద్ద దారి దోపిడీ

గుంటూరు యస్. పి. కి బహిరంగ లేఖ

అయ్యా,

నేను, మరికొందరం ఈనెల 14న విజయవాడ నుండి స్వంత వనిమీద రేవల్లికు వ్యానులో వెళ్ళాము. అద్భుత లోజనము చేసుకొని రాత్రి 12 గంటలకు తిరిగి విజయవాడ బయలుదేరి సుమారు రెల్లివారుజామున 2 గంటలకు తుమ్మపూడి అడ్డరోడ్డు దాటినాము. అద్భుత రోడ్డుకు అడ్డంగా ఒక ఈతదుంగ, కొబ్బరాకు పెట్టియుండగా మాలోని శ్రీ పుల్లగూర వెంకట రంగారావు కారుదిగి అడ్డములు తొలగించుచుండగా కత్తిని ధరించిన సుమారు15 మంది వచ్చి రంగారావుకు కత్తిని చూపెట్టి చేతికున్న వాచీయున్నూ, జేబులోనున్న డబ్బులున్నూ తీసుకొన్నారు. తదుపరి కారులో వెనుకవైపు ప్రక్కన కూర్చున్న నా దగ్గరకు వచ్చి సుమారు బిలువ రు. 3-0 అ గల చీరెలు, వాచీ మరియు మెడలోన్న నాలుగు నవరసులు బుట్టగొలుసున్ను లాగుకొన్నారు. శ్రీమతి ఓరుగంటి నాగేశ్వరమ్మను నగలు యిమ్మనగా ఆమె తిరస్కరించినందున కత్తి చూపెట్టి మెడలోనున్న పైకిలు బంగారు గొలుసు, బుట్టగొలుసు, నల్ల పూసల గొలుసు లాగగా వెనుగులాటలో అవి తెగి కొన్ని ముక్కలు వాళ్ళ చేతులలోనూ మిగిలినవి కారులోనూ పడినవి.

తదుపరి కారులో ప్రయాణంచేసి మేము సుమారు 3 గంటలకు మంగళగిరి పోలీసు స్టేషను చేరి వారికి విన్నవించగా అచట వున్న అధికారులు వారి పరివారముతో ఒక లారీలో మాతోపాటు దుండగము జరిగిన ప్రదేశమునకు వచ్చి తనిఖీచేసి అది వారి పరిధిలోనిది కానందున ఒక కానిస్టేబులు పహారాయము ఉంచి మమ్ములను దుగ్గిరాల పోలీసు స్టేషనుకు పంపినారు.

అచట విధి నిర్వహణలోనున్న సైదుబు మరియు యితర పోలీసుకానిస్టేబుళ్ళు మేము చెప్పినదంతయూ వ్రాసుకొని తదుపరి ఎవరికో ఫోనుచేసి అది మార్చి, వేరుగా మాలో శ్రీ రంగారావుచేత మేము కారు ఆగిపోయినందున ప్రక్కన వంతుకొని వుండగా ఎవరో కొందరు వ్యక్తులు వచ్చి మెడలోని గొలుసులు, వాచీలు లాగుకొని పోయినట్లునూ, లేచి చూడగా ఎవరునూ కన బడనట్లున్నూ, బెదిరించి వ్రాయించుకొని మరికొన్ని తెల్లకాగితాలమీద సంతకాలు చేయించుకొని, దుండగము జరిగిన చోటు చూపిన తరువాత 19 వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు వదిలినారు. పోలీసు స్టేషన్‌లో నున్న సమయమున మమ్ములను నానా విధముల భయభ్రాంతులను చేశారు.

పై విషయములనుబట్టి చూడగా దుగ్గిరాల పోలీసు స్టేషన్‌వారు ఈ కేసును తప్పుగా పృచ్ఛితవలననే దురుద్దేశ్యముతో నున్నట్లు మాకు బోధపడుతున్నది. ఈ కేసును తమరు పరిశీలించి న్యాయం కలుగచేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
ముమ్మనేటి అలివేలుమంగమ్మ
మూర్తిపీడి, అరండల్‌పేట
విజయవాడ-2

## పోస్టాఫీసు భవనం కట్టేదెప్పుడు?

మహాశయా!

శ్రీకాకుళం జిల్లా పెద్దపురి తాలూకా కాశీబుగ్గ సమితిలోని అక్కువల్లి గ్రామ పోస్టాఫీసు భవన నిర్మాణమునకు స్థలము రిజిష్టరు చేసి ప్రజలు ప్రభుత్వం వారికిచ్చి సుమారు 18 సంవత్సరములు కావస్తున్నది. అయినా యింతవరకు పోస్టాఫీసు భవన నిర్మాణ కార్యక్రమం చేపట్టుటలేదు. కావున తక్షణమే భవననిర్మాణ కార్యక్రమం చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ఇట్లు
గంధవల్లి శోగుబుల నాయుడు

## అనంతపురం మెట్రిక్ విద్యార్థులకు అన్యాయం

మహాశయా!

అనంతపురం పట్టణంలో మెట్రిక్ విద్యార్థులు పరీక్షలు బహిష్కరించకపోయినా, పరీక్షలు వ్రాస్తామని చెపుతున్నా వినకుండా జిల్లా కలెక్టరు వాయిదా వేయించుటంజరిగింది.

అయితే ఆ ఒక్కరోజు పరీక్ష మినహా అన్ని పరీక్షలు సాఫీగానే జరిగాయి. డిగ్రీ తరగతుల విద్యార్థులు ప్రోద్బలం చేయకపోయినా, వారు చేస్తున్నట్లు చెప్పి కలెక్టరు యీ ఒక్క పరీక్షను వాయిదా వేయించారు. దీనితో మెట్రిక్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అనేక డిగ్రీ తరగతులకు పరీక్షలు జరుగుతున్న సమయంలో మెట్రిక్ విద్యార్థులకు పరీక్షలు జరిగాయి. కాని అనేక ప్రాంతాల్లో డిగ్రీ తరగతుల విద్యార్థులు పరీక్షలను బహిష్కరించారేగాని మెట్రిక్ విద్యార్థులు ఎక్కడా బహిష్కరించినట్లు తెలియదు.

ఇంటర్మీడియెట్‌లో అడ్మిషన్లు జరుగుతున్న ఈ సమయంతో విద్యార్థులను యిలా యిబ్బందులపాల్జేయటం విచారకరం.

కనుక అధికారులు వెంటనే దీనిపై తర్యతీసుకొని ఇక్కడి మెట్రిక్ విద్యార్థులకు న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను.

ఇట్లు,
బి. శరీంద్రనాథ్,
ఉపాధ్యక్షులు,
ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్.

## కొత్తపట్నంగ్రామ పజల యిక్కట్లు

మహాశయా,

ఒంగోలు తాలూకా కొత్తపట్నం గ్రామం చాల మీదప్రాంతము. ఇచ్చట ప్రజలకు పొగనారు ముఖ్యవృత్తి. పొగనారు, కూర గాయలను వండించుటకు బంగపోతపోని (బంగరుతో దొరవులనుండి తెచ్చి తట్టుట) వండించుచున్నారు. ఇది చాల వ్యయప్రయాసలతో కూడిన పని. ఇచ్చట భూములు ఇసుక ప్రాంతంఅగుటవలన సారవంతమైనఎరువులు వేయకున్న పైరులు సరిగా పెరుగవు. అమ్మోనియా సల్ఫేటు మొదలగు రసాయనిక యెరువులు వేయవలయునన్న ఇచ్చట బ్లాకుమార్కెట్టులో ఒక మానిక దాదాపు 6-00 రూపాయలు అమ్ముచున్నారు. నియ్యము మొదలగునిత్యజీవితావసర వస్తువుల ధరలు అధికముగా వున్నందున ప్రజలు చాల బాధపడుచున్నారు.

కాన ప్రభుత్వంవారు చొరవతీసికొని ద్వారా రైతు కూలీలకు అవసరమగు అమ్మోనియా సల్ఫేటు, నియ్యం, నూకలు, రాగులు మొదలగు నిత్యావసర వస్తువుల అందించే ఏర్పాటు చేయాలని ప్రజలతరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇట్లు,
చాపల వెంకటస్వామి,
సర్పంచ్, కొత్తపట్నం.

## భూముల అక్రమ అమ్మకం

కరీంనగర్, సెప్టెంబరు 17

కరీంనగర్ జిల్లా జమ్మికుంట గ్రామ భూస్వామి శ్రీ కాంధ్ర రామకృష్ణారెడ్డి భార్య శ్రీమతి సునందాదేవికి 400 ఎకరాల భూమి వట్టా వుంది.

ఇందులో 12 ఎకరాల భూమిని 50 సంవత్సరాలనుండి మల్లయ్య, రాజమల్లయ్య, నర్సయ్య తదితరులు సాగుచేస్తూ ప్రతి సంవత్సరం కౌలుచెల్లిస్తున్నారు. ఈభూమిని బాగా అభివృద్ధిచేసి అందులో వుండటానికి వాడుగు యిండ్లు, ఒక బావి త్రవ్వుకున్నారు. అందులో రెండు ఎకరాలు మాగాణిగా కూడా మార్చారు.

ఇట్టి భూమిని రు. 15 వేలకు పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ధనిక రైతులకు అమ్మినట్లు తెలియవచ్చింది. కౌలుదార్లను వేధఖలీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఇటువంటి అన్యాయం జరగకుండా చూడాలని జిల్లా కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ వెంకట్రామారావు, కరంగర్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ జిల్లా నర్సింహారెడ్డి డివిజనల్ ఆఫీసరుకు తెలియజేయగా కౌలుదార్లకు రక్షణ యిస్తానని ఆయన హామీ యిచ్చారు.

Ready for Sale !! Rush your orders today !!

SOVIET BOOKS ON WAR

OUTSTANDING SOVIET BOOKS ABOUT WAR AND SOVIET ARMY

| | | Pages | Rs.Ps. |
|---|---|---|---|
| 1. The aim of a life time (The Story of Alexander Yakolev, Designer of the YAK fighter plane.) | | 446 | 4-75 |
| 2. Battle for the CAUCASUS | -Andrei Grechko | 368 | 5-50 |
| 3. The Soviet General Staff at War | -S.M. Shtemenko | 400 | 5-00 |
| 4. From Tsarist general to red army Commander | -M. Bonch - Bruyevich | 350 | 3-55 |
| 5. The Soviet Army | | 350 | 3-75 |
| 6. Anti tank warfare | -G. Biryukov and G. Meinikov | 356 | 2-50 |
| 7. How wars end. (Eye-witness Accounts of the fall of Berlin) | | 336 | 4-50 |
| 8. A Soldier's Duty | -R. Rokossovsky | 340 | 4-00 |
| 9. They Sealed their own doom | -P. Zhilin | 262 | 3-50 |
| 10. Serving the People | -Kirill Meretskov | 378 | 4-60 |
| 11. Reminiscences of a Kremlin Commandant | -P. Malkov | 318 | 5-40 |
| 12. Militant Solidarity, Fraternal Assistance (A Collection of Major Soveit foreign Policy Documents on the Vietnam Problem) | | 221 | |
| 13. The far east in the Second World War | -A. M. Dubinsky | 460 | 8-00 |
| 14. The Path of Valour | -S. Budyonny | 442 | 4-95 |
| 15. The Great March of Liberation | -Written by Six Military Commanders | 286 | 5-00 |
| 16. Finale (A Retrospective Review of Imprialist Japan's Defeat in 1945) | | 247 | 4-50 |
| 17. The October Storm and After (Stories and Reminiscences) | | 358 | 3-00 |
| 18. Education of the Soviet Soldier (Party - Political work in the Soviet Armed Force) | | 218 | 2-60 |

Available with All leading Book-Sellers.

For further particulars please contact :

VISALAANDHRA PUBLISHING HOUSE
ELURU ROAD VIJAYAWADA-2

VISALAANDHRA BOOK HOUSE
SULTAN BAZAR HYDERABAD.

## అచ్చంపేట ఆస్పత్రి అధ్వాన్నస్థితి

అచ్చంపేట, సెప్టెంబరు 20

గుంటూరుజిల్లా నర్సారావుపేట నియోజకవర్గ సమితిలో పిర్కా హెడ్ క్వార్టరు అయిన అచ్చంపేటలోని రోకర్ వండ్ డిస్పెన్సరీ పరిస్థితి చాలాఅధ్వాన్నంగా వుంది.

ఆస్పత్రిలో మందులేవీ లేవు. (కనీసం డిస్టిల్‌డ్‌వాటర్‌కూడా) స్థానిక ప్రజలోద్యోగులు చొరవ తీసుకుని విరాళాలు వసూలు చేసి కొంతమేరకు మందులు సమకూర్చుతున్నారు.

గత 6 మాసాలుగా ఆస్పత్రి ఉద్యోగులకు జీతాలు రావటంలేదు. రోకర్ వండ్ లేవనేసాకతో సమితిఅధికారులు ఇంతవరకు జీతాలు బట్వాడా చేయలేదు. ఇక మందులు, యితర సౌకర్యాలు గురించి అసలు ఆలోచనే లేనట్లు కనిపిస్తున్నది

కనుక యీ విషయంపై సమితి అధికారులు నిర్లక్ష్యం మాని తగిన చర్యలు వెంటనే గైకొనాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

విజయవాడ - మారుతీలో

నేడే చూడండి!
భక్త తుకారాం
లక్ష్మీ పిక్చర్స్

నేడే చూడండి!
రాముడే దేవుడు
శ్రీ పిక్చర్స్

తప్పక చూడండి!
పటమట-దుర్గామహాల్‌లో
194వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
దర్శకత్వం: కె. రాఘవ
కథ, మాటలు: శ్రీనివాస్, పద్మనాభం
వాసిరి నారాయణరావు
తారకరామారావు

మీకు కావలసిన
ఆనందం బిగువు
అందించిన చిత్రమే
పల్లెటూరిబావ

పత్రికలు మెచ్చిన చిత్రం!
ప్రజలకు నచ్చిన చిత్రం!!
చూడండి!
నేరము శిక్ష
శ్రీ పిక్చర్స్

కొరుతో జోరుగాపోయే
ఆధునిక యువకునికి
జీవితం అంటేఏమిటో
ఒక సామాన్య యువతి
ఎలా తెలియజేసింది?
శ్రీపూర్ణ టాకీస్ వారి కంట్రిబ్యూషన్
మైనరుబాబు
నవయుగం

సెప్టెంబర్ 28 విడుదల!
ఉదయం ఆటతో
భరణి పిక్చర్స్
విచిత్ర వివాహం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వేమూరి భానుమతీరామకృష్ణ
మాటలు జాగ్రత్తగా రాసుకోండి! మీరే మాయలు మరాఠీ! మీరే హాస్యకవిపుడు!
ఇల్లరికం వచ్చిన మామగారి పాట్లు చూడండి!
నవయుగం

ఆంధ్రలోని ముఖ్య కేంద్రాలలో సెప్టెంబర్ 29 విడుదల!
జయ ముఖర్జీ, తనూజ, సేథ్ ముఖర్జీ, రాజేంద్రనాథ్ నటించిన
ఏకబార్ ముస్కురాదో
నవయుగ పిక్చర్స్

18 వ రోజు
కృష్ణకిషోర్ ప్రొడక్షన్స్
మమత
కథ, నిర్మాత
కె.పి. శేఖర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి B.A.
పాటలు: మిథునేశ్వరి, అప్పలాచార్య
సంగీతం: పెండ్యాల
ఆండూరోతీ లిమిటెడ్
కైలాసంగ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్
పి.డి.ఎం. జయలక్ష్మి పిక్చర్స్
కె.ఎ. వెంకట్రావు
మైసూరు మూవీలాండ్ మూవీస్

విశాలాంధ్ర విద్యాభివృద్ధి సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు చే దీటిలో: పి. రాధేశ్యామ్, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No: 1138/57

ఆదివారం అనుబంధం

# విశాలాంధ్ర

2-9-1973 ఆదివారం

# "గ్రామాలకు ఉద్యమాన్ని విస్తరించండి"

## భారత కమ్యూనిస్టుపార్టీ, జాతీయ సమితి పిలుపు : మనకర్తవ్యం

భారత కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్ యూనియన్లు, వ్యవసాయ కార్మిక, రైతు, యువజన, విద్యార్థి, మహిళాసంఘాల నాయకత్వాన, అధిక ధరలకు వ్యతిరేకంగా,దొంగ నిల్వలను ఛేదించేలా ఉద్యమం గత రెండు నెలలుగా జయప్రదంగా సాగుచున్నది. భారత దేశంలో అన్ని పెద్ద నగరాలలోను, పట్టణాలలోను, పల్లెలలోను, మిల్లుయజమానులకు దొంగ నిల్వదారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా లక్షల కొంది ప్రజలు వీరోచితంగా పోరాడారు. లక్షల క్వింటాళ్ళు బియ్యం, యితర జీవితావసర వస్తువులు, ఎరువులు బయటకు లాగి, ప్రజలకు న్యాయమైన ధరలకు వంపకం చేశారు.

ఈ గొప్ప ఉద్యమం ద్వారా దేశంలో ప్రజలకు కావలసిన నిల్వలున్నాయని తేలింది. ప్రజలకు కొంతవరకైనా హాయిగా జీవితావసర వస్తువులు అందిందగలిగాము. అదనంగా ప్రజల ఐక్యత, యీ పోరాటంలో అనేక ప్రాంతాలలో ప్రదర్శితమైంది. అభివృద్ధి నిరోధకుల కుట్రలను బట్టబయలు చేయగలిగాం. ధరలు పెరగటానికి కారణమైన కాంగ్రెసు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, ప్రజల ప్రతిఘటన ప్రదర్శితమైంది. ఈ ఉద్యమంలో కమ్యూనిస్టుపార్టీ ప్రతిష్ట యినుమడించింది.

ఢిల్లీలో సెప్టెంబరు మొదటివారంలో సమావేశమైన జాతీయ సమితి యీ ఉద్యమాన్ని సమీక్షించి, తక్షణ కర్తవ్యాలను నిర్దేశించింది.

(i) దొంగ నిల్వలను వెలికిలాగే ఉద్యమాన్ని దేశ వ్యాపితంగా కొనసాగించాలి. ఇంతవరకు ప్రారంభంకాని ప్రాంతాలలో వెంటనే ప్రారంభించాలి.

(ii) ఆహార వస్తువులో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టాన్ని, ప్రాణాపాయాన్ని కలిగించే అన్ని రకాల వస్తువులు కలిపి అధిక లాభాలు సంపాదిస్తున్నారు. వీటిపై వెంటనే 'కత్తి నిరోధక' ఉద్యమాన్ని నిర్మించాలి.

(iii) దేశవ్యాపితంగా రాష్ట్ర, జిల్లా కేంద్రాలలో సెప్టెంబరు 27 న మెరాయింపు సాగించాలి.

(iv) అన్నిటికంటే ఈ వుద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలి.

పట్టణాలతోపాటే అధిక ధరల వ్యతిరేక కోద్యమంతోపాటు గ్రామీణ ప్రాంతాలలోను యీ ఉద్యమాన్ని నడుపాలి. త్వరితం చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు సరిగా పనులేక, ఉన్న పనులకు కూలి రేట్లు పడిపోయి, దరలు విపరీతంగా పెరిగిపోయి, కనీసంజీవించటానికి కావలసిన వస్తువులు కొనలేక ఎంతో దుస్థితిలోనున్నారు. వీరికితోడు చేనేత పారిశ్రామికులు, యితర పేదలు బాధపడుతున్నారు. వీరందరిని సమీకరించి, సహాయం చేయవలసిన గురుతర బాధ్యత మన పార్టీ, ప్రజా సంఘాలపై వున్నది.

### రైతాంగాన్ని సమీకరించాలి

అధికధరలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలోకి కష్టజీవులైన రైతాంగాన్ని సమీకరించాలి. వారికి కావలసిన ఎరువులు, న్యాయమైన ధరలకు మొదలైన సమస్యలున్నాయి. అటు సాధారణ ఉత్పత్తిదారులను, ఇటు వినియోగదారులను దోచుకుంటున్న గుత్త పెట్టుబడిదారులు దొంగ నిల్వదారులు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంగా రూపొందటానికి, కార్మిక, కర్షక ఐక్యతను సాధించటానికి, గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి నిరోధకుల కుట్రలను భగ్నంచేయటానికి, మన గ్రామీణ ప్రాంతాలపై కేంద్రీకరించి పనిచేయాలి. వెంటనేమనం తగిన కార్యక్రమంతీసుకోవాలి.

"అన్నిటికంటే, గ్రామీణ ప్రాంతాలలో దొంగ నిల్వలను బయటకులాగే వుద్యమాన్ని వ్యాపింపచేయాలి" అని జాతీయ సమితి పిలుపిచ్చింది.

రాష్ట్ర సమితి కార్యవర్గం, యీ వుద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయాలని చెపుతూ యీ క్రింది విధంగా నొక్కి చెప్పింది.

"కమ్యూనిస్టుపార్టీ యీ వుద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తృతపరుస్తుంది. తమ వద్దగల ఆదనపు నిలవలను యివ్వటానికి భూస్వాములలో సహేతుకంగా ఆలోచించి కొంతమంది అంగీకరిస్తారనేది మా అనుభవం. వారు యిచ్చే నిలవలను కొని, గ్రామీణ పేదలకు కిలో బియ్యం రు. 1.00 చొప్పున అమ్మిందాని కొనుగోలు శక్తి లేని ప్రజలకు బియ్యం ఉచితంగాను, అప్పుగాను కూడా యివ్వవలసిన సందర్భాలుంటాయి. కొంతమంది భూస్వాములు మొండితనంగా తమ నిల్వలను దాచిపెడ్తారు. అటువంటి సందర్భాలలో ఆ నిల్వలను బయటపెట్టాలి. ఆవిధంగా బయటపెట్టినవిలవలను కిలో రు. 1.5 అమ్మింపాలి. ప్రజలకుఅమ్మించేందుకై భూస్వాముల వద్దగల నిలవలను స్వాధీనం చేసుకోటానికి ప్రభుత్వం ముందుకువస్తే, కమ్యూనిస్టు పార్టీ నిస్సందేహంగా సహకరిస్తుంది"

### కీలకమైన కర్తవ్యం

అదే విధంగా కరువు ప్రాంతాల్లో చాకిరీపోలు పెట్టింపటానికి గ్రామాల వారిగా నిర్దిష్ట కార్యక్రమాన్ని తీసుకొని పని చేయాలి. రిలీఫు పెట్టిందాకా. పెట్టినకోట్లమంది బియ్యం,సక్రమంగా అప్పించటానికి కృషి సాగాలి.

ఈ ఉద్యమాన్ని వెంటనే గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని, జాతీయ సమితి యిలా నొక్కిచెప్పింది.

"కొత్త ధాన్యము మార్కెట్‌లోకి వచ్చేవరకు, రాబోయే కాలంలో యిది కీలకమైనకర్తవ్యంగా వుంటుంది. రాష్ట్ర సమితులు ఈ వుద్యమాన్ని సమీక్షించి, వచ్చే రెండునెలలూ నడపటానికి కార్యక్రమాన్ని తయారు చేయాలి."

కాన జిల్లా, తాలూకా సమితులు, శాఖలు వెంటనే కదలి జాతీయ సమితి, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను అమలుజరుపుటకు నిర్దిష్ట కార్యక్రమంతో కృషి చేయాలి. వెంటనే గ్రామంలో వ్యవసాయ కార్మిక పేటలలో సమావేశాలు జరపాలి. రైతుల సమావేశాలు జరుపాలి. ఇంతవరకు, పార్టీ, ప్రజా సంఘాలు యీ వుద్యమంలో సాధించిన విజయాలు, అనుభవాలు వివరించాలి. వారిని కార్యక్రమంలోకి తీసుకరావాలి.

ఇదే సందర్భములో వివిధ స్థాయిలలో ప్రజాసంఘాల సమావేశాలు జరుపుట, వారిని వారి సంఘాలలో సభ్యులుగా చేర్పించటానికి పార్టీ సభ్యులు పూనుకోవాలి. వ్యవసాయ కార్మికపేటలలో సంఘ సమావేశాలు జరిపి వారి సంఘ ప్రాముఖ్యతను వారుగుర్తించే టట్లు చేయాలి.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం విజయవాడ సమావేశంలో నిర్దిష్ట కార్యక్రమాన్ని తీసుకున్నది. అన్ని జిల్లాలలో సంఘ విస్తృత సమావేశాలు జరిపి కార్యక్రమాన్ని విస్తరించవలయాని నిర్ణయించబడినది. ఇప్పటికే మెదక్, వరంగల్, గోదావరి కృష్ణా, నెల్లూరు, కడప జిల్లాల కార్యవర్గ విస్తృత సమావేశాలు జరిగాయి. ఇతరజిల్లాల్లోను సమావేశాలు జరుపుటకు కార్యక్రమం తీసుకున్నారు. తాలూకా ముఖ్యంగా గ్రామస్థాయిలో సమీకరణజరుపుటకు కృషి జరుగుచున్నది. పార్టీ సభ్యులు, నాయకులు అంతాగట్టిగాపూనుకొనివచ్చే స్థితే యీ కార్యక్రమం జయప్రదమవుతుంది. జాతీయసమితి కార్యక్రమాన్ని అమలు పరచగలం.

మన కార్యకర్తల చొరవ, పట్టుదల వలన చాలా గ్రామాలలో యీ వుద్యమాన్ని చేపట్టారు. విజయాలు సాధించారు కూడా. ఈ అనుభవాలతో మనం ముందుకు సాగాలి.

ఎన్ని గ్రామాలలో ధాన్యం అమ్మింపగలం, ఎన్ని గ్రామాలలో చాకిరీపోలు పెట్టింపగలం, ఎన్ని గ్రామాలలో అప్పులు యిప్పించగలం, మొత్తముమీద ఏమి సాధింపగలం అనేది అయావరిస్థితులపై మన వుద్యమంపై ఆధారపడివుంటుంది.

అయితే వీటన్నిటికి కీలకమైనది మనం ఎన్ని గ్రామాలకు వెళ్ళి యీ కార్యక్రమాన్ని చేపట్టామనేది.

—జాతీయ సమితి, రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను అమలు జరుపండి.

— దొంగ నిల్వలను వెలికిలాగే వుద్యమాన్ని కొనసాగింపండి.

— కత్తి నిరోధక ఉద్యమాన్ని నిర్మింపండి.

—27 శేదిన మెరాయింపు జయప్రదం చేయండి

— గ్రామీణ ప్రాంతాలలో ఉద్యమాన్ని నిర్మింపండి.

గుజ్జుల యల్లమందారెడ్డి
[ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి]

# చూస్తారేం...! ఘెరావ్ చెయ్యండి!!

—ఏటుకూరి ప్రసాద్

చూస్తారేం ! నట్టనట్ట
ప్రజలు పస్తులుంటుంటే
చూస్తారేం ! అధికారులు
ప్రజలను పీడిస్తుంటే
చూస్తారేం! ఏమీదుగనివారిలా నటిస్తారేం
చేవలేని వాక్పుంజే
జావకారి పోతుంటే
సామాన్య జనం దూతలు
రాబోవు యుగం నేరలు
నవ్యమార్గ నిర్దేశలు
భవ్య జగతి నిర్మాతలు
భవితపైన చూపించిన
యువలోకం క్షమింతదురా
దొక్కలెండ గుక్కెడు గం
జికై నూకటిమ్మంటే
మక్కెలిరగ తన్ని మిమ్ము
దొక్కలో తోస్తున్నట్టి
అధికారపు యంత్రాంగం
ఇంకా కొనసాగాలా ! !

బడిరాండుల కింకా జ్ఞా
నాన్ని బోధ చెయ్యాలా ! !
చూస్తారేం ! నడి కొన్నున
చిచ్చును రగిలించండి
అవినీతికి ఆలయాల
పునాదుల కదల్చండి
అక్రత జన పక్షపాత
విలయార్ పెకలించండి
ఉడుకు రక్త ముప్పొంగే
ఉక్కు పిడికి లెత్తండి
కడలిలాగ కదుల్చెత్తి
ప్రభుతను దుట్టెయ్యండి
అధికారుల అగడాల
ఆపారిక రండర్లో !
ప్రజా వంచకు లందర
బోనులో నింపెట్టెండో ! !
ప్రజా దనం కొల్లగొట్టు
ప్రభుతను నడనెట్టండో ! ! !
ప్రభుత్వ భవనాలన్నీ
"ఘెరావ్" చెయ్య కదలండో ! ! !

## గాలిలో నడిచే రైలు

75 వ వార్షికోత్సవం జరుపుకున్న వుప్పర్తల్ (పశ్చిమ జర్మనీ)సస్పెన్షన్ రైలు, గాలిలో వరయించే ఈ రైలు 1901 నుంచి నేటి వరకూ 100 కోట్ల ప్రయాణీకుల్ని చేరవేసి, మొత్తం 15.5 కోట్ల మైళ్ళ దూరం ప్రయాణం చేసింది. అంటే, 800 ఉంద్ర యాత్రలకు సమానమైన దూరాన్ని కొలిచిందన్నమాట!

# జీవితమూ - మృత్యువూ

మూలం : ఎవ్‌గెనీ ఎవ్‌తుషెంకో
తెలుగు : శ్రీ కాంత్

జీవితమూ-మృత్యువూ-
యువతీ-వృద్ధాంగన లాంటివి
జీవితం నిరాడంబరం, విష్కాపట్యం
మృత్యువు హృదిలో అనుమాన శరఘాతం
"జీవితం-నవనవోన్మేష యువలోకానికి
వహజమైన రసభావ తాద్యజనితోన్మాదం"
అని ముసలి మృత్యువు భావం !
మరి మృత్యువో అది నిరామయం,
నిర్దాక్షిణ్యం, క్రూరం,
జ్వాలీ, వృద్ధాప్యం, అకలి,
తూటాలు, బాకులు, త్రాడు,
బాణాలు, విద్యుత్‌తీగెలు,
నల్లమందు ద్రావకం, సైనైడు విషం,
గాలిమర్చులు, కారుతత్రాలు, సుడిగుండాలు,
సొరచేపలు, విగిరెట్లు, మత్తుమందు,
ఇవీ మృత్యువు ఉపయోగించే
రాక్షస మారణాయుధాలు :
ప్రవేశిస్తుంది మృత్యువు నీ హృదిని
అనవిందలనే వాడినూదులతో తూట్లుపొడుస్తూ
ఉరికాడుతూ దురదృష్టంతో
నీ తుత్తుత్తుకలుబుముతూ,
అకారణంగానే మృత్యువు నీపై
ప్రయోగిస్తుందిమారణాయుధసంపత్తినంతా!
లేదా !
హరిస్తుంది నీ చైతన్యాన్ని,
నీవు చైతన్య రహితుడి వౌతావు !
ముసలి మృత్యువుకు ఉపకరించే సాధనాలేవి?
పరికితనం, నిర్వీర్యత, "హేయమైన
ఆత్మవంచన
ముసలి మృత్యువును మోసగించడం
కాబోదు నీగ్గమాలిన తనం !
మృత్యువు-తల ఒగ్గదు దేని మ్రోల !
కానీ, ఏ విషయంలోనూ యువతిని
మోసగించడం
కాబోదు గౌరవప్రదం !
జీవిస్తూనే మరణించ నారంభించకు,
ఉపకరించకు ముసలి మృత్యువు హస్తలకు.
మృత్యువు విద్వేషపూరితమైన మంచురాణి
చలి దాని కౌంధర కౌగిలి
ఉపదరించు జీవిత విజయానికి !
జీవితం లేడికూన లాంటిది
మృత్యు దంష్ట్రలను దాని బంగారు
జీవానికి దూరంగా నెట్టు ! !

# కడసారి చూపు కరువై....

అంతటా
కప్పేసిన అందకారం
ఆకాశ వృక్షం మీద
ఎక్కడిలో కత్తివేటు,
చుట్టూ సైన్‌గన్‌లు
నోళ్ళు తెరచిన బాంబర్లు !
ఏకమైన మనుషుల మధ్య బీగ
ఉత్రోషాల కరకు కత్తుల కొడ
జీవిత భాగస్వామి సాన్నిధ్యం
కోల్పోయిన నా జీవితం...
అంతరంగంలో ఆశ
పెరిపోన్ ధ్యాన
తీవలేన ప్రాణంతో
ఆయన కోసం గాలివు
శూన్యం - అంతా శూన్యం
ఖంగలో వార్త
గాయంతో 'అలెండీ'
నిర్భంధాల మధ్య
కసాయి సైనిక మూకల మధ్య
నిస్సహాయంగా వున్నారని !
ద్రవించిన హృదయంతో
పరుగెత్తాను
వాళ్ళు
వచ్చి నెత్తురు త్రాగే వాళ్ళు
అనురాగం తెలియనివాళ్ళు
అలెండీ అర్ధ భాగాన్నాశ
అనుమతించని వాళ్ళు !
మరో మూల మంచి
ప్రగాఢ సంకాపం అంటూ
ఓ బులెట్ గుండె దొలిచింది
అంతిమ శ్వాస విడిచాడు 'సాల్వాడార్
అలెండీ !'
చలనం లేని నా శరీరం
ఆయన్ని చూడాలని తన్మధ్యయం
కాళాలని స్పర్శేంద్రియం
చేతనా చేతనాల మధ్య
నలుగుతున్న నా హృదయం !
మళ్ళీ నొక్కి అడిగాను
అలెండీని క్షణంపాటు చూస్తానని
కసాయి వాళ్ళు
శవాన్ని పైకం కొరుక్కు-
తినే నరరూప రక్కసులు !
తెల్లబట్ట కప్పిన ఆ
శేషో మూర్తి...
కడసారి చూపు కరువైన నా అర్తి !
అమెరికా ఐంటులు
అయన్ని పూడ్చిపెట్టేశారు !
[సైనిక తిరుగుబాటులో హత్య గావింపబడ్డ సాల్వాడార్ అలెండి పతీపటి హృదయా వేదన.]

—సర్వజిత్

# చిరంజీవి!

అనారు.
నియంతృత్వ సామ్రాజ్యమే నిర్రవీగింది
"రవిక్రుంగని సామ్రాజ్యం" మాదని !
సామ్రాజ్యమే కృంగిందికాని,
రవిక్రుంగ లేదు ! !
స్వాతంత్ర్య విపంచుల
ఎర్రని రక్తంలో ప్రవహించింది
మరింత ప్రకాశంతో
వెల్గొందారు
వెల్గునిచ్చారు రవి !
నేడు—
న్యాయానికి దూరమైన
నిర్భాగ్యపు శ్రమజీవుల
అడుకొనుటె ఆశయంగ
అరుగరుగుగన ప్రకాశిస్తు
పూరించ్లమ వెల్గునింపు
మార్గదర్శి మాస్యుతైన
మా. భాస్కరుడమరుడు !
దనికవాద మంతరించి
సామ్యవాద మవతరింప
అణగారిన శ్రమజీవులు
పల్వే ప్రతి సమరంలో
వేగుచుక్కయై వెల్గుచు
ముందునడుచు మన ప్రభాత !
నేతృత్వం నిర్వహించు
నెచ్చెలి ! మన ప్రియనేత !
భాస్కరుడు చిరంజీవి !
చిరంజీవి ! ! చిరంజీవి ! ! !

—త్రాపీరాజమ్ము.

# ఒక వీరుడు మరణిస్తే....

—వట్టికొండ భారతి

ఒక గులాబి రాలింది
మకొకటి వికసిస్తుంది
ఒక వీరుడు మరణించాడు
వేన వేలు పుట్టుకొస్తారు
శ్రామికజన మహాప్లవ
ఆగదు ఆపలేవు
సామ్రాజ్యవాద బంటుల
ఆట కట్టిస్తుంది చిలీ
మూకుడు సైనిక పాలన
తుదముట్టిస్తుంది చిలీ
శ్రామికజన రాజ్యాన్ని
పునః ప్రతిష్ఠిస్తుంది చిలీ
ఎర్ర గులాబీలెన్నో
విరబూయిస్తుంది చిలీ.

# మార్క్సిస్టుపార్టీ పత్రిక పిల్లిమొగ్గలు

## పేరుకుసమాధానం-యదార్థాంశాలుపూజ్యం

మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, 'పీపుల్స్ డెమొక్రసీ' సంపాదకుడు బసవపున్నయ్యగారు తన పత్రిక అగస్టు 26 వ తేదీ సంచికలో పై వ్యాసానికి "జవాబు" పేరిట ఒక వ్యాసం రాశారు. భూపేష్‌గుప్తా వ్యాసంలో "తిరస్కారభావం", మనసంతాలో "రెండు నాల్కల రోరణి" కనిపించాయట ఆయనకి! మార్క్సిస్టుపార్టికి గాని, ముఖ్యంగా బసవపున్నయ్యగారికిగాని వ్యాసాలవల్ల పెద్ద గౌరవం ఎన్నడూ లేదన్న విషయం అందరికీ తెలిసినదే.

భూపేష్‌గుప్తా ఎన్నడూ చెప్పని మాటలు మన ఆయన అన్నారని బసవపున్నయ్య ఆరోపించారు. "పాలకపార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాల వెనుక తోకపెండి నారాయణాగా వెళ్ళిపోయే విధానానికి తనపార్టీ ఎన్నడూ దూరంగా జరగలేదని" భూపేష్‌గుప్తా సుదీర్ఘంగా వాదించినట్లు బసవపున్నయ్య ఆరోపించారు.

"పాలక కాంగ్రెస్‌పార్టీకి, ప్రభుత్వానికి వెనకబడి పోవడమే" కమ్యూనిస్టుపార్టీ విధానమని భూపేష్‌గుప్తా ఎక్కడచెప్పారట! విధానానికి మార్క్సిస్టుపార్టీ వదిగట్టుకొని కమ్యూనిస్టుపార్టీ మీద దుష్ప్రచారాన్ని వర్షిస్తోంది, చివలమవుతున్న ఆధార రహితమైన ఆరోపణ యిది. ప్రశ్నించదమైన తమ యీ అభిప్రాన్ని భూపేష్‌గుప్తా కిస్సుడాయన అంటగడుతున్నారు. హస్తలాఘవ మంటే యిలాగుండాలి మరి!

### ఎడతెగని ఆరోపణలు

ఇటువంటి దురుద్దేశపూర్వక ఆరోపణలు, ఆయన "జవాబు"లో కోల్లలు. తన దండిగా చేసిన అభూత ఆరోపణలను వదిలేసి, 'పీపుల్స్ డెమొక్రసీ' సంపాదక మహోదయులు చేసిన కొన్ని సూత్రీకరణలను మాత్రం మనమక్కడ పరిశీలిద్దాం.

"కమ్యూనిస్టుపార్టి వామపక్షాల నుండి కాంగ్రెస్ శిబిరం దిశగావెళ్ళే విధానం నుంచి కొంత దూరంగా జరుగుతోంది" అన్న మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఆరోపణమ మొదట పరిశీలిద్దాం.

మొదటి సంగతి, కమ్యూనిస్టుపార్టీ వామపక్షాల నుండి దూరంగా ఎన్నడూ జరగలేదు. తనది పెద్దపార్టీ అన్న దురహంకారంతో శేరకలేదు. హత్యా నీతత్వకాండలు అవలంబించడం ద్వారా పశ్చిమ బెంగాల్లోను 1967 తర్వాత ఏర్పడిన ఐక్యసంఘటనలను భగ్నం చేసినది మార్క్సిస్టుపార్టీయే.

కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్ శిబిరంలో కలిసిపోయిం దనడం అంతకన్న అబద్ధం. కాంగ్రెసులో చీలిక వచ్చినదరిమిలా కమ్యూనిస్టుపార్టీ వట్టు విడుపుల - ఐక్యతా పోరాటాల - విధానం అవలంబిస్తోంది. సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక వేదికపై కాంగ్రెసులోపలనున్న ప్రగతిశీల విభాగాలతో కూడా కలసి పనిచేయాలన్న విధానాన్ని అవలంబిస్తోంది.

ఈ ఎత్తుగడ వంతామండి కమ్యూనిస్టుపార్టీ దూరంగా జరిగిరమన్న తన వాదాన్ని బలపరచుకొనేందుకుగాను, పార్టీ తీర్మానాలోను, "న్యూ ఏజ్" సంపాదకీయాల్లోనూ నాయకత్వాన్నీ, ప్రభుత్వాన్నీ కాంగ్రెసును విమర్శిస్తున్న పెద్ద పెద్ద భాగాలను బసవపున్నయ్య ఉటంకించారు. అందుకు నంతోషమే గాని, అవి ఆయన పాయింటు నెలబంధపడుతాయి.

కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వమూ కాంగ్రెసులో 1969 లో చీలిక వచ్చిన తదుపరి ప్రదర్శించిన ఊగిసలాటలను, అది చేసుకున్న రాజీలను, అది అవలంబించిన తిరోగమన విధానాలనూ కమ్యూనిస్టుపార్టీ తక్కువ విమర్శించిందా ? లేదే ?

### కాంగ్రెస్ విధానాలపై ఘాటైన విమర్శ

"మన జాతీయార్థిక వ్యవస్థలో గుత్త పెట్టుబడిదారులకింకా గట్టి పట్టు వుంది... 14 బ్యాంకులు జాతీయం చెయ్యబడినప్పటికీ బ్యాంకుల మేనేజ్‌మెంటూ, విధానాలూ యిప్పటికీ గుత్తానుకూల నిరంకుశాధికారుల బిడా వ్యాపారస్తుల తొత్తుల ప్రభావంలోనే వున్నాయి...పాలకపార్టీ ఎన్నిగప్పాలు కొట్టుకుంటున్నా, తీవ్ర వ్యవసాయ సంస్కరణల విషయంలో ప్రగతి నామమాత్రంగా మాత్రమే వుంది. అర్థిక పరిస్థితులను మానినప్పుడు ధరల పెరుగుదల మిక్కిలి అందోళనకర స్థాయిలో వుంది... ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు—నానాటికి పెరుగుతున్న పరోక్ష పన్నులు, లోటు బడ్జెట్టు విధానం, గుత్త పెట్టుబడిదారులకు రాయితీల అర్థిక, ద్రవ్య విధానాలు—పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి...మానవ కల్పితమైన యీ సంక్షోభ పరిష్కారం విషయంలో ప్రభుత్వం తన అసహనీయతను ప్రదర్శిస్తోంది కాని, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే వాటిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి...

నిరుద్యోగం పెరుగుదల, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల - యివన్నీ కూడా ప్రస్తుతం అనుసరింపబడుతున్న పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా వర్యవసానాలే...నాలుగవ ప్రణాళిక చీడెయ్యడం కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది...మన జాతీయార్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదపు దాడి, భారతదేశంలోని బ్రిటిష్ గుత్త పెట్టుబడిదారీ సంస్థలదాడి కూడా మరింత ముమ్మరమయాయి."

ఏ 1978 సెప్టెంబరులోనో తన పాతపంథా నుండి "దూరంగా జరిగాక, కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి చేసిన తీర్మాన భాగం కాదిది. 1971 అక్టోబరు లోనే; కొచ్చిన్ మహాసభలో చేసిన తీర్మానంలోని భాగమిది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ పంథాలోని లోటుపాట్లనూ, దుష్ఫలితాలనూ గురించి యిప్పటిలాగే అప్పుడు కూడా కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది. అయితే, అటువంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడే పక్షపాతం వ్యక్తులు కాంగ్రెసు లోపల, కాంగ్రెసుతోపాటు వున్నారనీ, వారితో కలసి యీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటం మన విధి అన్న విషయాన్ని గుర్తించడానికి పై అంశాలు పార్టీకి పూర్వమూ, ఇప్పుడూ కూడా అడ్డురాలేదు.

భారత కమ్యూనిస్టుపార్టీమీద, 'న్యూఏజ్' పత్రికమీద మార్క్సిస్టుపార్టీ నాయకులు మహా మంటగా వున్నారు. 'న్యూఏజ్' అగస్టు 5వ తేదీ సంచికలో వెలువడిన సంపాదకుడు శ్రీభూపేష్‌గుప్తా వ్యాసమే వారి యీ కోపానికి కారణం. శ్రీభూపేష్‌గుప్తా యీ వ్యాసంలో మార్క్సిస్టుపార్టీ కేంద్రకమిటీజాగ్రత్తలో విరుదం చేసిన "వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలన్నింటికీ విజ్ఞప్తి"పై వరిశీలనాత్మకమైన విశ్లేషణ జరిపారు. ఆ వ్యాసంలో ఆయన, మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ భారత కమ్యూనిస్టుపార్టీపైచేసిన అభాండాలను తూర్పారబట్టి, భారతదేశ పరిస్థితులను అంతనా వెయ్యడంలోను, తన ఎత్తుగడలను రూపొందించుకోవడంలోను మరింత వాస్తవిక దృష్టిని అవలంబించాల్సిందిగా ఆ పార్టీ నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

పార్టీ, విమర్శించడంతో సరిపెట్టకోక, కార్యాచరణకుకూడా పూనుకొంది. అదే తీర్మానం యింకా యిలా పేర్కొంది: "ప్రజా పోరాటాలను, ప్రజాస్వామ్యమను ఉద్యమం చెయ్యడమే కాకుండా, పాలక పార్టీ అయిన కాంగ్రెస్‌లో అభివృద్ధినిరోధక శక్తులు ఒత్తిళ్ళకు, విద్వంసక చర్యలకూ వ్యతిరేకంగా పోరాడటం, ప్రజాస్వామ్య, ప్రగతిశీల భావాలు కలిగిన కాంగ్రెస్ వాదులను, కాంగ్రెసు వెనుకగల ప్రజలను కూడా బరిమీదకు తీసుకు రావాలి." అందుచేత, బసవపున్నయ్యగారు చిత్రించదాలని కోరుకుంటున్నట్లు,పోరాటాలు కమ్యూనిస్టుపార్టీకి కొత్తవేమీకాదు.

### ఒంటెత్తు జ్వరం, వసిరికలు

అయితే, పోరాటాలతోబాటు, కాంగ్రెస్ సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, గుత్తపెట్టుబడిదారీ వ్యతిరేక పైకి వసిరిం చన్నదో, తదనుగుణంగా వ్యవహరించి వన్నదో, కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌తో చేతులు కూడా కలుపుతూండి. ప్రజల ఒత్తిడి కారణంగా మూ, తన ద్వంద్వ స్వభావం కారణంగానూ, కాంగ్రెసుపార్టీ, ఆ పార్టీ ప్రభుత్వమూ అటువంటి పైకిరుదు తీసుకుతీరకాయి. దీన్ని, "ఎదా పెదా వాయిందకడం"గా మార్క్సిస్టుపార్టీ ఒడిసివట్టుకున్నా, వారిని ఒంటెత్తు జ్వరం పట్టుకు పీడిస్తోందికదా అని"యదార్థాలను అయమాయ" గారడీ చెయ్యడం పాధ్యం కాదుగదా !

బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి భారత ప్రభుత్వం చేసిన సహాయం సామ్రాజ్యవాద వ్యతిరేకదర్యకాదా! ఆ రోజుల్లో మార్క్సిస్టు పార్టి "ఇందిరా, యూహ్యా ఏక్‌హై !" అన్న నినాదాన్ని తోడుగా ప్రచారం చేస్తూ వుండిన కారణంగానేమో బహుశా, యీ మహత్తర ఘటనను గురించి మరచిపోయి వుంటారు.

భారత దేశం హానోయ్‌లోని తన ప్రతినిధి వర్గాన్ని రాయబారస్థాయికి పెంచి, వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్‌తో మరింత సన్నిహిత సంబంధాలను పెంచుకున్నప్పుడు అమెరికా పాలకులు పన్న నూరిన సంగతి మార్క్సిస్టు నాయకులకు గుర్తులేదా ! ఆఫ్రికన్ దేశాల విముక్తి ఉద్యమాలన్నింటికీ కూడా భారతదేశం చేసిన అసందిగ్ధమైన సహాయం సామ్రాజ్యవాది వ్యతిరేక చర్య కాదా !

బ్యాంకులను, బొగ్గు గనులను, కాపర్ కార్పొరేషనును జాతీయం చెయ్యడాన్ని, ఇన్సూరెన్స్ సంస్థ యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకోవడం, గోధుమ లోను వ్యాపారం స్వాధీనం (యీవిధంగా కార్యక్రమాన్ని రిందమకొండి) మార్క్సిస్టుపార్టీ నాయకులు గుర్తుపెట్టుబడిదారీ అనుకూల చర్యలే అనుకుంటున్నారా ? రాజభరణాలు, సంస్థానాధీశ్వరుల ప్రత్యేక హక్కులు రద్దు చెయ్యబడలేదా ? కాంగ్రెస్‌లో చీలిక వచ్చిన తర్వాత,కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన అయినప్పటికీ, అంతకు ముందుకన్న తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలనుచేపట్టలేదా?

కమ్యూనిస్టుపార్టీకి అభూత కల్పనల్లో గాని, అద్భుత వ్యక్తుల్లోగాని విశ్వాసంలేదు. అయితే, కాంగ్రెస్‌లో చీలికవచ్చిన తదుపరి, ఇందిరాగాంధీ ప్రభుత్వం, సామ్రాజ్యవాదాన్నీ, గుత్తపెట్టుబడిని, రాజాలను, భూస్వాములను దెబ్బతీసే కొన్ని చర్యలను కాదు. ఈ క్రింది కొట్టిన్ పార్టీ మహాసభ తీర్మాన భాగాన్ని చూస్తే ఆ విషయం స్పష్టపడుతోంది.

### ఐక్యపోరాటాలకు సిద్ధం ఒంటెత్తు విధానాలకాదు!

"ఉమ్మడి ప్రజా, రాజకీయ సమస్యలపై పార్లమెంటులోను, బయటా, శాసన సభల్లోను, మా పార్టీ, మార్క్సిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలతో సంయుక్త కార్యాచరణకోసం కాయకష్టులా కృషి చేస్తుంది. అయితే, వారి నుంచి మూడుపాళ్లు కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయ సంపుటన నిరాదాన్ని మా పార్టీ తిరస్కరిస్తుంది."

"మార్క్సిస్టుపార్టీతో కలసి ఉమ్మడి పోరాటాన్న అంశంపై మా పార్టీ పైకిరి యీ నాటికీ అదే. అక్రమ విద్యాదారులకు, అధికలాభార్జనపరులకు వ్యతిరేకంగా, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, నిరుద్యోగానికి వ్యతిరేకంగా, రిట్రెంచ్‌మెంటుకు వ్యతిరేకంగా, జీవన వ్యయ ప్రమాణం తగ్గించడానికి అనుకూలంగా, ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలపైనా, ఐక్యకార్యాచరణకు

# ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ: సోవియట్ యూనియన్

(కొన్ని కుశంకలు, కుతర్కాలు)

ఇటీవల దాకా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అల్మా-అటాలో ప్రసంగిస్తూ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి యల్. ఐ. బ్రెజ్నేవ్, ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ అవశ్యకతను మరోసారి అందరి దృష్టికి తెచ్చారు. సోవియట్ నాయకులు యీ సమస్యను పదే పదే ప్రస్తావించటం, మన దేశ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, దాన్ని మలచే బాధ్యత తమ భుజస్కంధాలపైనే వుందనీ చెప్పుకునే కొన్ని పత్రికలకు కంటగింపుగా వుంది. సోవియట్ యూనియన్ ప్రతిపాదన ఆసియాలోని నేటి పరిస్థితికి అనుగుణంగాలేదని, ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ ప్రయోజన శూన్యమని తేగనాయటానే యీ పత్రికలు యీవిషయంలో సోవియట్ యూనియన్‌కు పెత్తందారీ అధికారాన్ని ఆపాదిస్తున్నవి.

ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థ దేని కోసం? ఆసియా ఖండంలో నేడున్న పరిస్థితులకు అది అనుగుణమైనదా? ఈ ప్రతిపాదనను విమర్శించేవారి వాదన లేమిటి? బాలిని ఆమోదిస్తే కలిగే ఫలితా లేమిటి? ఆసక్తిగల దేశాలు సంబంధాలను, వియత్నాం జాతీయవిముక్తి పోరాటానికి అది చేస్తున్న నిస్వార్థ సహాయాన్ని, ఆసియాలో ప్రాథమ మండలాన్ని సృష్టించు కునేందుకోసంచేస్తున్న ప్రయత్నాలుగా వీరు చిత్రిస్తున్నారు. ఈ వాదన ఎంత నిస్సారమైనదో భారతీయులైన మనకు ప్రత్యక్షానుభవమే. అర్థిక, శాస్త్ర, సాంస్కృతిక రంగాల్లో గత రెండు దశాబ్దాలలో భారత - సోవియట్ సహకారంవల్ల మన దేశానికి కలిగిన మేలును వచ్చి సోవియట్ వ్యతిరేకులు నైతం కాదనలేక పోతున్నారు. భారత ఉపఖండంలో శాంతి, సుస్థిరతల సాధనకోసం సోవియట్ యూనియన్ చేసిన కృషి జగద్విదితం. కాశ్మీర్ సమస్య విషయంలో సోవియట్ యూనియన్ వైఖరి; తాష్కెంట్‌లో భారత - పాక్ శిఖరాగ్ర సమావేశాన్ని జరిపించటంలో అది నిర్వహించిన పాత్ర, బంగ్లాదేశ్ విముక్తి పోరాటంపట్ల దాని వైఖరి - ఇవన్నీ కూడా ఆసియా ఉపఖండంపట్ల విజాతీయశోషణకూడిన సోవియట్ వైఖరికి ప్రత్యక్ష నిదర్శనాలు. సోవియట్ యూనియన్‌కు ఆసియా ఖండంలో రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మకప్రయోజనాలు లేవా అంటే ఉన్నకుండా వున్నాయి. అయితే అది సామ్రాజ్యవాద రాజ్యాల ప్రయోజనాలకు పూర్తిగా భిన్నమైనవి. అవి ఆసియా దేశాల ప్రజల సామ్రాజ్యవాద వ్యతిరేక, వలస వ్యతిరేక పోరాటానికి సాయపడే ప్రయోజనాలు గ్రామికవర్గ అంతర్జాతీయతా సూత్రంపైన ఆధారపడిన ప్రయోజనాలే తన్న, సంకుచిత జాతీయవాద, పెత్తందారీ ప్రయోజన శాంతమాత్రం కావు.

## ఒకేగాట కట్టజూచే దుష్టబుద్ధి

ఆసియా భద్రతా వ్యవస్థ ప్రతిపాదనను విమర్శించేవారు, దాన్ని, సామ్రాజ్యవాదులు ఆసియాలోనూ, ప్రపంచంలోని యితర భాగాల్లోనూ సృష్టించిన సైనిక కూటాలను ఒకే గాట కట్టజూస్తున్నారు. సైనిక కూటాలను యితర దేశాల భూభాగాల్లో సైనికస్థావరాలను నెలకొల్పటం సోవియట్ యూనియన్ విదేశాలగ విధాన మూల సూత్రాలకే విరుద్ధమన్న సంగతి, ఆ దేశం గత 60 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని శ్రద్ధగా అధ్యయనం చేస్తున్న ప్రతి ఒక్కరికీ తెలుసు. యూరపు సమిష్టి భద్రతా వ్యవస్థ గురించిన ప్రతిపాదన చేసిన సందర్భంలోనే సోవియట్ యూనియన్, ప్రత్యన్న యుద్ధ కాలంలో జరుగు సోషలిస్టు దేశాలతో శతిని అక్కరకు కోసం పీర్పరచుకొన్న వార్సా సంధి వ్యవస్థను ఉత్తర అట్లాంటిక్ కూటమితో బాటుగా రద్దుచేసుకోనేందుకు తన సంసిద్ధతను ప్రకటించిన సంగతి ఈ సందర్భంలో గుర్తు చేసుకోవడం సముచితం. సైనికసంధులవిషయంలోసోవియట్‌విదేశాంగ విధానానికి యిది స్పష్టమైన నిదర్శనం. కాను ప్రతిపాదిస్తున్న ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థకో నైనాతో సహా ఆసియా దేశాలన్నిటికీ స్థానం వుంది తీరుతుందనీ, అది ఏ ఒక్కదేశానికి వ్యతిరేకంగా వుద్దేశించింది కాదనీ సోవియట్‌యూనియన్ అదిలోనే స్పష్టం చేసింది. వాస్తవస్థితి యిలా వుండగా, ఆసియాలో చైనా విస్తరణను ఎదుర్కొనటం తమ లక్ష్యమని బాహాటంగా ప్రకటించుతూ, జాతీయ విముక్తి ఉద్యమాలను అణచివేసే ఉద్దేశంతో ఆసియాలో సామ్రాజ్యవాదులు నృష్టించిన వివిధ సైనిక కూటాలనూ, సోవియట్ యూనియన్ ప్రతిపాదిస్తూవున్న సమిష్టి భద్రతా వ్యవస్థనూ ఒకే గాట కట్టడం యీ విమర్శకుల దుష్ట బుద్ధిని వెల్లడించటం లేదా?

## శ్రీ టి. యల్. నరసింహారావు

యంలో సోవియట్ యూనియన్ వైఖరి; తాష్కెంట్‌లో భారత - పాక్ శిఖరాగ్ర సమావేశాన్ని జరిపించటంలో అది నిర్వహించిన పాత్ర, బంగ్లాదేశ్ విముక్తి పోరాటంపట్ల దాని వైఖరి - ఇవన్నీ కూడా ఆసియా ఉపఖండంపట్ల విజాతీయశోషణకూడిన సోవియట్ వైఖరికి ప్రత్యక్ష నిదర్శనాలు. సోవియట్ యూనియన్‌కు ఆసియా ఖండంలో రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మకప్రయోజనాలు లేవా అంటే ఉన్నకుండా వున్నాయి. అయితే అది సామ్రాజ్యవాద రాజ్యాల ప్రయోజనాలకు పూర్తిగా భిన్నమైనవి. అవి ఆసియా దేశాల ప్రజల సామ్రాజ్యవాద వ్యతిరేక, వలస వ్యతిరేక పోరాటానికి సాయపడే ప్రయోజనాలు గ్రామికవర్గ అంతర్జాతీయతా సూత్రంపైన ఆధారపడిన ప్రయోజనాలే తన్న, సంకుచిత జాతీయవాద, పెత్తందారీ ప్రయోజన శాంతమాత్రం కావు.

## ఒకేగాట కట్టజూచే దుష్టబుద్ధి

ఆసియా భద్రతా వ్యవస్థ ప్రతిపాదనను విమర్శించేవారు, దాన్ని, సామ్రాజ్యవాదులు ఆసియాలోనూ, ప్రపంచంలోని యితర భాగాల్లోనూ సృష్టించిన సైనిక కూటాలను ఒకే గాట కట్టజూస్తున్నారు. సైనిక కూటాలను యితర దేశాల భూభాగాల్లో సైనికస్థావరాలను నెలకొల్పటం సోవియట్ యూనియన్ విదేశాంగ విధాన మూల సూత్రాలకే విరుద్ధమన్న సంగతి, ఆ దేశం గత 60 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని శ్రద్ధగా అధ్యయనం చేస్తున్న ప్రతి ఒక్కరికీ తెలుసు. యూరపు సమిష్టి భద్రతా వ్యవస్థ గురించిన ప్రతిపాదన చేసిన సందర్భంలోనే సోవియట్ యూనియన్, ప్రత్యన్న యుద్ధ కాలంలో జరుగు సోషలిస్టు దేశాలతో శతిని అక్కరకు కోసం పీర్పరచుకొన్న వార్సా సంధి వ్యవస్థను ఉత్తర అట్లాంటిక్ కూటమితో బాటుగా రద్దుచేసుకోనేందుకు తన సంసిద్ధతను ప్రకటించిన సంగతి ఈ సందర్భంలో గుర్తు చేసుకోవడం సముచితం. సైనికసంధులవిషయంలోసోవియట్‌విదేశాంగ విధానానికి యిది స్పష్టమైన నిదర్శనం. కాను ప్రతిపాదిస్తున్న ఆసియా సమిష్టి భద్రతా వ్యవస్థకో నైనాతో సహా ఆసియా దేశాలన్నిటికీ స్థానం వుంది తీరుతుందనీ, అది ఏ ఒక్కదేశానికి వ్యతిరేకంగా వుద్దేశించింది కాదనీ సోవియట్‌యూనియన్ అదిలోనే స్పష్టం చేసింది. వాస్తవస్థితి యిలా వుండగా, ఆసియాలో చైనా విస్తరణను ఎదుర్కొనటం తమ లక్ష్యమని బాహాటంగా ప్రకటించుతూ, జాతీయ విముక్తి ఉద్యమాలను అణచివేసే ఉద్దేశంతో ఆసియాలో సామ్రాజ్యవాదులు నృష్టించిన వివిధ సైనిక కూటాలనూ, సోవియట్ యూనియన్ ప్రతిపాదిస్తూవున్న సమిష్టి భద్రతా వ్యవస్థనూ ఒకే గాట కట్టడం యీ విమర్శకుల దుష్ట బుద్ధిని వెల్లడించటం లేదా?

## వైద్య సమాచారం

# మనిషికి వృద్ధాప్యం ఎప్పుడు వస్తుంది?

వృద్ధాప్యం ఎప్పుడు ప్రారంభమవుతుంది? జట్టు నెర్లబడటం ప్రారంభమయినా, కళ్ళచుట్టూ ముడతలు పడుతున్నా వృద్ధాప్యం వచ్చినట్టు లెక్కకాదు. వృద్ధాప్య లక్షణాలు ఇంకా ఎంతో ముందుగానే ప్రారంభమవుతాయి. వృద్ధాప్యం గర్భస్థ దశనుంచే ప్రారంభ మవుతుందని కొంతమంది శాస్త్రజ్ఞులు భావిస్తే, మరికొంతమంది, శరీరంలో పెరుగుదల ముగియగానే, అంటే 30.35 వ ఏట ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. వృద్ధాప్య లక్షణాలపైన కారణాలపైన 200 సిద్ధాంతాలు ప్రతిపాదింపబడ్డాయి. జీవకణాలు తమ బాధ్యతలు నిర్వహించడంలో వృద్ధాప్యానికి, మరణానికి కారణమని కొంతమంది పరిశోధకులు వివరిస్తున్నారు. జీవకణాలు తప్పులు చేస్తున్నప్పుడు ఈ తప్పులు సరిదిద్దడానికి ఏర్పడిన ప్రత్యేకమైన ఏర్పాటు వుంటే వృద్ధాప్యం ఎప్పటికీగాని రాదు. కాని ఇటువంటి అజమాయిషీ ఏమీ లేకపోతే వృద్ధాప్య లక్షణాలు రావడం ప్రారంభమవుతాయి.

వృద్ధాప్యం, మృత్యువు ఒక నిర్దిష్ట కార్యక్రమంలో, మనిషి పుట్టడానికిముందేతీర్చలా ఈ ఏర్పాట్లు జరుగుతాయని మరికొంతమంది పరిశోధకులు భావిస్తున్నారు. కాని ఈ రెండు సిద్ధాంతాలూ సరైనవని కాకపోవచ్చు.

ఇది ఇలావుంచి, మనిషి జీవన విధానం పైనకూడా "వయోలక్షణాలు" ఆధారపడి వుంటాయి అని వృద్ధాప్యశాస్త్రనిపుణులు తెలియజేస్తున్నారు. శరీరానికి తగినంత వ్యాయామం లేకపోతే సంభవించే పరిణామాలు మనకు తెలుసు. బాహాటాను ఎక్కువగా ఉపయోగించడం, శరీర వ్యాయామం చేయక పోవడం, ఇవన్నీ గుండె జబ్బులకు, రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులకు దారితీస్తాయి. మంచి ఆహారంవల్ల మక్కువ వున్నవారిలో వస్త్రటికాళ్ళు, లావుపాళ్ళకన్న దీర్ఘకాలం బతుకుతారని, వ్యాధులు ఎక్కువ రావని పరిశోధనలో వెల్లడైంది.

అధునిక మానవునికి చేయవలసిన పని ఏమీ వుండదు. వున్నచోట కూర్చుని ఒక బటన్ నొక్కి యంత్రాంచేత అన్ని పనులూ చేయించగలం. దీనికి రవంతకూడా శ్రమ అవసరం లేదు. సంవత్సరాలు గడుస్తున్నా శారీరక శ్రమలో మార్పు వుండదు. కాని తిండి అలవాట్లలో మాత్రం మార్పు ఏమీ వుండదు. యువకులూ వున్నప్పుడు ఎలావుండేవో ఇప్పుడూ అలాగే వుంటున్నాయి.

వృద్ధులు అన్నీ తినొచ్చు, కానికొన్నిటికే పరిమితంచేస్తే బాగుంటుంది. ఉదాహరణకు పంచదార వుంది. అది ఎక్కువగా వాడితే వ్యాధులువస్తాయి. మంచిపుష్టికరమైన ఆహారం తీసుకోవాలి. మీగడ ఎక్కువగా లేని పెరుగు వాడడం చాలా మంచిది. పాలకు సంబంధించిన పదార్థాలపై ఎక్కువ మొగ్గు చూపడం మంచిది. రొట్టె, కాకరకాయలు, రేగినండ్లు, కాయగూరలు, పండ్లు, తేనె వృద్ధులకు చాలా మంచిది. అతిగా భోజనం చేస్తే బాపెక్కుతారు. ఇది అకాల మృత్యువుకు దారితీస్తుంది.

—శ్రీధర్

## అగ్నిపర్వతపు బూడిదతో సిమెంటు

అగ్నిపర్వతం పేలి మండిపోయిన తరువాత ఏర్పడే బూడిదతో మేలురకం సిమెంటును, కాంక్రీటును తయారు చేయవచ్చునని జార్జియన్ రిసర్చ్ పరిశోధక సంస్థకు చెందిన నిపుణులు తెలుసుకున్నారు. ఆ బూడిదను తెచ్చి ఒక ప్రత్యేక కొలిమిలో వేసి నున్నంగా మార్చితే అందుకు కావలసిన లక్షణాలు దానికి వస్తాయి. ఇలా బట్టీలో వేసి కాల్చినట్టయితే ఆ బూడిదయొక్క రసాయనిక కూర్పులో మార్పువచ్చి అమూలను పర్యవసించగల శక్తి దానికి అబ్బుతుంది. జార్జియా రిపబ్లిక్కులో అలాంటి అగ్ని పర్వత బూడిద దొరికినంత దొరుకుతుంది. కొన్నిచోట్ల అది 20, 25 మీటర్ల మందాన పోగుపడివుంది. దేశం ఇతర ప్రాంతాలలో కూడా ఇలాంటి నిక్షేపాలున్నాయి.

# శ్రుతులు అపశ్రుతులు

శనివారం నుండి శుక్రవారం వరకు

రేడియో కార్యక్రమాలపై సమీక్ష

"సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠాలకు ఏది అవసరమో అది రాయటం నవలాకారుడి కర్తవ్యం. అంశేతన్న ప్రవరించే పత్రికలనో తీస్తున్న సినిమాల్నో చూసి వాటికి తగ్గట్టు రాయడం దురదృష్టకరం" అని గురువారం రసమంజరిలో పెద్ది కొట్ల సుబ్బరాయ్య సూటిగా చెప్పగలిగాడు.

నవలా విశాసం - పత్రికలు-సినిమాలు అన్న అరశంమీద విజయవాడ శేంద్రం ప్రసారంచేసిన ఈ గోష్ఠిలో మొత్తంమీద వాస్తవాలను దృష్టిలో పెట్టుకొనే తర్కం సాగింది.

సినిమాలు వ్యాపార సరళిలో సాగుతున్నాయితన్న సాహిత్య స్థాయితో సమంగా పెరగడంలేదని చర్చలో ప్రస్తుటం జేసేడు. కాని ధారావాహికంగా ఒక తరహా నవలను ప్రచురించడం ద్వారా వారంవారం ఉత్కంఠను రేకెత్తిస్తూ పాఠకులలో బేడ్‌పేస్ట్‌ను సృష్టించి దాన్తో వ్యాపారం చేస్తున్న బూర్జువా పత్రికలను ఎండుచల్లో స్పష్టంగా ఖండించలేక పోయారనిపించింది.

తెలుగు నవల విశాసానికి ఈ పత్రికలు కూడా కొద్దిమేరకు దోహదం చేసినమాట వాస్తవమేగాని అంతకన్నా ద్రోహమే ఎక్కువ చేశాయేమోనని పిస్తుంది.

ఆ ధారావాహిక నవలలు రాసేవారికి ఎంతకాదన్నదానిందో సమన్వయంనుండి పాఠకుల దృష్టిని ప్రక్కకు మళ్ళించేందుకు వాటిని ప్రచురించి ప్రోత్సహిస్తున్న బూర్జువా పత్రికలుకూడా అంతకన్నా హెచ్చు బాధ్యతను వహించకతప్పదు.

చర్చలో మొత్తంమీద చాలా విషయాలను రేఖాప్రాయంగానైనా తీసుకున్నారు. శ్రీమతి సి. సత్యవతి ప్రధానంగాను, నండూరి రామ్మోహనరావు కొంతవరకు చర్చను లైవ్‌లీగా నడిపించగా సీట్‌గా నిర్వహించిన ఉషశ్రీని అభినందించక తప్పదు. వాదన కోసం కాకోలు మరో పక్షంవహించిన హరికిషన్ నిలదొక్కుకోలేక పోయారనిపించింది.

ఆరవాత అదేకార్యక్రమంలో మళ్ళున్న శతావధాని 'గంగా కావేరీ' జగడం పద్యాలెలావున్నా కదవడం హాయిగా వుంది.

* * *

విజయవాడ నుండి పోసువాదం రాత్రి ప్రసారమైన మరో చర్చ "సామాన్యుణ్ణి నడిపించేది గద్యమా పద్యమా" అన్నది శ్రోతల్ని ఆవహేళన చేయడానికా అన్నట్టుంది.

ఇందులో పాల్గొన్నవారు కొందరు తాము ఒక్క క్షణం ముందు చెప్పిన మాటికి పూర్తి విరుద్ధమైన అభిప్రాయాన్ని సందర్భణమే చెప్పడంగా సాగింది చర్చ.

చర్చ ప్రారంభించిన అతి కొద్దిచేతట్లోనే సాహిత్య విషయకంగా శక్తివంతమైన ప్రభావాన్ని కలగచేసే గుణం కలది గద్యమైనా పద్యమైనా సరే అది ప్రభావితం చేస్తుంది అన్న రాజీ కొచ్చేశారు.

చర్చను కాస్త కొనసాగించడంకోసం వారిలో ఒకరుగా ఉషశ్రీ తంటాలు పడాల్సి వచ్చింది.

ఇక "మామ్యక గలవాడు" సామాన్యులు అంటూ క్రిస్టాలాలు వ్యుత్పత్తులు తీయ నారంభించారు రాంపా.

పద్యమంటే అందులోకి జానపద జాజ్యయం కూడా చేరుతుందా లేదా అన్నది మరో శంక ఇయ్యబోతేరింది.

ఇక రాంపా జానపద పద్యాల్లో శతాబ్దాన్ని బోరించేవాటిని ఉటంకింపడం ప్రారంభించాడు.

సామాన్యుడికి పద్యం అర్థంకాదని నవల శత వంటి పదనమే అర్థమౌతుందని చెప్పుకచ్చిన ఎమ్వీఎల్ మళ్ళీ వదన పద్యం పనికిరాదన్నారు. నిర్వహిస్తున్న శంకర మంచి సత్యం కూడా వదనమే ఎక్కువ ప్రభావితం చేస్తున్నదన్నారు.

ఇక పద్యాలే ప్రజల్ని కదిలిస్తాయి అని ఘంటాపథంగా చెప్పిన రాంపా "నవీన అభ్యుదయ చాందసులు భావ వ్యాం జనం క్లిష్టార్థాల కోసం కావ్యాశ్రయ పడుతున్నారని" అర్థరహితమైన వెకిలి విసురు విసిరారు. పద్యాలు మాత్రాచ్ఛందం అయితే మాత్రం ప్రజలకు చేరువేనని మళ్ళీ ఎమ్వీయల్ వివరించుకొన్నారు. అయ్యా ఆ విధంగా క్రిందామీదా పడి అందరికీ తెలిసిన విషయాన్నే "పట్టు జీవ నాడి అంటే గద్యంపద్యం రెండూ సామాన్యుణ్ణి నడిపిస్తాయి". అనేశాకికవచ్చేశారు.

చర్చలో పాల్గొన్న పెద్దల సామర్థ్యాన్ని శంకించడం కాదుగాని ఈ చర్చ వల్ల శ్రోతలు తెల్సుకో గల్గినది ఏమీ దొరకలేదు. అసలు పద్యంగాని గద్యంగాని అది రీతి (ప్రాసం) మాత్రమే. అసలు సామాన్యుణ్ణి ప్రభావితంచెయ్యగలవన్న సువుని [కంటెంట్] సామాన్యుడికి సన్నిహితంగా ఉంటే రీతిలో సాహిత్య కారులాల్లో అందించడంసాహిత్యకారుడి బాధ్యత. ఆ విషయమే చర్చలో పాల్గొన్న వారెవరికీ పట్టలేదు. చర్చకు కేటాయించిన సమయం చాలా మిగిలిపోగా కొన్నినిముషాలపాటు విరామ సంగీతం వినిపించాల్సిన గతివట్టింది.

* * *

ఈవారం ప్రసారమైన నాటికల్లో చేకుమళ్ళ రామచంద్రరావుగారు 30 ఏళ్ళక్రితం వ్రాసిన నవలను ఆధారంగా చేసుకుని వ్రాసిన నాటకం నాలుగు భాగాలుగా విజయవాడ మహిళా కార్యక్రమంలో వినిపించింది. ఈ వారం ముగిసింది, అసమన్య అభదర్శం ఈనాడు అంత ప్రధానమైంది. తీవ్రమైంది కాకపోవడంవల్ల ఈ రచన ప్రాధాన్యత శైలియక పోవడంవల్ల ఇది శ్రోతలకు పట్టడం కష్టమే. వీరేశలింగం పంతులుగారి అడుగుజాడల్లో 'విధవా విజాహం' ఉద్యమాన్ని అలంబనంగా చేకుమళ్ళ వారు వ్రాసిన యీ నవల 30 సంవత్సరాల క్రితం గొప్ప సంచలనం కల్గించింది. ఆ విషయం ఎక్కడా చెప్పకపోవడం ఆయనకూ ఆ రచనకూ దాదాపుమైన అన్యాయం.

* * *

ఐదవవారం రాత్రి హైద్రాబాదు నుండి ప్రసారం చేసిన దీపికల అనువాద నాటకం హిందూముస్లిం సామరస్యంగురించినమాటలు కల్పించే అవరోధాలపై యువతరం తిరుగుబాటును గురించి కొండ కృత్రిమమే అయినా సరదాగా చిత్రించింది. అయితే విజయవాడ శేంద్రంనుండే ఈ నాటకం సగందాకా రిలే ఎంత హుషారుగా జరిగిందో బహుశా రేడియో బాధ్యులు వినితుండక పోవచ్చును. రిలే చేసే తవుడు సాంకేతిక బాధ్యులు తగిన శ్రద్ధ తీసుకుని శ్రోతల్ని, వారి శ్రవణాల్ని రక్షించాలని వినతి.

--సువీను

# ప్రేంచంద్ సాహిత్య దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 19

హైదరాబాదు అభ్యుదయ రచయితల సంఘం, శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వారు సంయుక్తంగా శ్రీ కృష్ణదేవరాయయాంధ్ర గ్రంథాలయంలో "ప్రేంచంద్ సాహిత్య దినోత్సవాన్ని" ఈ నెల 10 న మనంగా జరిపారు.

పూర్వపు అభ్యుదయ రచయితల సంఘాధ్యక్షులు, దేశవిదేశాల్లో మిక్కిలి ప్రాముఖ్యం పొందిన అభ్యుదయ వాస్తవికత రచయిత, యావజ్జీవితాన్ని రచనా వ్యాసంగానికే అంకితం చేసిన మహా మనిషి అయిన ప్రేంచంద్ రచనలను గూర్చి వక్తలు సభలో ఉపన్యసించారు.

అ. ర. సం. ప్రధాన కార్యదర్శి శ్రీయుతూరి ప్రసాద్ సభకు స్వాగతం పలుకుతూ "అ. ర. సం. తలపెట్టిన ఈ నిర్మాణాత్మక సాహిత్య దినోత్సవాలు గురజాడ, కందుకూరి, మాడపాటి, వట్టికోట, గోర్కీ సాహిత్యాలపై యిప్పటికే సమావేశాలు జంట నగరాల వివిధ ప్రాంతాల్లో నిర్వహించామని ఈ కార్యక్రమంలో భాగంగానే ఈనాటి ప్రేంచంద్ సాహిత్యోత్సవాన్ని శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వారితో సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు.

సభకు అధ్యక్షత వహించిన అ. ర. సం. అధ్యక్షులు శ్రీ దాశరథి రంగాచార్య మల్లాయతూ ప్రేంచంద్ సాహిత్యంలోని నవ్యత్వాన్ని, అనేక భాషల్లో ప్రేంచంద్ సాహిత్యానికున్న స్థానాన్ని వివరిస్తూ, ప్రధాన వక్తగా సమావేశంలో పాల్గొన్న శ్రీ భీమ్‌సేన్ నిర్మల్‌ను సభికులకువరిచయంచేశారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న డా. భీమ్‌సేన్ నిర్మల్ 'ప్రేంచంద్' నవలాసాహిత్యంపైనా, కథానికా సాహిత్యంపైనా, ఆయన జీవిత విధానంలోని నిరాడంబరత గురించి, జీవితమంతా సాహిత్యానికి అంకిత మవడాన్ని గూర్చి సమగ్రంగా వివరించారు.

యువ అభ్యుదయ రచయిత శ్రీ సత్యం, ప్రేంచంద్, నవల గోదాన్‌పై ఒకతక్కువ వ్యాసాన్ని చిన్నిందాసు. శ్రీ సుదర్శన్, 'కవన్' కథాదూపాన్ని రేపా మాత్రంగా పొందుపరచిన తమగేయం చిన్నిందారు.

అరసం కార్యదర్శి శ్రీ కాచిసేని రామారావు వందన సమర్పణతో 'ప్రేంచంద్' సాహిత్యోత్సవంవిజయవంతంగా ముగిసింది.

# సాహిత్య వార్తలు

## జహీర్ మృతిపట్ల సంతాపం

### కృష్ణాజిల్లా అ. ర. సం. చే

విజయవాడ, సెప్టెంబరు 17

ఈ నెల 15 వ తేదీన కృష్ణా జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగిన సాహిత్య సమావేశం ప్రముఖ ఉర్దూరచయిత, అభ్యుదయ సాహిత్యోద్యమ నాయకుడు సజ్జాద్ జహీర్ మృతికి సంతాపం ప్రకటించింది. మాలెంపాటి బాలభాస్కరరావు మృతి పట్లకూడాసంతాపం ప్రకటిస్తూతీర్మానించింది.

సమావేశానికిశ్రీ ఏటుకూరిబలరామమూర్తి అధ్యక్షత వహించారు.

జహీర్ విశిష్టతను గురించి సభలో శ్రీయుతులు టుమ్మల వెంకట్రామయ్య, కంభంపాటి సత్యనారాయణ (ప్రినియర్ ఉమారాణ్, బలరామమూర్తి వివరించారు.

తదుపరి జరిగిన సాహిత్యగోష్ఠికి శ్రీ పెద్ది శెట్ల నుబ్బరామయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రవి, బెంజిమన్, రాజేశ్వరరావు స్వీయకవితలను చదివారు. వాటిపై జరిగిన చర్చలో శ్రీ యూతు లు బలరామమూర్తి, తుమ్మల, వేమవరపు రామకోటయ్య పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లా యువ భారతి కార్యదర్శి శ్రీ ఎన్. వి. సుబ్బారావు తమ కార్యకలాపాలను వివరించారు.

శ్రీ కాలవాకళట్ట వీరభద్రయ్య త్వరలో కృష్ణాజిల్లా తెలుగు రచయితల నాలుగవ మహాసభను బందరులో జరిపేందుకు తాము చేస్తున్న సన్నాహాలను వివరించారు.

శ్రీ జీవీ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# తేనీటిలోని రోగనివారక శక్తి

యుక్రేన్ నగరం కీవ్‌లోని బయోమెటెల్స్ పిజియాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఎలుకలను రేడియోధార్మిక కిరణ ప్రసారానికి లోనుచేసి పరిశోధనలుజరిపేరు. ఆ ప్రసారం పరిమితంగా వాటికి ఐకేమియా (రక్తకాన్సర్) వచ్చింది వాటిని రెండు జట్లుగా విడదీశారు. ఒక జట్టుకు వైద్య సహాయం ఏమీ యివ్వలేదు. రెండో జట్టుకు తేయాకునుంచి తీసిన సేంద్రియ మిశ్రాలు కటచిన్‌ల సారాన్ని వరసగా యిచ్చారు. రెండోజట్టులోని ఎలుకలు బతికేయి.

దీనితో ఐకేమియా చికిత్సకు తేయాకు కటచిన్‌లనుంచి మందు తయారు చేయవచ్చు ననే ఆశ కలిగింది.

టీలో కఫీన్ అనే ఉద్రేకకారక పదార్థం, కొంత థియోబ్రొమైన్, తన్నిన్‌లూవున్నాయి. వాను పెరగకుండా నిరోధిస్తుందని తన్నిన్‌కు పేరుంది. ఇది ఒక రకమైన పదార్థం. అయితే కీవ్‌లో జరిగిన ఈ పరిశోధనతో రేడియో ధార్మికశక్తి వలన నష్టపడిన శరీరాంగాలకు ఉపయోగిస్తున్నదీ తేయాకులోని తన్నిన్ ఒకటేకాదనీ, తేయాకు సారంలోవున్న వివిధపదార్థాల సమైక్య ప్రభావం అనీ అర్థమైంది.

## అద్భుతం

మాస్కోలోని సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్‌కు చెందిన జీవ రసాయన విద్యాసంస్థలో కూడా టీ నుంచి తీసిన కటచిన్‌లను పరిశీలించేరు. రసాయనికంగా ఈ పదార్థాలు సి. విటమిన్‌ను పోలి వున్నాయని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. సి విటమిన్‌తో కలిపి ఈ కటచిన్‌లనుపయోగిస్తే సి విటమిన్ లాగే ఎంతో పనిచేస్తాయని వారు నిశ్చయించేరు. ఇక్కడ అదే జరిగింది. టీలోని సి. విటమిన్ కూడా వుంది. నిమ్మ, నారింజ రసంలోకన్న పచ్చి తేయాకులో సి. విటమిన్ నాలుగిరెటలుంది. ఇంక సి. విటమిన్ టీలో ముఖ్యంగా గ్రీన్ టీ లో వున్నంత మరెక్కడా లేదు.

ఈ శతాబ్దారంభంలో టీ లో నాలుగో, అయిదో ప్రధాన పదార్థాలున్నాయనీ, అందులో కఫీన్ ప్రధానమనీ, ఆ పానీయంలోని ఉత్తేజకతకు మూలమదేనని భావించబడింది. ఈ నాడు దానిలోని ద్రవ్యాలు 184 వరకూ వచ్చాయి. వానిలో ముఖ్యమేది? కానిచేదో చెప్పడం చాల కష్టమయిపోతుంది.

## పరిశీలన

అందులోని ద్రవ్యాలను వేరుచేసి, ప్రతి ఒక్కదానిని పేర్వేరుగా పరిశీలించడమే ఇంతవరకూ జరిగింది. పరిశోధన బాగా జరిగిందనవచ్చు. ఒక పదార్థంలోని వివిధ ద్రవ్యలక్షణాలు తెలుసుకొనేందుకదే పద్ధతి. అనేకరకాల ద్రవ్యాలు చేసే పనివలన కలిగే అవరోధాలు తొలగించబడతాయి. ఆ విధంగా శాస్త్రవేత్తలు నెఫ్రిటీస్(మూత్రపిండాల)వాపు చికిత్సకు సాయపడే కటచిన్ మందును సంపాదించేరు. హెపటైటిస్(లివర్‌లో వాపు) రక్తం పోటులకు మందులు సంపాదించేరు.

టీ పానీయాన్ని మొత్తంగా తీసుకొని, ఆత్యాధునిక పద్ధతుల సహాయంతో, అది చేసే పనిని మొట్టమొదట పరిశోధించినవారు జార్జియన్ పైద్యశాస్త్రవేత్త పై. మగలోష్విలీ డి. ఎస్. సి.

యితర ఓషధులనుంచికూడా విటమిన్‌లు, కటచిన్‌లు, తన్నిన్, కఫీన్ మొదలైనవి తీయవచ్చును. కాని టీలో పదార్థాలనుంచి వానిని విడదీసినప్పుడు 'జట్టుగా' వున్నప్పుడివ్వగల కొన్ని ఉపయోగకర గుణాలను విడివిడిగా కలిగించలేవని ఆయనవాదం. రక్తపోటు, అదేలోస్క్లెరోసిస్, కీళ్ళవాపు, దీర్ఘరోగం అయిన హెపాటిటిస్ రోగుల మీద టీ ఎల్లాపనిచేస్తుందో పరిశీలింపతగినదే. రోగినరక్తపు, రోగము, గుండెకాయ పరిస్థితి మొదలైన నవానిని పట్టి వేరువేరు జట్లుగా తక్కువ వుంటాయి. మధ్య ఆసియా అవులిచ్చే పాలలోకూడ సి. విటమిను తక్కువ వుంది. శరీరం సి. విటమినును హెచ్చుగా కూర్చుకోడానికి, జీర్ణం చేసుకోడానికి టీ సాయపడుతుంది.' అంటున్నారు డా॥ మగలోష్విలీ.

అంటురోగాల వ్యాప్తిని గురించి అధ్యయనం చేసిన డా.ఎన్.బెర్డియేవాటీ అధికంగా కానే తుర్క్‌మేనియాలో అతిసార రోగం అదుపు-అన్నారు. తుర్క్‌మేనియా రాజధాని అష్కాబాద్‌లోని ఎపిడెమియాలజీసంస్థలోనూ, మాస్కోలోని లోమెమ్కిన్ హాస్పిటల్‌లోనూ అనేక చికిత్సాయ పరీక్షలు అనంతరం అతిసారరోగనివారణకు అంటీబయోటిక్ మందులకన్న టీ శ్రేష్ఠమని శెలింది. దీనివలన ప్రమాద లక్షణాలు సరికదా, బాగా పని చేస్తుంది కూడా.

డా॥ బెర్డియేవా 14 రకాల తేయాకును పరీక్షించి, అన్నింటిలో గ్రీన్ టీ లో సూక్ష్మజీవి సంహారక గుణం హెచ్చుగా వున్నదన్నారు. మధ్య ఆసియా రోగాలు అదే విస్తృతంగా ఉపయోగిస్తారనీ, యూరపు వంటి దేశాల్లో దానికంత ప్రాచుర్యంలేదనీ అన్నారు. గ్రీన్‌టీ మేలురకానికి చెందినదయిన కొద్దీ

# ఎవరి దూతను నేను?

[అరబిక్‌లో 'రసూల్' అన్న పదానికి అర్థం 'దూత', లేక ఇంకా కాస్త ఖచ్చితంగా 'ప్రతినిధి' అని చెప్పుకోవచ్చు. "కనుక నేను ఎవరి దూతను? ఎవరి ప్రతినిధిని"? ప్రముఖ సోవియట్ కవి రసూల్ గమ్జతోవ్, నా దఘెస్తాన్ అనే తమ తొలి వచన రచనలో, ఆ ప్రశ్నకు సమాధానమిస్తూ, సమాజంలో రచయిత స్థానం ఏమిటో ప్రతిబింబితం చేశారు.]

పర్వతవాసి ప్రధానంగా తన వచనాను (అస్త్రఖాన్ టోపీని), మంచి పేరును-పదవును. ఆ రెంటిని కాపాడుకోవాలి. తల అనేది ఆ వనపా దిగువన ఉన్నట్టయితే అతను ఆ టోపీని జాగ్రత్తగా ఉంచుతుంటాడు. హృదయంలో అగ్ని ఉన్నట్టయితే తన మదువును నిలబెట్టుకుంటాడు.

ఇరుకు ఇరుకుగా ఉండే మా పక్షియా (కపిషియన్ గ్రామీణనివాసం) కన్నా దిగువన తుపాకిగుండ్ల మచ్చలు అనేకం ఉన్నాయి. ఆ కన్నుకు విస్తోళ్ళను ఎక్కువెట్టి మాతండ్రి గారి స్నేహితులు అనేకతోట్ల గుండు దెబ్బలు కొట్టారు. చుట్టుపక్కల కొండలలో దెక్కలు ఆల్లాడిస్తున్న రాబందులను వాటికి ఒక తమ్ముడు పుట్టడమ, ధఘెస్తాన్ రాబందుల సంఖ్య కొండలే పెరిగినదని తెలియవరచటానికి అట్లా ఆ గుండ్లను పేలుస్తుండేవాళ్ళు.

ఒక ప్రేమికుడు, ఒక గుండు పుత్రజననానికి కారకమవుతుందా? కాదు. కాని పుత్రుడు కలిగినప్పుడు పెట్టునికే ఆ ఉత్సాహాన్ని ప్రకటించటానికి గుండు కావలసి వస్తున్నది.

నేను పుట్టాక నాకు నామకరణం జరిగిన తరువాత మా తండ్రిగారి మిత్రుడు కన్నుకు గురిపెట్టి ఒక దెబ్బ, నెలకు గురిపెట్టి ఒక దెబ్బ కొట్టారట. మా తలిదండ్రులకు నేను మూడోవాణ్ణి, మాకో సోదరి ఉంది. అయినా యిక్కడ మనం పసగవాళ్ళ-పుత్రుల గురించే కదా మాట్లాడుకొంటున్నాము.

మా కొండ (కాకసస్, మధ్యేషియా ప్రాంతం, గ్రామం) మొత్తానికి కుటుంబానికి కలగబోయే పెద్ద పిల్లవాడి పేరు పిల్లవాడు పుట్టక ముందరే తెలిసి ఉంటుంది. ఎందుకంటే పెద్ద పిల్లవాడికి తాతగారి పేరు పెడ్డడం సరిపాటి కాబట్టి. మా కొండలో అందరికీ ఇది తెలిసిన శేషే: "గమ్‌జాత్‌ఓ కుటుంబంలో త్వరలో సహోదరుడో అవతరిస్తాడు" అంటూ వచ్చారు అందరూ.

మా తాతగారి పేరట్లోకి ఒక కుక్క; లేక పోతే ఒక పిల్లి తప్ప మరే జీవప్పొరీ ఇంకా కట్టి అరుగుపెట్టి ఉండదు. కొంత వేనుకొని మెట్లగా ఆయన నంచుకొని ఉండడు. లోపల వేనుకొనే-ఉదువులు అంటే ఏమిటో ఆయన ఎరిగి ఉండలేడు: ఈ ప్రపంచంలో ఏ పైద్యుడు ఆయన నోటినిగాని, నాడినిగాని పరీక్షచేసి ఉండరు, ఆయన ఛాతీకాన్నిగాని, కళ్ళ నాన్నిగాని పరీక్షించానని డంబాలికయినా చెప్పుకొనగలిగిన డాక్టరొకడు ఉండి ఉంటానన్నది-అనూహ్యమయిన అంశం-మాబోలో ఎవరికీ ఆయన ఎప్పుడు పుట్టాలో ఎప్పుడు చనిపోతుందో తెలియదు. మా తండ్రి గారు తన పెద్ద పిల్లవాడికి, అంటే, మా పెద్దన్నయ్యకు ఆ తాతగారి పేరే పెట్టారు.

మా నాన్నగారికి ఒక వినతండ్రి ఉండేవారు. మా నాన్నగారికి రెండవ తమ్ముడు కళగతపూర్వమే ఆ వినతండ్రిమరణించారు. అందుచేత మా ఇంట్లో రెండవ పిల్ల పుట్టి నప్పుడు అంతా "ఆలిబీబీ మమ్మాత్రిలా అవతరించాడు" అని చెప్పుకొన్నారు. "ఆ ఆలిబీబీ పేరు పెట్టుకొన్న ఈ పిల్ల ఆయిన అంత గొప్పవాడు అగు గాక" అని అందరూ దీవించారు.

నేను ఈ ప్రపంచంమీద అడుగు పెట్టేటప్పటికి, మా తండ్రిగారికి వారి పేరు నాకు పెట్టడంవలన బందువు, మిత్రుడు-అప్పుడు ఎవరూ లేరు.

నేను పుట్టినప్పుడు నా నామకరణోత్సవానికి మా నాన్న గారు గ్రామంలోని గొప్ప కళాకారుణ్ణి మా పక్షియాకు ఆహ్వానించారు. యావత్తు దేశం-దాని భవిష్యత్తు ఏమిటని చింతన చేస్తున్నంత గంభీరంగా ఆ అతిథులు కూర్చున్నారు: బాల్కార్ కుంతకారులు చేసిన పెద్ద ముంత ఆమ తలా ఒకటి తమ ముందర తంపుకొన్నారు. వాటిలోంచి పోసిన వోడ్కా-ఎర్ (వోట్సు ధాన్యంతో కాచిన కల్లు) మరుగులు కక్కుతున్నవి. ఆ అతిథులలో ముగ్గురుబుద్ధులు తల నెరిసిన ఒక్క వృద్ధుని ముందర మాత్రం అటువంటి ముంత ఏదీ లేదు. ప్రపక్షాల పొదుగుసాటి గడ్డం వున్న ఆయన చేతులలోనూ ఏమీ లేదు.

నన్ను ఇంకొక గదిలో నుంచి ఎత్తుకొని వచ్చి మా అమ్మగారు ఆ వృద్ధుని చేతులలో పెట్టి: "మాదాంతీ, నా పెండ్లినాడు మీరే కదా పాటలు పాడారు. దాంతోర్ (తంత్రీ వాద్యం), టామ్ బొరిస్ (కంఠర) వాయించగల మీరు యిప్పుడూ మీ చేతులలో ఉన్న కళువుకు ఏ పాట పాడకూడో బాయించండి" అని ఆయనను అర్థించారు.

"అమ్మయీ! నేను కాదమ్మా, ఈ పిల్లను ఉద్యోగం ఊసులో నువ్వు పాడాలి కమ్మగా కోరాడు. అప్పుడు వక్షులు, నడినడాలు, నీ పాటకు శ్రోతలయితూ పరవశ్యం తొక్కుకాలు. ఈ పిల్లవాడి కోసం కమ్మగా గొంతెత్తి పాడేది అతనికాకపోయేటపుడు..." అన్నాడాయన.

"అయితే ఈ పిల్లవాడికి మీరు పేరు పెట్టండి. తల్లినయిన నేనూ, ఈ బొర్ ఒక్కటీ కాదు. దఘెస్తాన్ యావత్తు మీద పెట్టబోయే పేరు ఏమిటో వినాలని తహతహ పడుతున్నది" అని అన్నాడు మా అమ్మ.

పూజారియుడయిన ఆ వృద్ధుడు నన్నుమా పక్షియా కప్పును కాశీలంతో ఎత్తు కెళ్తారు. ఆ తరువాత ఆయన అన్నారు: "ఒక అడవిపిల్ల పేరు చుక్కలూ తళుక్కుమనేటట్టు ఉండాలి. ఒక పిల్లవాడికి పెట్టే పేరు విన్నప్పుడు కళ్లలో దూరినట్టు ఉండాలి. చిత్యజపారం నిశేషం అందులో ఉట్టిపడుతుండాలి: పుష్పకాలు తడిసిన నాకు పరిచితమయిన పేర్లు ఎన్నో ఉన్నాయి. కత్తులు చుయ్యాడినప్పుడు నేను విన్న పేర్లు ఎన్నో ఉన్నాయి. నాపుస్తకాలు తిరగేసి నప్పుడు నా నెదిలో రసూల్ అని తెలుస్తున్నాయి."

ప్రపక్షాలు కనిపిస్తున్న ఆ వృద్ధుడు వంగి ముందర ఒక చెవి దగ్గర నోరు పెట్టి "రసూల్" అన్నాడు. నన్ను ఇంకొకసారి కూడా ప్రపక్షాల ప్రతినిధిని నని తెలుసుకోనేటట్టు చెయ్యాలి. ఆ అవగాహనను కలిగి ప్రతి ఒక్కరూ తన ప్రపక్షాల ప్రతినిధిగా తన పాత్రను నిర్వహించటానికి సర్వప్రయత్నంగా వుండాలి

అర్థమైన మనేది నన్ను ఏ పీఠముపైనా తీసుకొని వెళ్ళనివ్వండి. ఎక్కడ వున్నాసరే నేను, నా ప్రాంతానికి, సర్వజాతుల కొరకు ప్రతినిధిని నేనాలపించుకొంటూనే వస్తాను. ఎక్కడ నేను గుండు మెక్కి తిరగడం నేర్చుకున్నానో, స్వారీ చేశానో అదే నా చోటు. ఎప్పుడూ. నేను దఘెస్తాన్‌కు ఒక ప్రత్యేక దూతననే-ఆ స్థాయిన-నా పాత్రను నిర్వహిస్తున్నాను. నా దఘెస్తాన్‌కు, మానవ సంస్కృతికే ఒక ప్రతినిధిలాగా నేను నా అసాధారణ మయిన ఆ దూత పదవిలో తిరిగివస్తుంటాను. నా యావత్తు దేశానికీ - అంతేకాదు ప్రపంచాని కంతటికీ కూడా నేనొక ప్రతినిధిని.

'సోవియట్ భూమి' సౌజన్యంతో

## జనం కోసం

రిక్కల్లోకి దూసుకుపోయేందుకు
రాత్రెల్లను పేలుస్తున్నాం మనం
జనం చుక్కల్ని చేరుకునేందుకు
రాస్తున్నా నే నీ కవనం.

## చూపు తూపు

ద్రాక్ష రంటిలో చూపు
దిప్పె పెలిగిన బాలు
మృదులాదరము పైన
మదువు చిల్కిన బాలు
వదగళ్ళ నెరిరించి
మంచుకొండల చీల్చి
అగ్ని అంచుల పైన
అలపాత ఝరిలోన
అపరిల పయనింతు;

## అమె

నీయవ్వనంలో అశిల్పరగిల్పించెవ్వడు అమె!
పికళల్లో కాగడా వెలిగించిందెవ్వడు! ప్రేమ!
పదేపదేగా జ్వలించడానికి నీవందుకున్న
కోర్కెలు దీవన ఏది? అమె ప్రేమ!
గుండెలోతుల్లో కన్నుకున్న దుఃఖాలనల
గారవం కింద
అమూల్యంగా కాపాడుకున్న రహస్యం ఏమిటి!
అమె ప్రేమ!
అరరె...అలా కుంగిపోతున్నావేం?
ఆహా!...అలా తెలిపోతున్నావేం?
అమె! ప్రేమ!

## రసూల్ గమ్జతోవ్

## ఆన్న

స్టాలిన్‌గ్రాడ్ యుద్ధ రంగంలో
మా అన్నయ్య చనిపోయి
నన్నెందేళ్ళయింది.
మా మనలి తల్లి యింకా
దుఃఖిస్తూనే వుంది,
దుఃఖపు దుస్తులు వేసుకునే వుంది.
ఇప్పుడు అన్నయ్య తంపె నేమ
పెద్దవాణ్ణన్న సంగతి మరిచి
నాలో రగుల్తున్నాయి శోకం,వేదన.

తప్పుకొని రెండవ చెవి దగ్గర నోరు పెట్టి "రసూల్" అని మరొక్క సారి బిగ్గరగా అన్నాడు.

ఆ అతిథులంతా తలలువంకించి ఆ వృద్ధుని చూపుగా తమ అంగీకారాన్ని వ్యక్తపరిచారు. ప్రతి ఒక్కరూ తమ ముందరి ఆ ముంతలలోని పానీయాన్ని వేలించి,దాటిని ఖాళీచేశారు. మీసాలను అంటుకున్న మరుగును అరచేతులతో తుడుచుకొన్నారు.

సిర్వత వాసి కాపాడుకొనవలసినవి ముఖ్యంగా రెండు వున్నాయి: ఒకటి అతని పనాలు. రెండవది అతని పదువు. సనాలు తలకు మించిన బరువు కారాదు. అట్లాగే పేరుకూడా. తల నెరిసిన ఆ వృద్ధుడు, జీవితాన్ని కాని పదకోసిన ఆ వృద్ధుడు, నా పేరులో ఎంతో అర్థాన్ని, ఒక ప్రయోజనాన్ని పొదిగి దానికి ఎంతో సానబెట్టారన్నది సువిశద మయింది.

(రసూల్ గమ్జతోవ్ యదాస్తు పుస్తకం నుంచి, బెల్జియం)

ఫ్రదేశంలకు చెందిన కవుల సదస్సులో పాల్గొన్నవారిలో నేనొకణ్ణి. ప్రపక్షకవులూ తమ ప్రజలను గురించి, సంస్కృతి గురించి, కవితల గురించి చెప్పటానికి ఉత్సాహంగా ముందుకొచ్చి ఎంతో చెప్పారు. ఇండోనేషియా నుంచి ఒక హంగేరియన్, పారిస్‌నుంచి ఒక ఇస్రోయియన్, కాన్‌ప్రిస్కోనుంచి ఒక పోర్ కూడా ఈ సదస్సుకు వచ్చారు. జీవితంవారిని వారిస్వస్థలాలనుంచి ఎక్కడికో విసిరి వేసింది. ఇందుకు ఎవరూ ఏమి చెయ్య గలిగినదీ లేదు

అయినప్పటికీ ఆ కవులలో ఒకరు చెప్పిన మాటలు నాచెవులలో నాటుకొనిపోయాయి.

"నివిధ దేశాలకు చెందిన, విభిన్న ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహాకవులారా! నేను ఏ ఒక్క దేశానికో, ఏ ఒక్క ప్రజలకో ప్రతినిధిని అనలేని బాల్టిన్. పశల జాతులకూ, పశల దేశాలకూ ప్రాతినిధ్యం వహిస్తున్నాను. కవితకు ప్రతినిధిని. అవును, కవితకు నేనే. భూకంపాలు కంటికి వెలుగును ప్రసాదిస్తున్న సూర్యుణ్ణి, ప్రపంచానికి వర్షంలా హర్షాలు వచ్చిన వాణ్ణి. ఒక జాతి అన్న పరిమితి నాకు లేదు, ఈ భూగోళంపైన ఎక్కడంటే అక్కడ మొలకెత్తి, రెండు అకులు మూరు పువ్వులా పూచే చెట్టును..."

ఆ మాటలు తన్నిన ఆయన వేదిక మీద నుంచి దిగుతున్నప్పుడు అనేకులు అయనను మెచ్చుకున్నారు. అవును. ఆయన చెప్పినది నిజమే. ప్రపంచ మంతటికీ బాధ్యతకలిగి వలసిన వాడు కమలేనని నా కనిపించింది. కాని తన సర్వజాతులంటే తనకు ప్రేమలేని, లేదా వాటికిఅంటిపెట్టుకొనలేనివాడు ప్రపంచమంతటికీ ప్రాతినిధ్యం వహించగలుగుతాడా? అట్లా ప్రాతినిధ్యం వహించగలుగుతానని కనుకొనేవాడు తన సర్వజాతులంటే తనకు ప్రేమలేని, లేదా వాటికిఅంటిపెట్టుకొనలేనివాడు ప్రపంచమంతటికీ ప్రాతినిధ్యం వహించగలుగుతాడా? అట్లా తన సర్వజాతులనీ విడిచి, ఇంకొక అంటిపెట్టని పెద్దాడి-ఆ తగ్గరికి అమ్మలాగా చూచుకొనే దిటువవంటివాడయి ఉండాలి. కాని పెంచిన తల్లి స్థానం యింకొకరిది అట్లా అవుతుంది? మమ్మల్ని ఎవరు మమ్మ అని అడిగారను కొంటే, మీరు మీకు సంబంధించిన వస్త్రాలను తీసి ప్యాసుపోర్టును చూపించవచ్చు. అందులో మీకు సంబంధించిన మౌలిక సమాచారం అంతా ఉంటుంది. ఒకజాతినే ఆ ప్రశ్న అడిగినప్పుడు, అది తనవిజ్ఞానగ్రంథాలలో, రచయితగా, కళాకారుని, స్వరకారుని, రాజకీయ వేత్తను, శేక జేనాదినీ చూపుతుంది.

చిన్నప్పుడే ప్రతి వ్యక్తి తాను తన జన్మభూమి నుంచి వేరుపడి, తన సంస్కృతి నుంచి వేరుపడి, తన జాతి నుంచి వేరుపడి, తన ప్రజల నుంచి వేరుపడి, తన ప్రజల ప్రతినిధిని నని తెలుసుకోనేటట్టు చెయ్యాలి. ఆ అవగాహనను కలిగి ప్రతి ఒక్కరూ తన ప్రజల ప్రతినిధిగా తన పాత్రను నిర్వహించటానికి సర్వప్రయత్నంగా వుండాలి

అర్థమైన మనేది నన్ను ఏ పీఠముపైనా తీసుకొని వెళ్ళనివ్వండి. ఎక్కడ వున్నాసరే నేను, నా ప్రాంతానికి, సర్వజాతుల కొరకు ప్రతినిధిని నేనాలపించుకొంటూనే వస్తాను. ఎక్కడ నేను గుండు మెక్కి తిరగడం నేర్చుకున్నానో, స్వారీ చేశానో అదే నా చోటు. ఎప్పుడూ. నేను దఘెస్తాన్‌కు ఒక ప్రత్యేక దూతననే-ఆ స్థాయిన-నా పాత్రను నిర్వహిస్తున్నాను. నా దఘెస్తాన్‌కు, మానవ సంస్కృతికే ఒక ప్రతినిధిలాగా నేను నా అసాధారణ మయిన ఆ దూత పదవిలో తిరిగివస్తుంటాను. నా యావత్తు దేశానికీ - అంతేకాదు ప్రపంచాని కంతటికీ కూడా నేనొక ప్రతినిధిని.

'సోవియట్ భూమి' సౌజన్యంతో

# గ్రంథ సమీక్ష

## భాషాచారిత్రక వ్యాసావళి

ఆచార్య తూమాటి దొణప్ప

వెల: రు. 9-00

ఆంధ్ర సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు, హైదరాబాదు.

ప్రొఫెసరు తూమాటి దొణప్ప సుప్రసిద్ధ భాషాచేత్తలు. తెలుగున మనకున్న వేళ్ళమీద లెక్కించదగ్గ భాషాశాస్త్ర నిపుణులలో డాక్టర్ దొణప్ప ప్రథమ గణ్యులు. అస్పృశ్యమయిన వీధి భారతి, సాహితి, ఆంధ్ర ప్రదేశ్ మొదలైన పత్రికల్లో ప్రకటించిన భాషా చరిత్రకు సంబంధించిన అనేక వ్యాసాల్లో, కొన్నింటి సమీకరణమే ప్రస్తుత గ్రంథం. ఇందులో కొమ్మిది వ్యాసాలున్నాయి.

"నన్నయ - అన్యదేశ్యాభావములు" అన్న మొదటి వ్యాసంలో 'శైవ' శబ్దం అన్యదేశ్యం కాదనీ, ఈ శబ్దానికి అరబ్బీ భాషాపదమైన 'శైవు'తో ఎలాంటి సంబంధం లేదనీ సశాస్త్రీయంగా నిరూపించారు. తరవాటి శబ్దం సంస్కృత జన్యమనీ, పండితులు 'పాఠకు'ను 'బాఠకు' శబ్దంగా పొరపాటు పద్ధరంటారు.

"నన్నయ - అన్యదేశ్యాభావములు.!" అనేది రెండవ వ్యాసం. సుశబ్దార్థనులకు కన్నుడు వస్తుజాహానాలను ఆరంగా ఇచ్చే చుట్టులో నన్నయ భారతంలో' ప్రయోగించబడ్డ నిధి సవ. 'గాడిదలను' అనే పాఠమే గాని 'గాడీలు' కాదని నయుక్తికంగా నిరూపించారు. "నన్నయ - అన్యదేశ్యాభావములు - iii" అనే వ్యాసంలో నన్నయ భారతంలో ప్రయోగించబడ్డ 'సవితి', 'సవతు' శబ్దాలు అన్యదేశ్యాలు కావని, కాగా అవి ప్రాకృత భవాలనీ అంటారు. తెలుగువారిని 'సవతు' ప్రాకృతభవమే కాని హిందీనుండి వచ్చినవి అన్యదేశ్యములుకావు. సంస్కృత 'సపత్న' పదమే 'సవతు' అనటం మూలమనుట సత్యసమ్మత మంటారు.

నాలుగో వ్యాస ప్రవాహోద్రేకం, నిశ్శబ్ద విశేషపరిశ్రమణ తత్పరతం కాలనీ, అటలో బల వంతిమ్మరే దీనిని రచించినని బలవర పడడం. కవి శిరోభూషణ తత్పరయగు అటలో బల వంతిమ్మరి గ్రంథ ప్రామాణ్యా సంసిద్ధి కరుణ అధర్వణుని పేరుపెట్టారు. అధ్యాపకుడిగా కాకుండ ప్రయోగించిన 'అయెకు' శబ్దాన్ని ప్రాచీనులగు అధర్వణుడు ఉదహరించడానికి వీలులేదు. కాబట్టి విశ్వతి నిశేక మూలర్యజిక మగుట అనంతభవమంటారు ఆచార్య దొణప్ప గారు.

బదో వ్యాసం ఆంధ్రభాషలోని హకారాది పదాలకు సంబంధించినది. తెలుగు భాషలో హకారాది పదాలు తెలుగుదనము నైపర్గి కాలు కావడమా అనే విషయ ప్రతిపాదనా లంటారు. తెలుగులో కనిపించే అలాంటి పదాల్ని సంస్కృత, కన్నడం, ఇంగ్లీషులలాంటి భాషలనుంచి తెలుగులోకి ప్రవేశించాయని సోదాహరణంగా ఈ వ్యాసంలో నిరూపించారు. కొన్ని కృతక ప్రామాణికాలు కూడా లేకపోలేదు. "నిసర్గముగా అజాతులగు రూపకులకును, హకారాది మూర్తుల స్పష్టిపరిణతియే కృతక ప్రామాణికము."

ఆరో వ్యాసంలో శ్రీనాథ యుగంలో తెలుగులో కనిపించే అన్యదేశాలను గూర్చిన చర్చ ఉంది. పారశీకం, మరాఠీ మున్నగు భాషలనుంచి తెలుగున ప్రవేశించిన 108 పదాలను (అన్యదేశ్యాలను)గూర్చి ఈ వ్యాసంలో వివరమైన పరిశోధన కొనసాగింది. ఈ పదర్పంలో పరిశ్రమ, సంస్కృతికి సంబంధించిన అనేక విషయాల్ని వెలుగులోకి తెచ్చారు. వన్నెంలో శతాబ్దంనాటికే మరాఠీ, తెలుగులు శబ్దాల్ని ఇచ్చిపుచ్చుకొన్నాయంటారు.

ఏడో వ్యాసంలో తెలుగుపై పోర్చుగీస్ భాషా ప్రభావాన్ని గూర్చి సర్వాంగా చర్చించారు. పోర్చుగీసుభాష నుంచి తెలుగున ప్రవేశించిన సుమారు 150 శబ్దాల వివరణ ఇవ్వబడింది. అనుసంగికంగా పోర్తుగాలు చరిత్ర, బుర్రుతకీచులు కొని శబ్దాన మొక్కలు, వెట్లు మున్నగు వాటిని గూర్చి కూడ వివరంగా చర్చించారు.

ఎనిమిదో వ్యాసం మరాఠీలోని తెలుగు మరుగులకు సంబంధించింది. మరాఠీలో 60 తెలుగు పదాల వివరణ ఇందులో ఇవ్వబడింది.

తొమ్మిదో వ్యాసం "తెలుగునందలి కృతక ప్రాయజకరూపములు"లకు సంబంధించింది. అజాది పదాలు ఎలా హకారాదులుకామో, పదాల ప్రారంభంలో రేఫలేని రూపాలు ఎలా రేఫ పరికారాలు కాయో, ఎదంతాలు ఎలా ఇయంతాలవు తాయో, సాధు రేఫాలు ఎలా శకట రేఫాలుగా పరిణమిస్తాయో, అజాది పదాలు వకారాదులుగా ఎలా మారుతాయో, మున్నగు విషయాల్ని వివరంగా చర్చించారు.

గడియారం రామకృష్ణ శర్మగారన్నట్లు "ఈ వ్యాసములు ఆచార్య దొణప్పగారి పరిశోధనపాటవమునకు నిదర్శనము చూపుచున్నవి. వారికిగల బహుభాషా పాండిత్యమునకు ఈ వ్యాసములు ఉచిత నిదర్శనము."

ఈ వ్యాసాలు పుస్తకరూపంలో ప్రచురించిన ఆంధ్ర సారస్వత పరిషత్తువారు బహుధా ప్రశంసనీయ పాత్రులు. ప్రతి భాషా తత్త్వజ్ఞులూ తప్పక చదవవలసిన ఉత్తమ గ్రంథం.

వి. లక్ష్మణరెడ్డి
"మిహిర"

## 'రానున్నది ఏది నిజం?'

['రానున్నది ఏది నిజం' నవల: రచయిత: శ్రీదాశరథి రంగాచార్య. ప్రచురణ: ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాజ్య, మజ్జాంజాహ్ మార్గ్, హిమాయత్ నగర్, హైదరాబాద్. ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్, హైదరాబాద్. వెల: రెండురూపాయలు.]

'చిల్లర దేవుళ్ళు', 'మోదుగుపూలు' మొదలైన నవలలతో తెలుగు నవలా సాహిత్యంలో ఒక స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న శ్రీ దాశరథి రంగాచార్య ఇటీవలే రచించిన నవల 'రానున్నది ఏది నిజం?' రానున్నది ఏది నిజం? అనగానే 'అది ఒకటే సోషలిజం' అని ఈ 20 వ శతాబ్దపు రాజకీయ, సామాజిక చరిత్రను గూర్చి యే కొంచెం అవగాహన వున్నవారైనా సమాధానమిస్తారు. సోషలిజమ్ వస్తే ప్రస్తుతపు మన సమాజంలోని సమాజక్ దోషాలన్నీ నిర్మూలింపబడతాయని, ఒక అదర్శ ప్రపంచం నెలకొంటుందని యీ దేశంలోని చాలామంది భావుకుల అభిప్రాయం. మన దేశంలో పూర్తి సోషలిజమ్ స్థాపించబడాలంటే, అది ఎంత త్వరగా జరిగితే అంత మంచిదని అభిప్రాయపడే లోకుల్లో దాశరథి రంగాచార్యగారొకరు. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం స్థానే సంపూర్ణ సోషలిజమ్ స్థాపించబడిందనుకోండి...అప్పుడు ఈ దేశపు స్వరూపం ఎలా ఉంటుంది? ఈదేశపు ఆర్థిక, సాంఘిక రాజకీయ నైతికరంగాల్లో ఎలాంటి మార్పులు కస్తాయి అని ఊహించి 'రానున్నది ఏది నిజం?' అన్న నవల రాశారు రంగాచార్య.

ఒక్క మాటలో చెప్పాలంటే 'రానున్నది ఏది నిజం'న నవల అనదంకంటే నవల రూపంలోవున్న మనదేశంలో రావలసిన సోషలిస్టు సమాజానికి రూపకల్పన అంటే బాగుంటుంది. పా రానిన 'గైడ్ టు సోషలిజం' లాంటిది.

ఈ నవలలో కథ, పాత్రలు, సంఘటనలు, సంభాషణలు, దామా, శైలూన్లు - యిలాంటి వాటికోసం వెతికితే లాభంలేదు. రచయిత ఒకే ఒక లక్ష్యంతో యీ నవలను రాశారు. వివిధ రంగాల్లో సోషలిజమ్ తెచ్చే మార్పు ఎంత అద్భుతంగా, ఎంత ఆనందదాయకంగా ఉంటుందో చూపించే పదకుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక ఈ 25 యేళ్ళ కాలంలో ప్రజాస్వామ్యం పేరుతో జరుగుతున్న తంతు ఈ దేశంలోని అసంఖ్యాకులైన కార్మికులకు, కర్షకులకు యే విధంగాను తోడ్పడలేదని, భూస్వాములు, పెట్టుబడిదారుల కోరలు పెంచటానికే సహాయపడిందని... ఇలా ఇంకెంతోకాలం జరగదనీ, ప్రజలంతా ఏకమై అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకొని సోషలిస్టు సమాజాన్ని స్థాపిస్తారనీ, అప్పుడు ఈ దేశపు స్వరూపమే మారిపోతుందనీ అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో, సౌభ్రాతృత్వంతో సుఖశాంతులతో జీవిస్తారనీ రచయిత రంగాచార్య ఈ నవలలో వివరించారు.

స్వాతంత్ర్యవచ్చి 25 యేళ్ళు గడచిన సందర్భంగా రచయితలోర్చలాలు జరుపుకుంటున్న ఒక మహానభలో ఈ నవల ప్రారంభమవుతుంది. ఆ నభలో ఒక మహామంత్రిగారు కూర్చొని ఉంటారు. ఒకరి తర్వాత ఒకరు వక్తృత్వలేని ఈ 25 యేళ్ళల్లో తమ ప్రభుత్వం సాధించిన విజయాల్ని గూర్చి ఉపన్యసిస్తుంటారు, వక్తల్లో కొందరు యువకులు మాత్రం ఈ 25 యేళ్ళల్లో ఈ దేశంలోని సామాజ్యవాదికోరగిండేమీ లేదని,దేవవంతులే ఇంకా రకరకాలుగ్యారని, ఈ పరిస్థితి మారితీరాలని చాలా తీవ్రంగా, ఆవేశ పూరితంగా మాట్లాడతారు. ఆ యువకుల ఉపన్యాసాలు వింటూ చాలా బాగుందిగా కూర్చున్న మంత్రిగారు ఒక కలగంటారు. ప్రజలంతా యేకమై తన ప్రభుత్వాన్ని కూలదోసి విప్లవ ప్రభుత్వాన్ని స్థాపించినట్టుగా...తను పాత మంత్రి అయిపోయినట్టు, తనను ప్రజలంతా కలసి అరెస్టుచేసి జైల్లో పెట్టినట్టుగా మంత్రి కలగంటాడు. ఆకస్మాత్తుగా సోషలిస్టుప్రభుత్వం వచ్చి రంగాల్లో తీసుకువచ్చిన మార్పుల్ని ఆ ప్రభుత్వ ప్రతినిధులైన నెహ్రూ, మహబూబ్, జాన్సన్, శ్రీకాంత్ మొదలైన నాయకులు చూపెడుతూంటే స్వయంగా చూస్తాడు, పాపమంత్రిగారు. తన ప్రభుత్వం ప్రైందన్న మాట. (న్యూఏజ్ 16-9-73)

# మన చరిత్ర, సంస్కృతి రాజకీయాలు

రచయిత: జి. వెంకట్రామారావు

ప్రాప్తిస్థానం:
రచయిత, 16-3-527 లాల్ దర్వాజ అప్పరలాకీస్ లైన్, హైదరాబాద్—500002. లేదా, విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్. వెల: రు. 3-50.

క్రీస్తు పూర్వం 3 వ శతాబ్దం నుంచి 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణ వరకు ఆంధ్రుల చరిత్ర, ఆంధ్ర సంస్కృతి ఎలా పరిణతి చెందాయో, ఆంధ్రజాతి ఇక్కడ తన పరిరక్షణంకోసమేలా అవసరమో తెలియజేసేందుకు రచయిత ఈ చిన్న పుస్తకం రచించారు.

నిజాంనవాబు తన నిరంకుశ రాచరికాన్ని రక్షించుకొనేందుకు ఆంధ్రజాతిని ముక్కచెక్కలుచేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల జేబులో కిలుపొమ్మ అయి, ప్రజాధికాన్ని ఎంత పిశుంకరంగా కొల్లగొట్టుకొంటూ వచ్చాడో, ఆంధ్రజాతిని ఎంత క్రూరంగా అణచివేశాడో వివరించటంతో బాటు రచయిత ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో వెల్లివిరిసిన జాతీయ చైతన్యాన్నిగురించీ జాతీయోద్యమాన్నిగురించీ తెలియజేశారు. పాక్షికరాజకీయాలకు ఏమాత్రం లోటీయకుండా, చరిత్రలో మరుగునపడిన కొన్ని వాస్తవాలను ఉన్నవిధంగా ఇవ్వడం విశేషం. ఉదాహరణకు యీ క్రింది వాక్యాల్లో ద్యోతకమయ్యే చారిత్రకదృష్టి గమనార్హం: "జాగీర్దారులు ఈతి బాధలను భరించి, భరించి తెలంగాణా ప్రాంతంగల జీవచ్ఛవంలా మారిపోయింది. వారిపరిస్థితులు ఎండిపోయిన గడ్డివాములా తయారయ్యాయి. వారోక అగ్గిపుల్లకోసం ఎదురుచూస్తున్నారు. అగ్గిపుల్లకు ఎవరు గీపిపారవేసినా గడ్డివాము భగ్గుమంటుంది. ఆ పనిని కమ్యూనిస్టులు చేశారు. అంతే."

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన పెల్లుబికిన ప్రజా ఉద్యమాన్ని వివరించి, యీ ఉద్యమం తెలంగాణా గ్రామాలను హ్యూడల్ నిరంకుశత్వంనుంచి విముక్తిచేసిందనీ, 10 లక్షల ఎకరాల భూమిని భూమిలేని రైతులకు పంచిపెట్టిందనీ రచయిత వర్ణించారు. "ఇప్పటి ప్రభుత్వానికి పట్టుకొమ్మలైన రెడ్డిగారికీ, సోషలిజం, సెక్యులరిజం విధానాన్ని తెలంగాణాలో పాతిపెట్టిముందే కమ్యూనిస్టు పార్టీ విధిచేసిందన్న సంగతి చరిత్రలో విస్మృతి పుట్టమై పోయింది." అంటూ ఒక జాతీయ ప్రజాస్వామ్యవాది నిర్మొగమాటంగా ధైర్యంతో వాస్తవాన్ని తెలియజేశారు.

విశాలాంధ్ర ఏర్పడ్డ తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన బాధ్యత వహించవలసి యుంటుందనీ, అందుకు సత్వర కర్యలు తీసుకోకపోతే ఎంతో హాని కలుగుతుందనీ రచయిత తెలియజేశారు. "రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచే ప్రయత్నం చేయకుండా, కేవలం రాజకీయ పరిష్కారానికి పూనుకుంటే, రాష్ట్రమైతే ఎర్పడుతుందేమో కాని అభివృద్ధి సమస్య మాత్రం అలాగే ఉండిపోతుంది" అన్న వాక్యం ఎంతో సమంజసమైనది, దూరదృష్టితో కూడినదీను.

జిల్లాలు కొందరు రాజకీయ నాయకులు, దేశాన్ని బాహ్యప్రయుక్త రాష్ట్రాలుగాకాక పరిపాలనా సౌలభ్యం గల చిన్న రాష్ట్రాలుగా విభజించాలంటూ చేస్తున్న వాదనను రచయిత ఖండించారు. భాషా రాష్ట్రాల చారిత్రక పరిణామంలో ఒక అధ్యాయం దశాబ్ది, దాన్ని అపస్కరించడం చేయాలి ప్రమాదకరమనీ స్పష్టంచేశారు.

రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై ప్రజాంతర ఏర్పడిన వేడి పరిణామాల్లో అన్ని పక్షాల వారూ దర్పాలు జరుపుకోనేందుకు యీ పుస్తకం ఎంతో తోడ్పడుతుంది.

కం. సత్యనారాయణ


తెలుగులో
మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ రచనలు

| | | పేజీలు | వెల |
|---|---|---|---|
| 1. | కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక | మార్క్స్-ఎంగెల్స్

"అందాల రాముడు" లో చివరిఘట్టం

చిత్ర సమీక్ష:

# అందాల రాముడు

క్రతకన్నా, కొట్టవచ్చినట్లు కనిపించే శిల్ప సౌందర్యం, అర్థోక్తి, చమత్కారం నిండిన సంభాషణలు,సరదాగొలిపేనన్ని వేళాలు ఒక్కమాటలో ఓపక్కని 'ఏక్సికిక్కు వెళ్ళినట్లు' రంగురంగుల కలలు తన్నట్లు అనిపించే పూర్తి వినోదభరిత రంగుల చిత్రం చిత్రకల్పనావారి 'అందాలరాముడు'.

'వంశవృక్ష' అని ఒకకానీ. అందులో అడవాసన తగిలితేసరి నెత్తిన జుట్టులేక పోయినా నోట్లో సిగరెట్టు పిట్టకొని తయారయ్యేవాడొకడు. పరాయి వారెవరైనా బాధ్యతను చూస్తున్నారే మోనని భ్రమపడి భయపడేవాడొకడు, బతకలేక బడి ఎంతకైనా వాడొకడు, మాయనగరాన్నైనా కలవారి పిల్లగా కనబడాలనే దొరకు అన్నులేని బ్రతుకు దండగనేవాడొకడు - ఇలా రకరకాల వాళ్ళున్నారు. అక్కడే పనేళ్ళ తన నిద్దమ పోగొట్టుకుని రామకోటి రాస్తున్న రాయబంలోనే బ్రతుకువాలిందాని అతుకుతున్న భక్తురాజు. అభక్తురాజుబొమ్మ అదరణలో "అందాల" రాముడు - ఎంత తిరిగినా ఉద్యోగం దొరకని రాముడికి అక్కడి వాళ్ళందరిలో మంచి ఆత్మీయత దొరికింది. పిల్లలందరిలో అన్నయ్య అనే పిలుపు దొరికింది. అన్నిటికన్నా కోటికి పడగలెత్తిన జె. వి. గారాలబిడ్డ మనసులో కదిలంమైనదోబుదొరికింది.దాంతో 'వంశవృక్ష' లోని అందరిముందే సీతతో చక్కగా డ్యూయెట్ పాడేశాడు. అందర్నీ మురిపించేశాడు.

కానీ జె. వి. గారి దగ్గర అవమానం పొందాడు. అయితే అవమానపడకుండానే 'వంశవృక్ష' కానీ జీవుల్ని జనతా బోట్లో, జానికో కలిపే. అందంగా తన అహంభావం డాటుకొంటున్న 'రాజహంస' బోటులో జె. వి, ఆయన కూతురు, మేనల్లుడు, శకుని లాంటి ఆయన శ్రీకరటరీ, మరో 'సీతా' (శ్రీదేవి తహశీల్దారు) భద్రాచికి బయల్దేరారు. ఇక దవళేశ్వరంనుంచి భద్రాద్రి దాకా గోదావరిమీద యీ ప్రయాణం ఒక సంరంభంలా సాగింది. 'జనతా', 'రాజ' వర్గాలకు మధ్య అనురాగాలు, ఆవేశాలు, వాటిమధ్య నవ్వులు పొంగిపొర్లాయి. సీతా రాముల ప్రేమాయణం, జె. వి: ఆయన శ్రీకరటరీ చిద్రబుద్రులు; 'అవ్వ'ల రాజ చేతిలో 'సీతా' పాట్లు సరసమనోజ్ఞంగా సాగిపోతాయి. చివరకు పుట్టెడు డబ్బున్నవాడ్డెనన్నంపెట్టలేదు. చేసినతప్పు తప్పెట్టలేదు- మానవత్వమే మనిషి మనుగడకు ఆధారంఅని 'జనతా' 'రాజహంస'కు దుబాయి చేయటంతో 'సీతా, రాముల' కల్యాణం జరుగుతుంది. యిదీ కథ.

మొత్తంమీద ప్రేక్షకుడు వినోదించే, ప్రేక్షకుణ్ణి కదిలించే సన్నివేశాలు గొప్పగా పేర్చికూర్చారు-బోటులోహరికథవినాకువిదగ్గర కోరాటపరంభం, 'సీతారాముల' రంగుల స్వప్నం, తదితర సన్నివేశాలు వరదవినోదంమాత్రం కలిగిస్తాయి - అలాగే రాముడు దెబ్బతిన్నప్పుడు బోటు దైవరు త్రాగి రాముణ్ణి తిట్టటం, బామ్మ శవాన్ని రాయిగట్టి నీటిలో తోయమన్న జె.వి,ఆమెతన తల్లిఅనిపించుకున్నకూలిపోవటంప్రేక్షకుణ్ణికదిలిపేస్తాయి - ఈ సన్నివేశాలతో పాటు అద్భుతమైన బాడీడోరమ ఎన్నిక చేసుకోవటంలో, వాటికి చక్కని దృశ్యకల్పన చేయటంలో దర్శకుడు బాపు శిల్పదృష్టి కొట్టవచ్చినట్లుకనిపిస్తుంది.అదే ఈచిత్రంలో ప్రశ్యేకత.

ఇక రాముడుగా అక్కినేని నాగేశ్వరరావు తన సహజపక్కిలో అరుగులు వేయటంతో పాటు చక్కని హావభావాలు ప్రకటిస్తే, సీతగా లత అలరుగుల్లోతానేమీ తీసిపోకపోవడంతో పాటు 'అందంతనదని రాముడితో పోటీపడింది'.

ఇక అన్నులేరు రాజబాబు ఎప్పుడు కనిపిస్తాడా అని ఎదురుచూస్తారు ప్రేక్షకులు. జె. వి. గా నాగభూషణం, అతని శ్రీకరటరీగా దూళిపాళ వాళ్ళకు వాళ్ళే సాటి. బోటు పరంగూగా మాడాపెంకటేశ్వర్లు తన నటనను నిరూపించుకునే అవకాశం కలిగింది.

ముళ్ళపూడి మాటల మాయ్కులు చిత్రంలోకూర్చబడినసన్నివేశాలకే యివ్వాలి. సంగీతం, పాటలు జాలి మాయ్కులు వాటివే. అద్భుతకోకిలాదినపాటలకుకె.వి.మహదేవన్-పావులూరి అయ్యే పరిశుభలు కూర్చారు.

గోదారి చుట్టూవున్న సుందర దృశ్యాలు వి.ఎస్.ఆర్. స్వామి కెమెరాని వర్ణిస్తాయి.

శ్రీ ఎన్.ఎన్.మూర్తి నిర్మించిన యీ చిత్రాన్ని ఆంధ్రలో లక్ష్మీఫిలింస్‌వారు విడుదల చేశారు.

—వీరా



'బ్లడ్ క్రీచర్' చిత్రంలో క్రీటాధ్రెసెన్

## బ్లడ్ క్రీచర్

- సెప్టెంబరు 29 విడుదల

ఫ్రాంకాన్‌స్టీన్, డ్రాకుల్లా చిత్రాలకన్నా యిది భయంకరమైనది. మానవులను పీల్చి పీడించే ఈ రాకాసిని చూడ లేనివారు కళ్ళు మూసుకొనడం, చూడగలిగే దిటవైన మనస్సు కలవారు చూడడం మంచిది. మీరు కళ్ళు మూసుకొనేది తెరిచేది గంట చెబుతుంది. క్రీటాధ్రెసెన్ నటించిన యీ హెమిమ్నీయర్ పిక్చర్స్‌వారి భయంకర రక్తకావు సినిమా ఇంగ్లీషు చిత్రాన్ని ఆంధ్రలో జయలక్ష్మి ఫిలింస్ వారు, ఈ నెల 29 వ విడుదల చేస్తున్నారు.

## వ్యాసాల పోటీ ఫలితాలు

విజయవాడ అన్నపూర్ణా అర్టు అసోసియేషన్‌వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో శ్రీయుతులు ఏ. ఎస్. రావు (హైద్రాబాద్), కృష్ణ (కాకినాడ), కుమారి యస్. ఆర్. కుమారి (ఏలూరు)ల రచనలు ఉత్తమమైనవిగా బహుమతులు పొందాయి.

"ఏకాలి" చిత్రంలో శ్రీధర్, కాదర

## 'మంచివాడు'

నేను వంచకుణ్ణికాదు —' తను నిర్దోషినని మొరపెట్టుకున్నారు ఆనంద్. 'కాకమరేమిటి? కట్టుకున్న నాటినుంచి ప్రతి క్షణం నన్ను వంచించారు. మీ, మీదున్న నమ్మకంతో మీరుచెప్పినవన్నీనమ్మాను గుడికి వస్తానని రాకపోయినా బావుంబ్రతుకుల్లో వున్న బిడ్డను చూడకపోయినా, 'పని పని' అని ఇంట్లో ఒకక్షణం ఉండకపోయినా, మిమ్మల్ని అనుమానించలేదు. చివరికి నా నమ్మకాన్ని ఏంచేశారు? ఒక్క మాటతో వమ్ముచేశారు. నేను మీ భార్యను కాదన్నారు. నన్ను మీ తెన్నరూ చూడలేదని మొరమైన అబద్ధం చెప్పారు. ఇదంతా వంచనకాక మరేమిటి?

'నిజమే చంద్రా-ఇదంతా నిజమేకాని నిన్ను వంచించాలని మాత్రకాదు. ఏ పరిస్థితుల్లో అలా అన్నానో నీకు తెలియదు - త్వరలోనే తెలుస్తుంది చంద్రా! ఇప్పుడు నిజం చెబుతున్నాను - లలిత నాభార్యకాదు." నిజాన్ని ముక్కుసూటిగా చెప్పాడు ఆనంద్.

'ఏమన్నారు? లలిత మీ భార్య కాదా?' ఆశ్చర్యపోతూ అన్నది చంద్ర.

"అవును చంద్రా—".

ఎంత కర్కోటకులండీ - మీరు అనాడు మీరబద్ధం చెప్పినా కనీసం ఒక ఆడదానికైనా న్యాయం చేస్తున్నారని మనసుకు సర్దిచెప్పుకున్నాను. ఈనాడు మీ భయంకర స్వరూపం చూస్తున్నాను. మీరెంతకైనా తెగిస్తారు - ఏమైనా చేస్తారు' అనహ్యించుకుంటూ అన్నది చంద్ర.

హృదయాలను కదిలించే ఈ సన్నివేశం వీనస్ కంబైన్స్‌వారి కలర్‌చిత్రం 'మంచివాడు' -రోనిది. ఇందులో అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంచన, రాజబాబు, రమాప్రభ నటించారు. దర్శకుడు: పి. మధుసూదనరావు, నిర్మాత: టి. గోవిందరాజన్. మాటలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: కె. వి. మహదేవన్. ఈ చిత్రం నవయుగద్వారా విడుదల కాబోతోంది.

## వహీదారహ్మాన్ పెళ్ళి

గత సంవత్సరం పద్మశ్రీ అవార్డు పొందిన ప్రఖ్యాత సినీనటి వహీదా రహ్మాన్ (34) ఉత్తరప్రదేశ్‌లోని నజియాబాద్‌కు చెందిన అహ్మద్ సిద్దికీని పెళ్ళాడనున్నట్లు తెలుస్తున్నది.

నవంబరులో వివాహం జరగవచ్చు.

## "విచిత్ర వివాహం"

### ఈ నెల 28 న విడుదల

శ్రీమతి భానుమతీ రామకృష్ణ దర్శకత్వంలో నిర్మితమైన మరో సంచలనాత్మక చిత్రం "విచిత్ర వివాహం" సెప్టెంబరు 28న విశాలాంధ్ర అంతటా విడుదలకానున్నది.

కలవారినుండి లేనివారి వరకు తమ పిల్లల-ముఖ్యంగా ఆడపిల్లల పెళ్ళిళ్ళు పెద్ద గడ్డు సమస్యగా తయారయిందీనాటి సమాజంలో. పెద్దలు ఏరి ఏరి కుదిర్చిన సంబంధాలు, పిల్లలు. తమకు తాముగానే చేసుకున్న ప్రేమ పెళ్ళిళ్ళు పెద్ద తరానికి, యువతరానికి మధ్య సాంఘిక సంగ్రామంగా పోటా పోటీలా అన్నట్లు జరుగుతున్నాయి. వీటిలో విజయవంతమైనవీ, విఫలమైనవీ వున్నాయి. కాని ఈ సందర్భంగా తల్లిదండ్రులు - చేసే చిన్న చిన్న పొరపాట్లూ వాటిని సరిదిద్దడానికి పడే అగచాట్లూ చివరికి పెద్ద తప్పిదాలుగా పరిణమించి కొత్త చిక్కుల్ని ఎలా తెస్తాయో సచిత్రంగా మరింత విచిత్రంగా తెల్పే కొత్తతరహా కథా విధానమే ఈచిత్రంలోని సన్నివేశాల సంకల్పన.

ప్రేక్షకుణ్ణి తనతో తీసుకొనిపోతూ నవరసానుభూతులతో అడుగడుగునా నవ్వుల జల్లులతో ఉక్కిరి బిక్కిరి చేసే ఈ చిత్రంలోని పాటలు - భానుమతి గానమాధుర్యాన్ని, సంగీత వర్యవేక్షణనీ చిరస్మరణీయం చేస్తాయి.

ఈ చిత్రంలో భానుమతి, గుమ్మడి, తండ్రిమోహన్, ప్రమీల, సత్యనారాయణ, రమాప్రభ, రాజనాల, త్యాగరాజు, అల్లు రామలింగయ్య తదితరులు తారాగణం. మాటలు, భానుమతి, సముద్రాల, రామానుజం, పాటలు: పిఠాపురి,దాశరథి,సంగీతం: సత్యం, విడుదల: నవయుగ.

"విచిత్ర వివాహం" చిత్రంలో అల్లురామలింగయ్య, భానుమతి

## 'వసిహృదయాలు'

'ఇంకా మీ నాన్నగారు రాలేదే?' రామూతో అన్నది ఉమ.

'మనం పంపిన టెలిగ్రాం అందిందో లేదో?' అన్నాడు రాము.

'ఎందుకందదు? అర్జ ను డాడీయేగా ఇచ్చాడు'? అదుగో మీ నాన్నగా రొచ్చాడు- వేణునిచూసి అన్నది ఉమ.

'అమ్మోయ్!' తండ్రిని చూస్తూనే బెదిరిపోయి, లోపలికి పారిపోయాడు రాము. 'అంకుల్,' రండి గుడ్మార్నింగ్ - డాక్టర్ వేణుగోపాల్‌గారంటే మీరేనా?' పెద్ద పెరక్కి లాగ ఉమ వేణుని పరామర్శించింది.

'ఔనమ్మా - రాజాకు యాక్సిడెంటయిందటగా ఎలా వున్నాడు?' అడిగాడు వేణు.

'రండి, రండి, చెప్తాగాని, ముందు కూర్చోండి. ఏం తీసుకుంటారు? కాఫీయా, కూల్‌డ్రింకా?' వయసుకు మించిన హావభావాలు చూపించింది ఉమ.

'ఎవరమ్మా మవ్వు? ప్రమాదం జరిగిందని ఎంతో ఆదుర్దాగా మేంవస్తే ఇంత నిదానంగా మాట్లాడుతున్నావు' అన్నది వేణు మామ్మగాడు.

అంతలో రాజా వచ్చి వాళ్ళను చూస్తూనే 'వేణూ, మామ్మగారూ ఏమిట్రా ఇలా హడావుడిగా వూడిపడ్డావు. రామూని చూడాలనిపించిందా? వెరీగుడ్ - నాకు తెలుసురా - ఏదో ఒకనాడు తప్పకుండా నీ మనసు మార్చుకుంటావని - ఏమిటి మామ్మగారూ, అలా చూస్తున్నారు?' వాళ్లు తనవేపు ఆశ్చర్యంగా చూస్తున్నందుకు, విస్తుపోయారు.

ఈ సన్నివేశంమీనామూవీస్ సమర్పించు నవచిత్ర ప్రొడక్షన్స్ "వసిహృదయాలు" లోనిది. కృష్ణ, జమున, చంద్రకళ, రావు కృష్ణ, అల్లు రామలింగయ్య, బేబీ సుమతి, మాస్టర్ రాము నటించిన ఈ చిత్రానికి దర్శకత్వం: యం. మల్లిఖార్జునరావు.త్వరలో నవయుగద్వారా విడుదలవుతోంది.

## 'గాంధీపుట్టినదేశం' బృందానికిఈనెల29న మంగళగిరిలో సన్మానం

మంగళగిరి వెంకటేశ్వరటాకీస్‌లో యీ నెల 19 న శ్రీ వెనిగళ్ళ సన్నుబాబు అధ్యక్షతన పురప్రముఖులు సమావేశమై "గాంధీపుట్టినదేశం" చిత్రంవారికి ఈనెల 29 వ తేదీన మంగళగిరిలో వన్మానసభ పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించారు. ఆహ్వాన సంఘం ఏర్పడింది.

"మాయదారి మల్లిగాడు" చిత్రంలో జయంతి, రాజబాబు

## 'డాక్టరు బాబు' షూటింగ్ పూర్తి

### శోభన్‌బాబు, జయలలిత నాయకానాయికలుగా

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి, శ్రీ లెవిన్‌బాబు దర్శకత్వంలో నిర్మిస్తున్న 'డాక్టరుబాబు' చిత్రం తాలూకు షూటింగ్ కార్యక్రమం పూర్తయింది.పాచ్‌వర్క్‌కూడా పూర్తిచేసుకుని ఫైనల్ ఎడిటింగ్‌కి వెళ్ళనుంది.

శోభన్‌బాబు, ఎస్వీ. రంగారావు, గుమ్మడి రాజబాబు, రాజనాల, అల్లు రామలింగయ్య, ముక్కామల, జయలలిత, విజయలలిత, జి. వరలక్ష్మి, లీలారాణి, మొదలైనవారు ప్రముఖ పాత్రలు నిర్వహించారు.

సంభాషణలు: మోదుకూరి జాన్సన్, సంగీతం: టి. చలపతిరావు, కెమెరా: కన్నప్ప, ఎడిటింగ్: సంజీవి, నృత్యాలు: చిన్ని - సంపత్, కళ: సూరన్న, ప్రొడక్షన్ కంట్రోలర్: డి. కోటేశ్వరరావు, ప్రొడక్షన్ మేనేజరు: జి. వి. రామకృష్ణారావు, సహకార దర్శకుడు: కె. వి. రమణమూర్తి.

దర్శకత్వం: టి. లెవిన్‌బాబు, నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి, విడుదల: లక్ష్మీ ఫిలిమ్స్.



'హస్తే జఖమ్' చిత్రంలో బలరాజ్ సహానీ

## హస్తే జఖమ్ విడుదల

హిమాలయ ఫిలిమ్ ప్యాలస్ క్రింద చేతన్ ఆనంద్ ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన సంభవనాత్మక చిత్రం 'హస్తేజఖమ్' ఈ నెల 22 న శ్రీ విజయలక్ష్మి ఫిలిమ్స్ ద్వారా విడుదలైంది.

ప్రియాజాన్‌వాల్, బిందాజ్ సాహిజీ, సనీల్‌నిర్మల్, జీవన్, అతలాసబ్‌దేవ్, నదీరా, పారో.సప్రు,కపుల్‌కపూర్ మున్నగువారు నటించారు. కథ గోల్డీన్‌నందా, మాటలు, దర్శకత్వం:భావం నిర్మాణం చేతన్ నంద్, సంగీతం మదన్‌మోహన్.

## బంధే హాత్

ఈ కొత్తతరహా కథా చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన ఓ. పి. రాల్హాన్, దర్శకుడు ఓ. పి. గోయెల్, షామూ అనే దొంగగాను, దీపక్ అనే రచయితగాను అమితాబ్‌బచ్చన్, నర్తకిమణిగా ముంతాజ్, రమణిగా కుముద్ చుగానితో పాటు నిర్మాత రాల్హాన్, సర్దార్ అక్తార్, అంజానా, అజిత్, మదన్‌పురి, వనితా కాకూర్‌లు కూడా నటించిన చిత్రమిది. కథ స్క్రీన్‌ప్లే రాల్హాన్, పాటలు మజ్రూహ్ సుల్తాన్‌పురి, మాటలు కృపర్ జలాలాబాదీ వ్రాయగా ఆర్. డి. బర్మన్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రాన్ని శ్రీ వెంకట రమణా పిక్చర్స్‌వారు విడుదల.

## శ్రీ కనకదుర్గమహిమ, శ్రీ కనకదుర్గ వైభవం

### సెప్టెంబరు 29 విడుదల

విజయవాడలో జరిగిన పుష్కరాల సందర్భంగా కనకదుర్గ వల్ల అపారమైన భక్తిగల ఒక కుటుంబం కథను ఇతివృత్తంగా గొని హరనాథ్, లీలారాణి, రామ్మోహన్, త్యాగరాజు మున్నగువారితో దర్శక, నిర్మాత సురటి దుర్గారావు ప్రతిభా పిక్చర్స్ బ్యానర్ క్రింద నిర్మించిన భక్తిరసాత్మకమైన చిత్రమిది. సంగీత దర్శకుడు అశ్వత్థామ.

శ్రీ కనకదుర్గ వైభవం చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంవారి ఆధ్వర్యంలో నిర్మించబడింది. శ్రీ వెంకటేశ్వర వైభవం నిర్మించిన గుళ్ళపల్లి నాగేశ్వరరావు నిర్వహణ. పి. బి. ప్రసాద్ డైరెక్టు చేసిన ఈచిత్రానికి సాలూరి రాజేశ్వరరావు సంగీత పర్యవేక్షకులు. ఈ చిత్రాలు ఈనెల 29 న విజయవాడలోను, ఇతర ఆంధ్ర కేంద్రాల్లోను అన్నపూర్ణవారు విడుదల చేస్తున్నారు.

## 'మనుషులు - మట్టిబొమ్మలు'

జీవితం గమ్యత్తయింది. మనం అనుకున్నది ఆశించింది అందకుండా పోవడం, ఆమోదినిని, ఎదురుచూడని బాధ్యతల మీద పడటం అప్పుడప్పుడు జరుగుతూ వుంటుంది.

చక్కని యితివృత్తంతో, చక్కని సంభాషణలతో, ఉదాత్తమైన పాత్ర పోషణలో చిత్రాంజలిపిక్చర్స్ వారు నిర్మిస్తున్న 'మనుషులు - మట్టిబొమ్మలు' చిత్రం తాలూకు షూటింగ్ కార్యక్రమం దాదాపు పూర్తయింది. తుదిమెరుగులన్నీ దిద్ది నవంబర్‌లో విడుదల కావటానికి సర్వసన్నాహాలు చేస్తున్నారు నిర్మాత.

శ్రీ టి. కృష్ణ నిర్మిస్తున్న యీ చిత్రంలో కృష్ణ, జమున, జగ్గయ్య, రమాప్రభ, జ్యోతిలక్ష్మి, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, సాక్షి రంగారావు, మాస్టర్స్ రాజా, ఆదినారాయణ, విశ్వేశ్వరరావు, శేషగిరిరావు, మూర్తి, అన్నపూర్ణ మున్నగువారు ప్రధాన పాత్రలు నిర్వహించారు.

మాటలు: మోదుకూరి జాన్సన్, ఛాయ: ఎ. ఆర్. కె. మూర్తి, సంగీతం: వి. శంకర్ కళ: రాంకుమార్, కూర్పు: జగదీష్, స్టిల్స్: వెంకన్న, ప్రొడక్షన్ కంట్రోలర్: వెంకన్నబాబు, సహకార దర్శకులు: పేమమాత కృష్ణమూర్తి, ఎం. జగన్నాథరావు.

దర్శకత్వం: వి. భాస్కర్. నిర్మాత: టి. కృష్ణ వి. కాం. విడుదల: పూర్ణా రిలీజ్.



'మనుషులు-మట్టిబొమ్మలు' చిత్రంలో ఒక సన్నివేశం

# ప్రజలను చైతన్యోద్దీపితుల్ని చేసేందుకు యువ కళాకారులు, రచయితలు కృషి చేయాలి

## లెనిన్ గ్రంథాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖుల సందేశాలు

గుంటూరు, సెప్టెంబరు 18

పాత గుంటూరులోని లెనిన్ గ్రంథాలయం వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు డా॥ రాజారావు స్మారక నాటకల పోటీలు, వక్తృత్వ, వ్యాస రచన, అటల పోటీలు, గోష్ఠులు జరిగాయి.

వ్రతి కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో యువ కళాకారులు, కళాభిమానులు. సాహితీ పరులు హాజరైన యీ వార్షికోత్సవాలు బహుమతీ ప్రదానోత్సవ సభతో జయప్రదముగా ముగిశాయి. ప్రజలను చైతన్యోద్దీపితుల్ని చేసేందుకు యువకళాకారులు, రచయితలు కృషి చేయాలని పలువురు ప్రముఖులు సభలోను, గోష్ఠులోనూ ఉద్బోధించారు.

### బహుమతి ప్రదానోత్సవ సభ

బహుమతీ ప్రదానోత్సవసభ ఈనెల 12న జరిగింది. కానమనుండలి సభ్యులు, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య సభకు అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కామిశెట్టి సాంబశివరావు స్వాగతం చెప్పారు.

### శ్రీ వాగ్భూషణం

ప్రముఖ సినీ-రంగస్థల నటులు శ్రీ పి. నాగభూషణం మాట్లాడుతూ స్వంతలాభం పూర్తిగా వదులుకున్న మహానీయుడు డా. రాజారావని అన్నారు. 40 సంవత్సరాల నుంచి పోటీలు జరుగుతున్నాయని, ఆంధ్ర నాటక రంగం బహుమతులు, పోటీలద్వారానే దాగువడదని శ్రీ నాగభూషణం నొక్కి చెప్పారు. యువ రచయితలు, కళాకారులు ఉచిత ప్రదర్శనలు మాని ఆర్థిక విజయం సాధించుటకు మార్గాలు అన్వేషించాలని సూచించారు.

తాము రక్తకన్నీరు నాటకం ఆసినా నాటకరంగాన్ని వదలలేదని, త్వరలోనే మరొక నాటకంతో ప్రజలముందుకు వస్తున్నానని శ్రీ నాగభూషణం తెలియ చేశారు.

### శ్రీ బొల్లిముంతశివరామకృష్ణ

ప్రముఖ అభ్యుదయ రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ నిత్యజీవితంలో సమస్యలు ఎదుర్కొనస్పుడు రాజీపడటం క్రమంగా అలవాటుగా మారిందని, అలా రాజీపడకుండా పోరాడాలనేవైతన్యం ప్రజలలో కలిగించుటకు యువరచయితలు, కళాకారులు కృషిచేయాలని అన్నారు.

### శ్రీ పుల్లారెడ్డి

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజానాట్యమండలి తన ప్రదర్శనల ద్వారా ప్రజల్ని ఉత్తేజపరచిందని, ఆ చైతన్యమే తెలంగాణా సాయుధ పోరాటానికి ఉత్తేజ మిచ్చిందని అంటూ, తిరిగి ఆ కార్యదీక్ష అలవడుచుకోవాలని ఉద్బోధించారు.

### శ్రీ చిన్నపరెడ్డిచే బహుమతి ప్రదానం

ఉపమంత్రి ప్రొడక్షన్స్‌వారి, దర్శక నిర్మాత శ్రీ పి. చిన్నపరెడ్డి బహుమతీప్రదానంచేస్తూ లెనిన్ గ్రంథాలయ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు.

ఇటీవల దారుణంగా హత్య గావింపబడిన కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి భాస్కరరావు, ప్రముఖ ప్రజాకళాకారులు శ్రీ శే. బలరాజ్ సహానీ, అమర్ షేక్, కె. వెంకటేశ్వరరావు, ఆంధ్ర విశారద కళాకారుల్ల ఆకాల మరణాలకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

వార్షికోత్సవాలు విజయవంతమై బొల్లా హిక కళాకారులు యువ రచయితలు ప్రజా సమస్యలను ఇతివృత్తాలుగా స్వీకరించి ఉత్తమ స్థాయిలో ప్రదర్శనలిచ్చుటకు తోడ్పడాలని ఆకాంక్షిస్తూ డాక్టర్ సి. రామదాసు, ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ఏటుకూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీ శ్రీకాంత్‌లు సందేశాలు పంపారు.

### నాటక గోష్ఠి

ఈ నెల 9 వ తేదీ వుదయం యువ కళాకారుల, రచయితల గోష్ఠి జరిగింది. ప్రముఖ పాత్రికేయులు, నాటక విమర్శకులు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు. శ్రీ మైత్రేయ గోష్ఠిని నిర్వహించారు.

శ్రీ పులుపుల శివయ్య గోష్ఠిని ప్రారంభిస్తూ ఎక్కువగా నేడు వస్తున్న నాటకాలు జనులకొనుటకే పువయోగ పడుతున్నాయని ప్రదర్శన అర్హత లోపిస్తున్నదని నాటకకర్తృత్వం రచయిత, ప్రదర్శకులపై ఆధారపడి వుంటుందని తెలియచేశారు.

శ్రీ మాదభూషి వెంకటావారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యమార్గాల్లో ప్రత్యక్షంగా పాల్గొనటం ద్వారాగాని, పరోక్షంగా పరిశీలించుట ద్వారాగాని రచయిత ఉత్తమనాటకం సృష్టించటం సాధ్యమని అన్నారు.

గోష్ఠిలో శ్రీయుతులు డాక్టర్ సి. రాజారావు, మైత్రేయ, వై. శంకరరావు, కామిశెట్టి సాంబశివరావు, ముదిగొండ మల్లికార్జునరావు, గుమ్మడి కుటుంబరావు, యమ్. జె. మోహనరావు మున్నగువారు పాల్గొన్నారు.

శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు గోష్ఠిని ముగిస్తూ బొల్సాహితులు క్రమశిక్షణను పుణ్యమంగా నిర్మించాలని; కళాకారులు - రచయితల మధ్య సన్నిహిత సంబంధాలు బలంగా ఏర్పడే కృషి ప్రదానంగా వుండాలని సూచిస్తూ ప్రస్తుత ఆంధ్ర నాటక రంగం సంక్షోభంలో మునిగి వున్నదన్నారు.

పోటీల ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

### నాటికలు

ఉత్తమ ప్రదర్శన - శ్రీ గురజాడ కళా మందిర్ విజయవాడ వారి 'దీపపొయ్': ద్వితీయ ఉత్తమ ప్రదర్శన: సమతా అర్టు థియేటర్స్ గుంటూరువారి 'కసి'.

ఉత్తమ దర్శకత్వం: 'కసి' నాటిక దర్శకుడు శ్రీ పి. సి. ఆర్. మాకినేని, ఉత్తమ రచన: దీపపొయ్' రచయిత శ్రీ యమ్. యస్. రావు, ఉత్తమ రంగాలంకరణ: శ్రీ నటరాజ్ కళామందిర్ గుంటూరువారి సోసి(ని)లిజంనాటిక: ఉత్తమ నటుడు: దీపపొయ్ నాటికలో కిరణ్ పాత్రధారి శ్రీ యమ్. సంజీవి, ద్వితీయ ఉత్తమ నటుడు ఆర్. టి. ఆర్. సి. నర్సాపూర్ వారి యుగసంధి నాటికలో రంగధర పాత్రధారి శ్రీ రామకృష్ణ. ఉత్తమనటి: ఐ. యల్. టి. డి. స్టార్ థీరాల వారు ప్రదర్శించిన కళ్ళు నాటికలో సీతాలు పాత్రధారిణి శ్రీమతి వి. విజయ, ద్వితీయ ఉత్తమనటి: యుగసంధి నాటికలో సుభద్ర పాత్రధారిణి సుహాసిణి. ఉత్తమ విలన్: కసి నాటికలో రాజా పాత్రధారి శ్రీ పి. సి. ఆర్. మాకినేని, ఉత్తమ హాస్యనటుడు: నృపనా అర్టు థీరాలవారి పంజా నాటికలో పానకాలు పాత్రధారి శ్రీ కె. యస్. రాజు.

### ఏక పాత్రాభినయం

ఏకపాత్రలలో మహానటుడు పాత్రధారి శ్రీ జె. రాధవేంద్రబారికి ప్రథమ బహుమతి, "నేనే విషాదాన్ని" పాత్రధారి శ్రీ ఎస్. కొండల్రావుకు ద్వితీయ బహుమతి అభించాయి.

నాటకాలు, ఏకపాత్రల పోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీయుతులు మైత్రేయ, గుమ్మడి కుటుంబరావు, డి. రామ్మోహన్‌రావులు వ్యవహరించారు.

### ఇతర పోటీలు

వక్తృత్వ పోటీలలో శ్రీ యస్. హరనాథ్‌కు వ్యాసరచనపోటీలలో కుమారిరూప్సీకి, పాటల పోటీలలో బాల బహుమానం శైలి రాజకుమారికి, యువ గాయకులుగా శ్రీ బాల వేమయ్యకు బహుమతులు అభించాయి.

### క్యారమ్స్

క్యారమ్స్ పోటీలలో డబుల్స్ విన్నర్సుగా యల్. మోహనరావు, షేక్‌ఖాసిం, రన్నర్సుగా ఎ. నాగేశ్వరరావు, యల్. శౌరి. సింగిల్స్‌పోటీలలో విన్నర్సుగా అబ్దుల్‌అజీజ్. రన్నర్సుగా ఎ. నాగేశ్వరరావు బహుమతులందుకున్నారు.



లెనిన్ గ్రంథాలయం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించబడిన డా॥ రాజారావు స్మారక నాటక కళా పరిషత్ కార్యక్రమానికి ప్రారంభంగా డా॥ రాజారావు ఫోటోను ఆవిష్కరిస్తున్న శ్రీ పులుపుల శివయ్య, బహుమతీ ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న శ్రీ బొల్లిముంత శివరామకృష్ణతోపాటు శ్రీయుతులు కనపర్తి నాగయ్య (ఎం. ఎల్. సి.), చిన్నపరెడ్డి, నాగభూషణం తదితరులు, సభకు హాజరైన ప్రజానీకం.